06 . 01. 2026

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

మంగళవారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 213 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper

## ప్రధాని మోడీతో యోగి భేటీ

- యూపీ రాజకీయాలపైనే ఇరునేతల చర్చలు?



**న్యూఢిల్లీ,జనవరి5( వెలుతురు):** ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ని ఆయన నివాసంలో







## అసెంబ్లీలో మేడారం సందడి

**హైదరాబాద్ వెలుతురు జనవరి 05:**

తెలంగాణ శాసనసభలో మేడారం మహా జాతర సందడి నెలకొంది. పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క, దేవాదాయ ధర్మాదాయ అటవీశాఖ మంత్రి కొండా సురేఖ, ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌తో పాటు పలువురు మంత్రులకు మేడారం మహా జాతర ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ సందర్భంగా మేడారం ఈఓ వీరస్వామి, సమ్మక్కసారలమ్మ పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు, పలువురు పూజారులు ఆలయ సంప్రదాయం ప్రకారం కంకణం కట్టి, కండువా కప్పి, బంగారం అందజేసి మేడారం జాతరకు ఆహ్వానించారు. ప్రముఖులకు అధికారికంగా ఆహ్వాన పత్రికలు అందజేసి మహా జాతరకు రావాలని

## ఈ నెలాఖరులోగా 10 సమీకృత సబ్ రిజిస్టర్ కార్యాలయాలకు శంకుస్థాపన

- మూడు దశల్లో 94 సబ్ రిజిస్టర్ కార్యాలయాలకు శాశ్వత భవనాలు
- శాసనమండలిలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి


**హైదరాబాద్ వెలుతురు జనవరి 05:**



స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ శాఖలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి ఆలోచనలకు అనుగుణంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు సమర్థవంతంగా సులువుగా పారదర్శకంగా అవినీతిరహితంగా మెరుగైన సేవలు అందించడానికి అనేక సంస్కరణలు తీసుకొచ్చినట్లు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి

## విద్యాశాఖ ఉన్నతాధికారుల తీరుపై హైకోర్టు సీరియస్

- కోర్టులతో ఘర్షణ పడాలని చూస్తున్నారా?
- హైకోర్టు తీవ్ర ఆగ్రహం



**అమరావతి,జనవరి5( వెలుతురు):** విద్యాశాఖలోని ఉన్నతాధికారుల వ్యవహారశైలిపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సీరియస్ అయింది. కోర్టు ఉత్తర్వులంటే విద్యాశాఖ అధికారులకు కనీస మర్యాద లేకుండా పోయిందంటూ కాస్తా ఘాటుగా వ్యాఖ్యానించింది. పవర్ ఫుల్ వ్యక్తుల కింద పనిచేస్తునందున ఎవరు ఏమి చేయలేరనే భావనతో ఉన్నట్లు ఉన్నారని ఉన్నతాధికారుల తీరుపై హైకోర్టు అభిప్రాయపడింది. ప్రస్తుత ప్రభుత్వంలోని ఉన్నతాధికారులు.. కోర్టుతో ఘర్షణ పడాలని ఆశిస్తున్నారా? అంటూ నిలదీసింది. ఆలోచన అదే అయితే.. ఎలా డీల్ చేయాలో తమకు

# వరద జలాల పేరుతో అసలు జలాలకు ఎసరు

### 480 టీఎంసీలకు మించి వాడుకునేందుకు ఏపీ ప్రయత్నం

### సుప్రీంలో తెలంగాణ వాదనలు

**న్యూఢిల్లీ,జనవరి5( వెలుతురు):** గోదావరిలో వరద జలాల పేరుతో అసలు జలాలకు ఎసరు పెట్టాలని ఏపీ ప్రయత్నిస్తోందని సుప్రీంకోర్టులో తెలంగాణ తరఫు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. ఏపీ నిర్మిస్తున్న పోలవరం -నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టు కేసు విచారణ సోమవారం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వం లోని ధర్మాసనం ఎదుట జరిగింది. తెలంగాణ తరఫున సింఘ్వీ వాదనలు వినిపిస్తూ.. నల్లమల సాగర్ ద్వారా గోదావరి జలాల్లో అవార్డు ప్రకారం కేటాయించిన 480 టీఎంసీలకు మించి వాడుకునేందుకు ఏపీ ప్రయత్నిస్తోందన్నారు. వరద జలాల పేరుతో నీటిని తరలించేందుకు




ప్రయత్నిస్తోందని ఆరోపించారు. 200 టీఎంసీలు తరలించేందుకు ఏపీ ప్రయత్నిస్తు న్నదని చెప్పారు. తెలంగాణ కొత్తగా ఏర్పడిన రాష్ట్రమని, అనేక ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయని అన్నారు. వరద జలాలు అనేది ఎక్కడా లేదని అన్నారు. ముఖ్యంగా గోదావరి నదిలో తెలంగాణకు ఉన్న 968 టీఎంసీల నీటి వాటాకు ఈ ప్రాజెక్టు వల్ల ముప్పు పొంచి ఉందన్నారు. కేంద్ర



## సీఎంను కలిసేందుకు అసెంబ్లీకి విచ్చేసిన రిటైర్డ్ ఎంప్లాయిస్ అరెస్ట్ ను తీవ్రంగా ఖండించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

- గోడు వెళ్లబోసుకుందామని వచ్చిన రిటైర్డ్ ఉద్యోగులను అన్యాయంగా అరెస్ట్ చేస్తారా?
- దశాబ్దాల తరబడి ప్రభుత్వానికి సేవ చేసిన రిటైర్డ్ ఉద్యోగులను ఇబ్బంది పెడతారా?
- కడుపుకట్టుకుని దాచుకున్న సొమ్మును ప్రభుత్వం చెల్లించాలని కోరడం కూడా తప్పేనా?
- సకాలంలో బకాయిలివ్వకపోవడంతో ఇప్పటికే వందలాది మంది రిటైర్డ్ ఉద్యోగులు మరణించారు
- వేలాది మంది ఉద్యోగులు అనారోగ్యంతో బాధపడుతూ చికిత్సకు డబ్బుల్లేక ఇబ్బంది పడుతున్నారు
- బకాయిలు చెల్లించకపోవడంతో పిల్లల పెళ్లిళ్లు, విద్యా అవసరాలు తీర్చలేక నానా అవస్థలు పడుతున్నా ప్రభుత్వానికి కనికరం లేదా?
- ప్రభుత్వ తీరుతో దాదాపు 40 వేల మంది రిటైర్డ్ ఎంప్లాయిస్ పడుతున్న బాధ వర్ణనాతీతం
- ఆడంబరాలు, హంగుల కోసం రూ.వేల కోట్లు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం... జీవితాంతం ప్రభుత్వానికి సేవ చేసిన ఉద్యోగులకు రూ.8 వేల కోట్లు చెల్లించలేరా?
- తక్షణమే రిటైర్డ్ ఎంప్లాయిస్ బకాయిలన్నీ చెల్లించాలి
- అరెస్ట్ చేసిన వారందరినీ వదిలిపెట్టాలి
- లేనిపక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదు

-కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

# వ్యక్తిగా వెళుతున్నా.. శక్తిగా తిరిగి వస్తా..

- బిఆర్ఎస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం లేదు
- ప్రశ్నిస్తే..కారణం లేకుండా బయటకు పంపారు
- హరీష్ రావు అవినీతికి అంతు లేదు
- సిద్దిపేట తదితర కలెక్టరేట్లు ఒక్క వానకే కూలాయి
- కింది నాయకులు దురాగతాలను పట్టించుకోని కెసిఆర్
- ఇదే నాచివరి ప్రసంగం అంటూ మండలిలో భావోద్వేగంతో కన్నీరు
- కొత్త రాజకీయ వేదిక రాబోతోందంటూ పార్టీపై కవిత వెల్లడి



**హైదరాబాద్,జనవరి5 వెలుతురు:** బిఆర్ఎస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్‌పై కక్షతో బిజెపి నన్ను జైలులో పెట్టించిందని ఆరోపించారు. శాసనమండలిలో ఇదే తన చివరి ప్రసంగం అంటూ మాట్లాడిన ఎమ్మెల్సీ కవిత.. సంచలన కామెంట్స్ చేశారు. ఒక వ్యక్తిగా

## రాష్ట్రంలో విస్తృతంగా అందుబాటులోకి సోలార్ పవర్

- వ్యవసాయ రంగానికి కూడా సోలార్ విద్యుత్ వినియోగం
- పీఎం సూర్య ఘర్ పథకానికి ప్రజల్లో స్పందన అంతంత మాత్రమే
- మండలిలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క వెల్లడి



**హైదరాబాద్, జనవరి5 వెలుతురు:** రాష్ట్రంలో సోలార్ పవర్‌ను విస్తృతంగా అందుబాటులోకి తీసుకు రావాలన్న దిశగా ప్రభుత్వం ఆలోచన చేస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. గృహ అవసరాలకే కాకుండా వ్యవసాయ రంగానికి కూడా సోలార్ విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించాలన్న లక్ష్యంతో పలు ప్రణాళికలు


## జర్నలిస్టు సమస్యలపై, మహిళలు, ప్రజా సమస్యలపై అసెంబ్లీలో గళమెత్తిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**హైదరాబాద్ వెలుతురు జనవరి 05:** జర్నలిస్టు సమస్యలపై, మహిళలు, ప్రజా సమస్యలపై సోమవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలోబీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడారు.ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర జర్నలిస్ట్ ల సుమారు 13000 అక్రిడేషన్ కార్డుల తగ్గింపు చేశారని అన్నారు. ఆర్టీసీ ద్వారా మహిళల ఉచిత బస్సు కు సంబంధించిన కంపన్సేషన్ ను ప్రభుత్వం డిపాజిట్ చేయాలని, అలాగే ఆర్టీసీని

# తెలుగు రాష్ట్రాల మధ్య విభేదాలు సరికాదు

- ప్రపంచంలో తెలుగుజాతి నంబర్ వన్‌గా ఉండాలి
- ఎన్టీఆర్ వచ్చాకనే ఎస్ఎల్బీసీ, ఎస్ఆర్బీసీ ప్రాజెక్టులు రాక
- కాళేశ్వరం కట్టినా తాము అడ్డుచెప్పలేదు
- వృథా జలాలనలు ఉపయోగిస్తేనే మేలు
- కల్వకుర్తి లిఫ్ట్, ఏఎమ్మార్ ఎత్తిపోతల, నెట్టెంపాడు నేనే పూర్తి చేశా
- ఆంధ్రప్రదేశ్ సిఎం చంద్రబాబు వెల్లడి



**గుంటూరు,జనవరి5 వెలుతురు:** తెలుగు రాష్ట్రాల మధ్య విద్వేషాలు ఉండకూడదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. ప్రపంచంలో



## దేశంలోనే మొదటి సమీకృత ఆర్ఏఎస్ ట్రౌట్ ఫామ్‌ను

- హైదరాబాద్‌లో ప్రారంభించిన కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్
- మత్స్య రంగం కోసం ప్రత్యేకంగా రూపొందించిన వివిధ పథకాల ద్వారా ఈ రంగంలో ఆవిష్కరణలకు మద్దతునివ్వడానికి కట్టుబడి ఉన్న భారత ప్రభుత్వం
- కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్

**వెలుతురు పిఐబీ, హైదరాబాద్ జనవరి 05:**

హైదరాబాద్‌లోని రంగారెడ్డి జిల్లాలో స్మార్ట్‌గ్రీన్ ఆక్వాకల్చర్‌కు చెందిన దేశంలోనే మొదటి సమీకృత రీసర్క్యులేటరీ ఆక్వాకల్చర్ సిస్టమ్ (ఆర్ఏఎస్) ట్రౌట్ ఫామ్‌ను కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పాడి పరిశ్రమ, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ... ఈ ప్రాజెక్టును మత్స్య రంగంలో కీలక ముందడుగుగా అభివర్ణించారు. ఇది

## తెలుగు రాష్ట్రాల మధ్య విభేదాలు సరికాదు

తెలుగు జాతి నెంబర్ వన్‌గా ఉండాలని వ్యాఖ్యానించారు. దీనికి తాను కట్టుబడి ఉన్నానని పేర్కొన్నారు. తెలుగు జాతి నెంబర్ వన్‌గా ఉండాలంటే... మనలో ఐకమత్యంగా ఉండాలని చెప్పుకొచ్చారు. తెలుగు ప్రజలకు రెండు రాష్ట్రాలు ఉన్నా... తెలుగే మాతృభాష అని తెలిపారు. రెండు రాష్ట్రాలు కలిసి ఉంటే ఎన్నో సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. ఎన్టీఆర్ సీఎం అయ్యాకే... సాగర్ జలాలను ఉపయోగించుకునేలా ఎస్ఎల్బీసీ, ఎస్ఆర్బీసీ ప్రాజెక్టులు తెచ్చారని ప్రస్తావించారు. సోమవారం గుంటూరు జిల్లాలో జరిగిన తెలుగు మహాసభ లో పాల్గొని ప్రసంగించారు సీఎం చంద్రబాబు. కల్వకుర్తి లిఫ్ట్, ఏఎమ్మార్ ఎత్తిపోతల, నెట్టెంపాడు వంటి ప్రాజెక్టులను తాను పూర్తి చేశానని స్పష్టం చేశారు. కృష్ణా డెల్టా మోడరైజేషన్ పేరుతో నీటిని పొదుపు చేసి... ఆ నీటిని తెలంగాణకు కేటాయించి బీమా లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేశామని వెల్లడించారు. గోదావరి నదిపై గుత్ప, అలీసాగర్, దేవాదుల ఎత్తిపోతల వంటి పథకాలను చేపట్టామని వివరించారు. ఆంధ్ర ప్రాంతంలో చాగల్‌నాడు, పుష్కర, తాటిపూడి వంటి లిఫ్ట్ ప్రాజెక్టులు తీసుకువచ్చామని తెలిపారు. పట్టిసీమ ప్రాజెక్టుతో కృష్ణా డెల్టాకు నీరిచ్చామని అన్నారు. విభజన తర్వాత కేంద్ర ప్రభుత్వం పోలవరానికి ప్రత్యేక నిధులు ఇచ్చిందని వివరించారు, ప్రత్యేక చట్టం రూపొందించిందని స్పష్టం చేశారు సీఎం చంద్రబాబు. గతేడాది సుమారు కృష్ణా, గోదావరి నదుల నుంచి 6,282 టీఎంసీల నీరు సముద్రంలోకి వెళ్లాయని ఆవేదన వ్యక్తం చేశారు. గోదావరి నీళ్లు పుష్కలంగా ఉన్నాయని అన్నారు. గోదావరి నీళ్లను తెలంగాణ వాడుకున్నా తాను ఏనాడు అడ్డు చెప్పలేదని స్పష్టం చేశారు. విభజన తర్వాత కాళేశ్వరం ప్రాజెక్టు కట్టినా అభ్యంతరం చెప్పలేదని అన్నారు. ప్రతి ఏడాది గోదావరి నుంచి సముద్రంలోకి మూడువేల టీఎంసీల నీళ్లు వృథాగా పోతున్నాయని చెప్పుకొచ్చారు. కృష్ణా-గోదావరి నదులు అనుసంధానం జరుగుతుందని వెల్లడించారు. ఏపీలోని నదులన్నింటినీ అనుసంధానించాలని సూచించారు. తెలుగు రాష్ట్రాల మధ్య విద్వేషాలు ఉండకూడదని అన్నారు. ఇది రాజకీయ వేదిక కాదు కాబట్టి... అన్ని మాట్లాడటం లేదని అన్నారు..ఐక్యత గురించే తాను మాట్లాడతానని చెప్పుకొచ్చారు. నీటి విషయంలోనైనా, సహకారం విషయంలోనైనా తెలుగువారంతా కలిసి ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు.కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టినప్పుడు తాను అడ్డుపడలేదని అన్నారు. తెలుగు రాష్ట్రాల మధ్య విద్వేషాలు కాదు.. సమైక్యత అవసరమని చెప్పుకొచ్చారు. నీటి విషయంతో పాటు ఇతర అంశాల్లో తెలుగువారు కలిసే ఉండాలని సూచించారు. గంగా-కావేరి కలవాలని.. దేశంలో నీటి సమస్య పూర్తిగా తీరాలని.. అదే తన కోరిక అని చెప్పుకొచ్చారు. గోదావరి-పెన్నా నదుల అనుసంధానం కావాలని అన్నారు. గోదావరి నీటిని తెలంగాణ వాడుకుంటే ఎప్పుడూ అడ్డుచెప్పలేదని వ్యాఖ్యానించారు. కృష్ణా డెల్టా అభివృద్ధి పేరుతో నీటిని తెలంగాణకు అందించామని వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో తన హయాంలో.. తెలంగాణలో ఎన్నో సాగునీటి ప్రాజెక్టులు చేపట్టామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## దేశంలోనే మొదటి సమీకృత ఆర్ఏఎస్ ట్రౌట్ ఫామ్‌ను

ఊహలకు అందనిది అని పేర్కొన్న కేంద్ర మంత్రి... ఆక్వాకల్చర్‌లో సాంకేతికత పరివర్తనా శక్తిని ఇది ప్రదర్శిస్తుందని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమ ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ... హైదరాబాద్‌లో చల్లని నీటి జాతి ట్రౌట్ చేపలను విజయవంతంగా సాగు చేయడంలో సరైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అవలంబిస్తే దేశంలో ఎక్కడైనా, ఏదైనా జాతి చేపలనైనా ఉత్పత్తి చేయవచ్చని ఇది రుజువు చేస్తుందని శ్రీ రాజీవ్ రంజన్ సింగ్ తెలిపారు. ఉష్ణోగ్రత నియంత్రిత ఆక్వాకల్చర్ వ్యవస్థలు సాంప్రదాయ భౌగోళిక, వాతావరణ పరిమితులను అధిగమించగలవనీ, దేశవ్యాప్తంగా మత్స్యరంగ అభివృద్ధికి కొత్త అవకాశాలను ఇవి అందుబాటులోకి తెస్తాయని ఆయన స్పష్టం చేశారు. మత్స్య రంగంలో ఆవిష్కరణలకు భారత ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర మంత్రి పునరుద్ఘాటించారు. మంత్రిత్వ శాఖ ఇటువంటి కార్యక్రమాలకు నిరంతరం మద్దతునిస్తూనే ఉందనీ... వివిధ పథకాలు, నిధుల విధానాల ద్వారా వాటికి సహాయం అందిస్తూనే ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఆర్ఏఎస్, ఇతర అధునాతన ఆక్వాకల్చర్ సాంకేతికతల ప్రోత్సాహానికి పూర్తి స్థాయిలో మద్దతునిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కొత్త విధానాలను అందిపుచ్చుకుంటున్న పారిశ్రామికవేత్తలు మత్స్య, వ్యవసాయ రంగాల బలోపేతంలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి... కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పాడిపరిశ్రమ, పంచాయతీరాజ్ శాఖ సహాయ మంత్రి శ్రీ ఎస్. పి. సింగ్ బఘేల్... మత్స్య, పశుసంవర్ధక, పాడిపరిశ్రమ, మైనారిటీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి శ్రీ జార్జ్ కురియన్... తెలంగాణ ప్రభుత్వ పశుసంవర్ధక, పాడి అభివృద్ధి, మత్స్య, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి హాజరయ్యారు.


### జర్నలిస్టు సమస్యలపై, మహిళలు, ప్రజా సమస్యలపై అసెంబ్లీలో
## గళమెత్తిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

ప్రభుత్వంలో విలీనం చేయాలని ఆయన కోరారు.. స్వర్ణకారుల సమస్యలను సైతం ప్రస్తావిస్తూ, వారికి 5000 ల వరకు పెన్షన్ ఇవ్వాలని కోరారు, ముఖ్యంగా తెలంగాణ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ వారి డిమాండ్ మేరకు ఉద్యోగాలను ఏజెన్సీ ద్వారా కాకుండా ప్రభుత్వమే ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. గురుకుల పాఠశాలల్లో సైతం అనేక సమస్యలు ఉన్నాయని వాటిని ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని అన్నారు. అనేక ప్రజా సమస్యలను అసెంబ్లీ లో లేవనెత్తి ప్రభుత్వం వాటికి తక్షణ చర్యలు చేపట్టాలని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి కోరారు.

## అసెంబ్లీలో మేడారం సందడి

మంత్రులు కోరారు.ఈ నెల 28 నుంచి 31 వరకు మేడారం మహా జాతర జరగనుంది. మేడారం అభివృద్ధికి ప్రభుత్వం రూ.230 కోట్లతో విస్తృత పనులు చేపట్టింది. ఈ నెల 19న సమ్మక్కసారలమ్మల గద్దెలు, ఆలయ ప్రాంగణ పునరుద్ధరణ పనుల ప్రారంభోత్సవాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించనున్నారు.సరికొత్తగా అభివృద్ధి చేసిన మేడారం ఆలయ ప్రాంగణం మరో వెయ్యి సంవత్సరాల పాటు నిలిచేలా, పూర్తిగా రాతి కట్టడాలతో నిర్మితమవుతోంది. సమ్మక్కసారలమ్మల త్యాగాలు, ఆదివాసీల చరిత్ర ప్రతిబింబించేలా ద్వారాలు, ప్రహరీలు రూపొందించారు. ఆదివాసి సంస్కృతి, ఆధ్యాత్మికత, ఆధునికత సమ్మేళనంగా మేడారం ముస్తాబైంది.ఏటా లక్షల సంఖ్యలో భక్తులు మేడారాన్ని దర్శించుకుంటున్న నేపథ్యంలో, రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు మరియు ఇతర ప్రముఖులకు మేడారం మహా జాతర ఆహ్వాన పత్రికలను అధికారికంగా అందజేశారు. ఆహ్వానం అందుకున్న ప్రముఖులు ఆదివాసి అతిపెద్ద జాతరకు తప్పకుండా హాజరవుతామని తెలిపారు.

## విద్యాశాఖ ఉన్నతాధికారుల తీరుపై హైకోర్టు సీరియస్



తెలుసునంటూ హైకోర్టు స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో తదుపరి విచారణ నాటికి కోర్టుకు హాజరు కావాలంటూ ఐఏఎస్ అధికారి బి.శ్రీనివాసరావును ఆదేశించింది. సదరు ఐఏఎస్ అధికారికి సోమవారం హైకోర్టు నోటీసులు జారీ చేసింది. సింగిల్ జడ్జి ఉత్తర్వులను అమలు చేయకపోవడంపై ఏపీ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్టు డైరెక్టర్‌పై కోర్టు ధిక్కరణ కేసును సుమోటోగా తీసుకుంది. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో పార్ట్ టైమ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్లుగా పనిచేస్తున్న తమను అర్ధాంతరంగా తొలగించడాన్ని సవాల్ చేస్తూ బాధితులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. వారిని కొనసాగించాలని సింగిల్ జడ్జ్ ఇచ్చిన ఆదేశాలను 2024 జనవరిలో ధర్మాసనం ముందు అధికారులు అప్పీల్ చేశారు. ఈ ఉత్తర్వులను అమలు చేస్తామని గత విచారణ సందర్భంగా ప్రభుత్వ న్యాయవాది హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని కోర్టుకు పిటిషనర్ల తరఫు న్యాయవాది గుర్తు చేశారు. దాంతో హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇక విజయనగరం అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ చేసిన తప్పునకు స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్‌ను బాధ్యుడిగా చేయడం సరికాదని ప్రభుత్వం తరఫు న్యాయవాది రామచంద్రరావు కోర్టులో తన వాదనలు వినిపించారు. ఉన్నతాధికారి ఆదేశాలు ఇవ్వడమే కాదు... వాటిని అమలు చేయాల్సిన అవసరం కూడా ఉందని ఈ సందర్భంగా హైకోర్టు వ్యాఖ్యానించింది. అనంతరం ఈ కేసు విచారణను నెల రోజులకు ఏపీ హైకోర్టు వాయిదా వేసింది.

## ప్రధాని మోడీతో యోగి భేటీ

సోమవారంనాడు కలుసుకున్నారు. ప్రధానంగా యూపి రాజకీయాలపైనే వీరిద్దరు చర్చించినట్లు తెలుస్తోంది. ఉత్తరప్రదేశ్ మంత్రివర్గ విస్తరణ, 2027లో జరుగనున్న యూపీ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన అంశాలపై ఈ సమావేశంలో ఇరువురు చర్చించారు. ఉత్తరప్రదేశ్ అభివృద్ధి ప్రణాళికలు, రాబోయే ఎన్నికల్లో అనుసరించాల్సిన రాజకీయ వ్యూహాలపై కూడా ఉభయ నేతలు చర్చించినట్టు తెలుస్తోంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాను కూడా యోగి ఆదిత్యనాథ్ కలుసుకుంటారు. ఉత్తరప్రదేశ్‌లో మంత్రివర్గ విస్తరణ జరుగునుందనే ఊహాగానాలు బలంగా వినిపిస్తున్న నేపథ్యంలో యోగి ఆదిత్యనాథ్ ఢిల్లీలో పర్యటించడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఉత్తరప్రదేశ్ బీజేపీ నూతన అధ్యక్షుడిగా పంకజ్ చౌదరిని ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీంతో రాష్ట్ర మంత్రిమండలి విస్తరణ, సంస్థాగత మార్పులు అనేవి ప్రస్తుతం పార్టీ ఎజెండాలో ఉన్నాయి. జనవరి 14-15లో మకర సంక్రాతి పర్వదినం పూర్తి కాగానే మంత్రివర్గ విస్తరణ జరిగే అవకాశాలున్నాయి. దీంతో పాటు కమిషన్లు, బోర్డులు, కౌన్సిల్స్‌కు కూడా రాజకీయ నియామకాల ప్రక్రియ త్వరలో చేపడతారు. ఇటీవల కాలంలో బీజేపీలో పలు ఆసక్తికర మార్పులు చోటుచేసుకున్నాయి. బీజేపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నితిన్ నబిన్‌ను ఇటీవల ఎన్నుకోవడం అందరికీ ఆశ్చర్యం కలిగించింది. ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ అధ్యక్షుడిగా పంకజ్ చౌదరిని ఎన్నుకున్నారు. ఆ పదవికి పంకజ్ చౌదరి ఒక్కరే నామినేషన్ వేశారు. దీనికితోడు పలువురు బీజేపీ బ్రాహ్మణ ఎమ్మెల్యేలు లక్నోలో కొద్దిరోజుల క్రితం పీఎన్ పాథక్ నివాసంలో సమావేశం కావడం ఆసక్తికరమైంది. కమ్యూనిటీ ఫీస్ట్ (సహభోజ్) కోసం 40 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. కాగా, గత డిసెంబర్ 30న యోగి ఆదిత్యనాథ్ లక్నో నివాసంలో బీజేపీ కోర్ కమిటీ సమావేశమైంది. మంత్రివర్గంలో ఎవరిని తీసుకోవాలనే దానిపై సమావేశంలో చర్చ జరిగింది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పంకజ్ చౌదరి ఈ సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన ఢిల్లీలోని పార్టీ అగ్రనాయకత్వంతో మాట్లాడారు. యూపీ ప్రభుత్వంలో ప్రస్తుతం ముఖ్యమంత్రితో కలిపి 54 మంది మంత్రులున్నారు. గరిష్టంగా 60 మందిని మంత్రివర్గంలో తీసుకోవచ్చు. 2027 అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇదే చివరి మంత్రివర్గ విస్తరణ కావచ్చని చెబుతున్నారు.

## ఈ నెలాఖరులోగా 10 సమీకృత సబ్ రిజిస్టర్ కార్యాలయాలకు శంకుస్థాపన

పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శాసన మండలిలో సోమవారం నాడు ఎమ్మెల్సీ ఎ. వి. ఎన్ రెడ్డి గారు అడిగిన ప్రశ్న కు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సుదీర్ఘంగా జవాబు ఇచ్చారు. ఆస్తుల రిజిస్ట్రేషన్ కోసం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు వచ్చి గంటల తరబడి చెట్ల కింద నిరీక్షించే పరిస్థితికి తెరదించుతున్నాం. సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ వ్యవస్థ వలన అవినీతికి అడ్డుకట్టపడుతుంది.రాష్ట్రంలో 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు గాను 94 అద్దె భవనాల్లో 50 ప్రభుత్వ భవనాల్లో కొనసాగుతున్నాయి. మూడు దశల్లో వీటికి శాశ్వత భవనాలు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నాం.ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా పరిపాలనకు ఇబ్బంది లేకుండా అత్యాధునికంగా కార్పొరేట్ స్థాయిలో సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను దశల వారీగా నిర్మిస్తున్నాం. మొదటి దశలో ఔటర్ రింగ్ పరిధిలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి నాలుగు జిల్లాల్లోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 11 క్లస్టర్లుగా విభజించి సమీకృత సబ్ రిజిస్ట్రార్ భవనాలు నిర్మిస్తున్నాం. ఈ 39 సబ్ రిజిస్టర్ కార్యాలయాల నుంచి 69 శాతం ఆదాయం వస్తుంది గచ్చిబౌలిలోని తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ (తాలిమ్) (ఆర్వో రంగారెడ్డి, గండిపేట్, శేర్‌లింగంపల్లి, రాజేంద్రనగర్) క్లస్టర్ గా విభజించడం జరిగింది, ఈ భవనానికి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ నెల చివరి నాటికి మిగిలిన 10 సమీకృత భవనాలకు కూడా శంకుస్థాపన చేయడం జరుగుతుంది. ప్రభుత్వ తరపున ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకుండా ప్రైవేట్ బిల్డర్స్ ఈ భవనాలను నిర్మించేలా ప్రణాళికలు తయారు చేయడం జరిగింది. ఒక్కో సమీకృత సబ్ రిజిస్టర్ కార్యాలయానికి మూడు నుంచి నాలుగు ఎకరాల స్థలాన్ని కేటాయించడం జరిగింది. రెండో దశలో జిల్లా కేంద్రాలలో, మూడోదశలో నియోజకవర్గాలలో భవనాలను నిర్మిస్తాం. మొదటి ఐదు సంవత్సరాలు ఈ భవనాల ను నిర్మించిన సంస్థ మెయింటెనెన్స్ చేస్తుందని ప్రభుత్వానికి ఒక రూపాయి కూడా ఖర్చు కూడా లేదు. స్లాట్ బుకింగ్ విధానం తీసుకురావడం వల్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ సమయం కూడా చాలావరకు తగ్గిందని ఒక్కో డాక్యుమెంట్కు 18 నుచి 21 నిమిషాల్లోనే పూర్తవుతుందని మంత్రి పొంగులేటి తెలిపారు.

## వరద జలాల పేరుతో అసలు జలాలకు ఎసరు

జల సంఘం ఇచ్చిన ఆదేశాలను కూడా ఏపీ పట్టించుకోవడం లేదు అని సింఘ్వీ వాదించారు. ఈ ప్రాజెక్టుపై తక్షణమే స్టే ఇవ్వాలని కోరారు. ఏపీ తరఫున ముకుల్ రోహిత్గీ వాదనలు వినిపిస్తూ.. ఈ ప్రాజెక్టు ఇంకాప్రాథమిక దశలోనే ఉందని, కేవలం డీపీఆర్, సర్వేల కోసం మాత్రమే టెండర్లు పిలుస్తున్నా మని ఆయన స్పష్టం చేశారు. నా ఇల్లు నేను కట్టుకుంటే పక్కవారికి అభ్యంతరం ఏంటీ అనే ఆసక్తికరమైన ఉదాహరణతో రోహత్గి తన వాదన వినిపించారు. రాయలసీమ వంటి కరవు ప్రాంతాలకు నీటిని అందించడమే తమ లక్ష్యమని ఇందులో ఎలాంటి ఉల్లంఘనలు లేవని స్పష్టం చేశారు. సముద్రంలోకి వృథాగా పోతున్న జలాలను వాడుకోవడమే తమ ఉద్దేశమని తెలిపారు. ఇరు వర్గాల వాదనలు నమోదు చేసుకున్న ధర్మాసనం మధ్యవర్తిత్వం ద్వారా సమస్యను పరిష్కరించుకునే అవకాశాలను పరిశీలించాలని సూచిస్తూ తదుపరి విచారణను వచ్చే సోమవారానికి వాయిదా వేశారు. అయితే ఏపీ ఉల్లంఘనలకు పాల్పడటానికి సిద్ధమైందనేది ఆరోపణ అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. కమిటీ ఏర్పాటు చేశారని మీరే చెబుతున్నారని, అన్ని విషయాలపై నివేదిక ఇవ్వనీయండని తెలంగాణ తరఫు న్యాయవాది అభిషేక్ సింఘ్వీకి సుప్రీంకోర్టు సూచించింది. సివిల్ సూట్‌లో జోక్యం చేసుకుని నిలుపుదల చేసే అధికారం సుప్రీంకోర్టుకు ఉందా? అని సీజేఐ ప్రశ్నించారు. ఈ సందర్భంగా తమకు మధ్యంతర ఉపశమనం కల్పించాలని సింఘ్వీ కోరారు. ఏపీ కేవలం ప్రాజెక్టు నివేదిక కోసమే టెండర్లు పిలవాలని చూస్తోందని సీజేఐ అన్నారు. జాతీయ ప్రాజెక్టుల విషయంలో కేంద్రానికి న్యాయ పరిధి ఉంటుందన్నారు. మధ్యవర్తిత్వం ద్వారా ఎందుకు పరిష్కరించుకోకూడదని సీజేఐ సూచించారు. ఆంధ్రప్రదేశ్ తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. భవిష్యత్తులో చేపట్టే ప్రాజెక్టు నివేదికపై అభ్యంతరం ఏంటి? నా ఇల్లు - నేను కట్టుకోవాలనుకుంటే మీకు అభ్యంతరం ఏంటి? నా భూభాగంలో చేపట్టే ప్రాజెక్టు నివేదిక తయారు చేసుకుంటే అభ్యంతరం ఎందుకో? సీమలో కరవు ప్రాంతానికి నీటిని తీసుకెళ్లడానికే ప్రాజెక్టు ప్రతిపాదన. ఎక్కడా.. ఏ ఉత్తర్వులు, తీర్పులు ఉల్లంఘనలు ఈ ప్రాజెక్టులో లేవు‘ అని రోహత్గి వాదించారు. పరివాహక ప్రాంత రాష్ట్రాల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవాలని ఈ సందర్భంగా సీజేఐ సూచించారు. అయితే, ఈ ప్రాజెక్టు వల్ల ఏ ఒక్క రాష్ట్రానికి నష్టం జరగదని ముకుల్ రోహత్గి వాదించారు. తెలంగాణ మాత్రం గోదావరిపై వందల ప్రాజెక్టుల నిర్మిస్తోందని ఏపీ తరఫున మరొక న్యాయవాది జగదీప్ గుప్తా వాదనలు వినిపించారు. ఇరు వాదనలు విన్న సుప్రీంకోర్టు తదుపరి విచారణను ఈ నెల 12కు వాయిదా వేసింది. అందరి అభిప్రాయాలతోనే తదుపరి విచారణ కొనసాగిస్తామని సీజేఐ వెల్లడించారు.

## వ్యక్తిగా వెళుతున్నా.. శక్తిగా తిరిగి వస్తా..

బయటకు వెళ్తున్నానని.. బలమైన శక్తిగా మళ్లీ చట్ట సభల్లోకి వస్తానంటూ కవిత శపథం చేశారు. తన రాజీనామాను ఆమోదించాలంటూ మండలి ఛైర్మన్‌కు కవిత విజ్ఞప్తి చేశారు. సెప్టెంబర్ 3న ఛైర్మన్ ఫార్మాట్‌లో రాజీనామా చేశానని తెలిపారు. సోమవారం నాడు తెలంగాణ శాసనమండలి సమావేశాలకు కవిత హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రసంగించిన ఆమె.. ఇదే తన చివరి ప్రసంగం అంటూ కన్నీరు పెట్టుకున్నారు. ఇదే సమయంలో తన రాజకీయ భవిష్యత్‌పై, తాను ఎదుర్కొన్న పరిస్థితులపై, బీఆర్ఎస్ పార్టీపై హాట్ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ పార్టీపై ఊహించని రీతిలో విరుచుకు పడ్డారు కవిత. తన కింద నాయకులు చేస్తోన్న దురాగతాలను కేసీఆర్ గమనించడం లేదన్నారు. టీఆర్ఎస్ పేరును బీఆర్ఎస్‌గా మార్చటాన్ని తాను అంగీకరించ లేదన్నారు. తెలంగాణలో ఏం సాధించిందని.. బీఆర్ఎస్ జాతీయ రాజకీయాలకు వెళ్లిందంటూ తీవ్ర వ్యాఖ్యలతో విరుచుకుపడ్డారు. బీజేపీ తనను జైలుకు పంపితే.. బీఆర్ఎస్ నాయకులు తనకు అండగా నిలవలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒంటరిగా మూడేళ్లు ఈడీతో తాను పోరాటం చేశానన్నారు. పార్టీ అధినేత కేసీఆర్‌ను విమర్శిస్తే పెద్ద నాయకులు ఎందుకు మాట్లాడటం లేదంటూ కవిత సూటిగా ప్రశ్నించారు. కేసీఆర్‌ను కాపాడుకోలేని పార్టీ ఉంటే ఎంత? పోతే ఎంత? అని అన్నారు. హరీష్ రావు అవినీతి పరుడంటూ కవిత ఉద్ఘాటించారు. బీఆర్ఎస్ పార్టీ రాజ్యాంగం పెద్ద జోక్ అని సెటైర్లు వేశారు. పార్టీ నడిపే పద్ధతి ఇది కాదని.. నైతికత లేని పార్టీ బీఆర్ఎస్ అంటూ శాసనమండలి సాక్షిగా దుమ్మెత్తిపోశారు. కనీసం సంజాయిషీ కూడా అడగకుండా తనను సస్పెండ్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.. 'నా ఇద్దరి కొడుకుల మీద ఒట్టు వేసి చెప్తోన్న.. బీఆర్ఎస్‌తో నాది ఆస్తుల పంచాయితీ కాదు.. ఆత్మగౌరవ పంచాయితీ' అని కవిత స్పష్టం చేశారు. 'ప్రశ్నిస్తే.. బీఆర్ఎస్ పార్టీలోని కొందరు నాపై కక్ష కట్టారు. బీఆర్ఎస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం లేదు. పదవుల కోసం బీఆర్ఎస్ పార్టీలోకి పోలేదు. పార్టీలో.. ప్రభుత్వంలో అవినీతిని ప్రశ్నించాను. సిద్దిపేట, సిరిసిల్లలో కట్టిన కలెక్టరేట్లు ఒక్క వర్షానికే మునిగిపోయాయి. ఉద్యమకారులకు ఆర్థికసాయం చేద్దామంటే నా మాట వినలేదు. ఇసుక దందాల కోసమే నేరెళ్ల దురాగతం జరిగింది. తెలంగాణ వచ్చాక కూడా బోధన్ షుగర్ ఫ్యాక్టరీ తెరవకపోవటం అవమానకరం. సొంత సంస్థ జాగృతి ద్వారా తెలంగాణ ఉద్యమంలో పనిచేసి గుర్తింపు సంపాదించుకున్నాను. బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్‌లో విలీనం కావాల్సిన పరిస్థితి ఉంది. ఉద్యమకారులు మాటలు కేసీఆర్‌కు చేరనివ్వటం లేదు. నిజామాబాద్ ఎంపీ టికెట్ కోసం బీఆర్ఎస్‌ను అడుక్కోలేదు. ఉద్యమంలో పార్టీలకు అతీతంగా కష్టపడ్డాను. తెలంగాణ జాగృతి సంస్థతో రాజకీయాల్లోకి వచ్చాను. బతుకమ్మ పండుగను ముందుకు తీసుకెళ్ళాను.నీళ్ళ విషంలో గత పాలకులు చేస్తోన్న తప్పునే.. ప్రస్తుత పాలకులు చేస్తున్నారు.' అంటూ సంచలన కామెంట్స్ చేశారు కవిత. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడిన తర్వాత 2014లో జాగృతి ఆధ్వర్యంలో బతుకమ్మ నిర్వహించామని.. ఆ తర్వాత నుంచి తనపై ఆంక్షలు మొదలయ్యాయని ఎమ్మెల్సీ కవితఅన్నారు. వ్యక్తి స్వేచ్ఛను ఎలా హరిస్తారనే బాధ, ఆవేదనతో ఈ మాటలు చెబుతున్నట్లు తెలిపారు. శాసన మండలిలో ఆమె మాట్లాడుతూ భావోద్వేగానికి గురై కంటతడి పెట్టుకున్నారు. పార్టీ, ప్రభుత్వంలో జరిగిన అవినీతిని ప్రశ్నించా. అమరువీరుల స్థూపం మొదలు కలెక్టరేట్ల వరకు అన్ని నిర్మాణాల్లోనూ అవినీతి జరిగింది. ఒక్క వర్షానికే సిద్ధిపేటలో కలెక్టరేట్ కొట్టుకుపోయింది. తెలంగాణ ఉద్యమకారులకు పింఛను ఇవ్వాలని పార్టీలో కోరాను. అమరవీరులను బీఆర్ఎస్ ఎప్పుడూ గుర్తించలేదు. నీళ్లు, నిధులు, నియామకాలనూ పట్టించుకోలేదు. బోధన్ షుగర్ ఫ్యాక్టరీని తెరిపించాలని ఎన్నోసార్లు అడిగాను. ఆ పరిశ్రమ తెరిపించలేకపోవడం నాకు అవమానకరం. కేసీఆర్‌ను అడిగే ధైర్యం నాకే ఉందని ఎన్నో విషయాలు అడిగా. కాళేశ్వరం విషయంలో ఆయనపై వచ్చిన ఆరోపణలపై పార్టీలో ఉన్న ఒక్క పెద్ద నాయకుడు కూడా మాట్లాడలేదు. అందుకే ప్రెస్‌మీట్ పెట్టి బలంగా మాట్లాడాను. అవినీతిపరుల పేరు చెప్పాను‘అని కవిత అన్నారు. ఈ క్రమంలో కవిత కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో కొత్త రాజకీయ వేదిక రాబోతోందని చెప్పారు. రాజకీయ పార్టీగా తెలంగాణ జాగృతి మారుతుందని ఆమె ప్రకటించారు. ‘ఉద్యమ ద్రోహులకు బీఆర్ఎస్ రాజకీయ పునరావాస కేంద్రంగా మారింది. రాష్ట్రంలో ఓ కొత్త రాజకీయ వేదిక రాబోతోంది. విద్యార్థులు, నిరుద్యోగులు, అన్నివర్గాల కోసం పనిచేస్తా. అవమానభారంతో పుట్టింటి నుంచి అన్ని బంధనాలు తెంచుకుని మీకోసం వస్తున్నా.. ఆశీర్వదించండి. తెలంగాణ జాగృతి.. రాజకీయ పార్టీగా మారుతుంది. వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తాం. కచ్చితంగా గొప్ప రాజకీయ శక్తిగా ఎదుగుతా. వ్యక్తిగా సభ నుంచి వెళ్తున్నా.. రాజకీయ శక్తిగా తిరిగివస్తా‘ అని కవిత వ్యాఖ్యానించారు.

## రాష్ట్రంలో విస్తృతంగా అందుబాటులోకి సోలార్ పవర్

రూపొందిస్తున్నామని తెలిపారు. శాసన మండలిలో ఈ అంశంపై మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం సూర్య ఘర్ పథకానికి ప్రజల నుంచి అనుకున్నంత స్థాయిలో స్పందన రావడం లేదని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే ఉచిత విద్యుత్ అందిస్తున్న నేపథ్యంలో సోలార్ ప్యానెల్స్ కోసం ఇంటి మీద రూఫ్ ఏర్పాటు చేయాల్సి రావడం కూడా ప్రజలు వెనకడుగు వేయడానికి కారణమవుతోందని చెప్పారు. పీఎం కుసుమ్ పథకాన్ని మరింత ప్రభావవంతంగా అమలు చేయాలనే ఉద్దేశంతో కొడంగల్, బొనకల్ మండలాల్లో పైలట్ ప్రాజెక్ట్‌గా సోలార్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని భట్టి విక్రమార్క వెల్లడించారు. ఈ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం నుంచి కొంత సబ్సిడీ అందుతుందని, మొత్తం పథకం వ్యయం సుమారు రూ.519 కోట్ల రూపాయలు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి రెడ్కో నోడల్ ఏజెన్సీగా పనిచేస్తోందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 52 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, అదేవిధంగా 20 లక్షల విద్యుత్ కనెక్షన్లను పీఎం సూర్య ఘర్ పథకంతో అనుసంధానం చేయాలనే అంశంపై కేంద్ర ప్రభుత్వాన్ని కలిసి చర్చించామని తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు పొలాల్లో సోలార్ యూనిట్లు ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం ఉన్నప్పటికీ, లీజు భూముల్లో ఈ సదుపాయం కల్పించలేమని కేంద్ర నిబంధనలు స్పష్టం చేస్తున్నాయని డిప్యూటీ సీఎం భట్టి చెప్పారు. ఈ కారణంగా రైతులు కూడా పీఎం కుసుమ్ పథకంపై పెద్దగా ఆసక్తి చూపించడం లేదన్నారు. అయినప్పటికీ సాధ్యమైనంత వరకు ఈ పథకాలను అమలు చేసి సోలార్ విద్యుత్ వినియోగాన్ని పెంచేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని చెప్పారు. ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు బీజేపీ సభ్యులు సహకరించాలని కోరారు. 'ట్రాన్స్ ఫార్మర్స్, వ్యవసాయ పంపు సెట్ల కోసం రైతులు దరఖాస్తు చేసుకున్నారు. 3,48,462 మంది దరఖాస్తు చేసుకున్నారు. 75 పైచిలుకు ట్రాన్స్ ఫార్మర్స్ మంజూరు చేశాం. విద్యుత్ శాఖలో చాలా సంస్కరణలు తీసుకు వచ్చాము. 1912 కు ఫోన్ చేస్తే ఎలక్ట్రికల్ అంబులెన్స్ ద్వారా ఫిర్యాదు చేసిన ప్రాంతానికి వెళ్లి సమస్య పరిష్కారం చేస్తారు. అడిగిన వారికి ట్రాన్స్ ఫార్మర్స్ ఇస్తున్నాం. గత కొంతకాలంగా విద్యుత్ శాఖలో ప్రజా బాట నిర్వహించి సమస్యలు పరిష్కరిస్తున్నాం. గత ఏడాది 56807 బూటఇ పరిధిలో కొత్త కనెక్షన్లు, ఎన్పిడీసీఎల్లో 41 086 కనెక్షన్లు.. మొత్తంగా 97893 కొత్త కనెక్షన్లు ఇచ్చాము. ఈ ఏడాదిలో మరో 20 వేల కొత్త కనెక్షన్లు ఇస్తాం. రాష్ట్రంలో ట్రాన్స్ ఫార్మర్స్ కొరత లేదు' అని డిప్యూటీ సీఎం చెప్పారు.

## నిలదీస్తామన్న వారు పారిపోయారు

- చర్చ పెడితే తోకముడిచారు
- బిఆర్ఎస్ గైర్హాజరుపై మండిపడ్డ భట్టి, శ్రీధర్ బాబు

హైదరాబాద్,జనవరి5( వెలుతురు): ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీస్తామని బీఆర్ఎస్ నాయకులు ఎందుకు అసెంబ్లీ నుంచి జారుకున్నారని శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని నిలదీస్తామని బీరాలు పలికిన ఎమ్మెల్యేలు.. ఇప్పుడు సభ నుంచి తోకముడిచారని ఎద్దేవా చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సభాపతిని అవమానపరిచేలా వ్యవహరించిన బీఆర్ఎస్ సభ్యులపై చర్యలు తీసుకోవాలని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు విజ్ఞప్తి చేశారు. బీఏసీ సమావేశంలో యక్ష ప్రశ్నలు వేసిన ఆ పార్టీ నాయకులు.. ఇప్పుడు అసలు కనిపించట్లేదన్నారు. "శాసన సభలో ముఖ్యమైన అంశాలపై చర్చ జరిగే సమయంలో ప్రధాన ప్రతిపక్ష సభ్యులు గైర్హాజరు కావడం సరికాదు. వాస్తవాలను ప్రజల ముందు ఉంచేందుకే ప్రభుత్వం సభలో కృష్ణా జలాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఏర్పాటు చేసింది. దీనిపై అభ్యంతరాలు ఉంటే సభలో చెప్పాలి కానీ, బయట చెప్పడం సమంజసం కాదు‘అని మంత్రి శ్రీధర్‌బాబు చెప్పారు. ఇకపోతే బీఏసీలో అన్ని అంశాలపై చర్చించాలని భారత రాష్ట్ర సమితి పట్టుబట్టిందని, వారి కోరిక మేరకు అన్ని అంశాలపై చర్చ పెడుతున్నట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. అయితే, పాలమూరు - రంగారెడ్డిపై చర్చ పెడితే బీఆర్ఎస్ నాయకులు అసెంబ్లీ భయపడిపోయారని భట్టి విమర్శించారు. ఇబ్బంది అయిన రోజున వాకౌట్ చేశారంటే ఫర్వాలేదు కానీ.. మిగతా రోజులు ఎందుకు సభకు రాలేదని ప్రశ్నించారు. ఉపాధి హామీ పథకంపై చర్చ బీఆర్ఎస్‌కు ముఖ్యం కాదా? అని ఎద్దేవా చేశారు. సభ ఎన్ని రోజులు నడపాలనేది స్పీకర్ పరిధిలోని అంశమని తెలిపారు. బీఏసీకి చెందిన ఏ నిర్ణయమైనా స్పీకర్ పరిధిలోనే ఉంటుందన్నారు. మండలిలో ఎమ్మెల్సీ కవిత భావోద్వేగానికి లోనైంది నిజమేనని, ఆమె ఏం మాట్లాడారో రికార్డు అయ్యాయని తెలిపారు.

## ఖమ్మం బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్

**- మంత్రి తుమ్మల నాయకత్వానికి జై కొట్టిన కార్పొరేటర్లు**

**- బీఆర్ఎస్ పార్టీ నుంచి 5 గురు మహిళా కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీలో చేరిక**



**హైదరాబాద్ వెలుతురు జనవరి 05:**
మంత్రి తుమ్మల నాయకత్వంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో గాంధీ భవన్ లో కాంగ్రెస్ పార్టీలో చేరిక 12 వ డివిజన్ కార్పొరేటర్ చిరుమామిళ్ళ లక్ష్మీ, 25 వ డివిజన్ కార్పొరేటర్ గోళ్ల చంద్రకళ, 32 వ డివిజన్ కార్పొరేటర్ డోనవన్ సరస్వతి, 40.వ డివిజన్ కార్పొరేటర్ దాదే అమృతమ్మ, 55 వ డివిజన్ కార్పొరేటర్ మోతారపు శ్రావణి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధునిక ఖమ్మం రూపశిల్పి తుమ్మల నాగేశ్వరరావు గారి సమర్ధవంతమైన నాయకత్వం సీఎం రేవంత్ రెడ్డి గారి ప్రజా పాలనలో ఖమ్మం నగరాన్ని ప్రగతి బాటలో నిలిపేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషంగా ఉంది పార్టీ మారిన కార్పొరేటర్లు

## మేడారం జాతర కు మంత్రి వాకిటి శ్రీహరి కి ఆహ్వానం

**- అసెంబ్లీ హాల్ లో ఆహ్వాన పత్రిక ను అందజేసిన మంత్రులు సీతక్క, కొండ సురేఖ**



**హైదరాబాద్ వెలుతురు జనవరి 05:**
మేడారంలో జరగబోయే సమ్మక్క సారలమ్మ జాతరకు రాష్ట్ర క్రీడా, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ని ఆహ్వానించారు. అసెంబ్లీ హాల్ లో రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ లు ఇద్దరూ స్వయంగా ఆహ్వాన పత్రికను మంత్రి వాకిటి శ్రీహరి కి అందజేశారు. ఈ నెల 29 న ప్రారంభం కానున్న ప్రపంచం లోనే అతి పెద్ద గిరిజన జాతర కు రావలసిందిగా మంత్రి శ్రీహరి కి ఆహ్వానం పలికారు .

## తెలంగాణలో స్పోర్ట్స్ పాలసీని పకడ్బందీగా అమలు చేయాలి

**- క్రికెట్, ఫుట్‌బాల్, హాకీ స్టేడియాల నిర్మాణం చేపట్టాలి**

**- పీఈటీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి**

**- స్కూళ్లు, కాలేజీల్లో ప్లే గ్రౌండ్స్ ఏర్పాటు చేయాలి**

**- క్రీడల్లో ప్రతి ఒక్కరిని ప్రోత్సహించాలి**

**- శాసనమండలిలో ఎమ్మెల్సీ మల్క కొమరయ్య**



**హైదరాబాద్ వెలుతురు జనవరి 05:**
తెలంగాణ రాష్ట్రంలో స్పోర్ట్స్ పాలసీని కేవలం ప్రకటించడమే కాకుండా పకడ్బందీగా అమలు చేయాలని బీజేపీ టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం ప్రారంభమైన శాసనసభ సమావేశాల్లో భాగంగా శాసనమండలిలో జరిగిన ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన ఈ విషయాలను ప్రస్తావించారు.రాష్ట్రంలోని సర్కారు పాఠశాలలు, మోడల్ స్కూళ్లు, గురుకులాల్లో చాలా చోట్ల ప్లే గ్రౌండ్స్ లేవని, పీఈటీ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఎమ్మెల్సీ మల్క కొమరయ్య పేర్కొన్నారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా దాదాపు 200 పాఠశాలలను సందర్శించినట్లు తెలిపారు. అనేక పాఠశాలల్లో విద్యార్థులు ఆటలాడేందుకు సరైన మైదానాలు, అవసరమైన మౌలిక వసతులు లేవని సభ దృష్టికి తీసుకువచ్చారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'ఖేల్ ఇండియా' పథకం తరహాలో తెలంగాణ ప్రభుత్వం స్పోర్ట్స్ పాలసీని తీసుకొచ్చినప్పటికీ, దాని అమల్లో తీవ్ర జాప్యం జరుగుతోందని విమర్శించారు. ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి స్పోర్ట్స్ పాలసీని సమర్థవంతంగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.విద్యార్థులు, యువతకు చదువుతో పాటు ఆటలు కూడా ఎంతో ముఖ్యమని, క్రీడల్లో రాణించినవారు చదువుల్లోనూ మెరుగైన ఫలితాలు సాధిస్తారని తెలిపారు. రాష్ట్రంలోని సర్కారు పాఠశాలల్లో ఖాళీగా ఉన్న పీఈటీ పోస్టులను వెంటనే భర్తీ చేస్తే విద్యార్థులు, క్రీడాకారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడల్లో రాణించిన క్రీడాకారులను గుర్తించి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తోందని గుర్తు చేశారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహిస్తే, భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రం దేశం పేరును అంతర్జాతీయ క్రీడారంగంలో నిలబెట్టగలదని తెలిపారు.ప్రతి మండలం, నియోజకవర్గంలో అవసరమైన చోట క్రికెట్, ఫుట్‌బాల్, హాకీ వంటి క్రీడలకు ప్రత్యేక మైదానాలు, స్టేడియాలు నిర్మించాలని కోరారు. 'రైజింగ్ తెలంగాణ' లక్ష్య సాధనలో భాగంగా రాష్ట్రాన్ని 'ఖేల్ తెలంగాణ'గా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు.క్రీడలు యువతకు పేరు, ప్రఖ్యాతలతో పాటు క్రమశిక్షణ, ఆరోగ్యం, స్నేహపూర్వక వాతావరణాన్ని అందిస్తాయని, అందుకే రాష్ట్ర వ్యాప్తంగా క్రీడలకు అవసరమైన వసతులు కల్పించి క్రీడలను ప్రభుత్వం ప్రోత్సహించాలని ఈ సభ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సూచిస్తున్నట్లు ఎమ్మెల్సీ మల్క కొమరయ్య తెలిపారు.

## పెరుగుతున్న చలి, పడిపోతున్న ఉష్ణోగ్రతలు - బీ అలర్ట్ .. జిల్లాల్లో ఇక గజగజ..!!



తెలుగు రాష్ట్రాలపై చలి పంజా విసురుతోంది. కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. గురువారం రాత్రి నుంచే రాష్ట్రవ్యాప్తంగా కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతుండ గా, ప్రస్తుతం మరింతగా పడిపోయాయి.ఇకపై టెంపరేచర్ మరింత తగ్గే అవకాశాలున్నాయని వాతావరణ విభాగం హెచ్చరిస్తోంది. ఇదే సమయంలో ద్రోణి కారణంగా పలు ప్రాంతాల్లో వర్షాలు పడే అవకాశం ఉందనే హెచ్చరికలు జారీ అవుతున్నాయి. దీంతో.. ప్రస్తుత సీజన్ లో ఆరోగ్య పరంగా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.బితెలుగు రాష్ట్రాల్లో రాత్రిపూట చలిగాలుల తీవ్రత ఎక్కువైంది. చాలాచోట్ల కని ష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వర్షాలు దాదాపుగా తగ్గుముఖం పట్టాయి. ఈ నేపథ్యంలో రాత్రి వేళల్లో చలి పెరుగుతుందని భారత వాతావరణ శాఖ పేర్కొంది. రాబోయే వారం రోజుల్లో వాయవ్య, సెంట్రల్ ఇండియాలో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2-5 డిగ్రీల సెల్సియస్ తక్కువగా ఉండే అవకాశం ఉంది.సెంట్రల్, వెస్ట్ ఇండియాలో వచ్చే 48 గంటల్లో 2-3 డిగ్రీలు, ఈస్ట్ ఇండియాలో వచ్చే 3 రోజుల్లో 3-4 డిగ్రీలు ఉష్ణోగ్రతలు తగ్గుతాయని అంచనా వేసింది. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ అధికారులు సూచిస్తున్నారు. తెలంగాణలో ఆదిలాబాద్ జిల్లా బేలలో శుక్రవారం అతి తక్కువగా 14.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయింది.హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో చలి ఎక్కువగా వణికిస్తున్నది. రాత్రిపూట ప్రజలు బయటకు వెళ్లాలంటే జంకుతున్నారు.జిల్లాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు 20 నుంచి 25 డిగ్రీల సెల్సి యస్, గరిష్ఠ ఉష్ణోగ్రతలు 29 నుంచి 35 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదయ్యాయి. ఈ నెల 9న మరింత తక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.వాతావరణ శాఖ ప్రజలకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, గుండె మరియు శ్వాస సంబంధ సమస్యలతో బాధపడేవారు రాత్రివేళల్లో బయటకు వెళ్లకుండా జాగ్రత్త పడాలని తెలిపింది. రాబోయే రోజుల్లో పలు ప్రాంతాల్లో తక్కువ ఉష్ణోగ్రతలు, పొగమంచు పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున, ప్రయాణాలలో అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు.



**రంగ కవిత గౌడ్**
**యాదాద్రి భువనగిరి జిల్లా స్టాఫర్ వెలుతురు**

## నూతన ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణ పనుల పురోగతిపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పర్యవేక్షణ

**- రోడ్లు, మౌలిక సదుపాయాల పనులను పరిశీలించాలంటూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్‌కు ఆదేశాలు**

**- భూసేకరణ, నాలా పనులు, రోడ్డు అనుసంధానంపై ఉన్నత స్థాయి సమీక్ష**

**హైదరాబాద్ వెలుతురు జనవరి 05:**
గోషామహల్‌లో నిర్మిస్తున్న నూతన ఉస్మానియా జనరల్ హాస్పిటల్ పనులను వేగవంతం చేయడంపై ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో నిర్మాణ పనుల పురోగతి, రోడ్డు మౌలిక సదుపాయాల పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ వికాస్ రాజ్‌కు ఆదేశాలు జారీ చేశారు.ఆదేశాల మేరకు సోమవారం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ ప్రాజెక్టు స్థలాన్ని సందర్శించి, సంబంధిత అన్ని శాఖల అధికారులతో విస్తృతంగా చర్చలు నిర్వహించారు.ప్రాజెక్టు పరిధిలో గుర్తించిన 56 నిర్మాణాలను ఫిబ్రవరి చివరి నాటికి పూర్తిగా తొలగించనున్నట్లు జీహెచ్ఎంసీ అధికారులు తెలిపారు. దీనివల్ల ఆసుపత్రి నిర్మాణ పనులకు ఎలాంటి అడ్డంకులు లేకుండా కొనసాగుతాయని వెల్లడించారు.ఇంతకు



ముందు పోలీస్ శాఖ పరిధిలో ఉండి, అనంతరం వైద్య విద్యా సంచాలకత్వ శాఖ (డీఎంఈ)కి బదిలీ అయిన భూమికి సంబంధించి భూఉపయోగ మార్పు అంశంలో, ఎంఏ అండ్ యూడీ శాఖ నుంచి అవసరమైన నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ (ఎన్ఓసీ) జారీ పెండింగ్‌లో ఉందని అధికారులు వివరించారు.ప్రాజెక్టు కన్సల్టెంట్లు, 2026 జనవరి 10 నాటికి పూర్తి డ్రాయింగుల షెడ్యూల్‌ను సమర్పిస్తామని, ఆమోదించిన కాలపరిమితి ప్రకారం పనులు కచ్చితంగా చేపడతామని హామీ ఇచ్చారు.ఇరిగేషన్ & కాడ్ శాఖ సమర్పించిన ప్రస్తుత నాలా డిజైన్‌ను సమీక్షించిన అనంతరం, రోడ్లు భవనాల శాఖ చీఫ్ ఇంజినీర్ (బిల్డింగ్స్)కు



వెంటనే పనులు ప్రారంభించాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆదేశించారు.రోడ్డు మౌలిక సదుపాయాల విషయంలో ప్రతిపాదిత రోడ్ ఓవర్ బ్రిడ్జ్ (ఆర్‌ఓబీ)కు తక్షణమే డిజైన్ సిద్ధం చేయాలని, ఆసుపత్రి ప్రవేశ రోడ్డులో ట్రాఫిక్‌కు ఆటంకంగా మారిన మ్యాన్‌హోల్‌ను సరిచేయాలని, పరిసర రోడ్ల అభివృద్ధి పనులను జీహెచ్ఎంసీ వేగంగా చేపట్టాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ప్రాజెక్టు నిర్ణీత కాలపరిమితిలో పూర్తి అయ్యేలా పెండింగ్‌లో ఉన్న అన్ని పనులను సమాంతరంగా చేపట్టాలని సంబంధిత శాఖలకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు.

## శాసనసభలో రాష్ట్ర జీఎస్టీ సవరణ బిల్లు ప్రవేశపెట్టిన మంత్రి జూపల్లి

**- మద్యం తయారీలో ఉపయోగించే ఈఎన్ఏ (జుచీూ)పై జీఎస్టీ మినహాయింపు**

**- కేంద్ర చట్టాలకు అనుగుణంగా రాష్ట్ర చట్టంలో మార్పులు**

**హైదరాబాద్, వెలుతురు జనవరి 5:**
రాష్ట్రంలో వస్తు సేవల పన్ను (GST) నిబంధనలను మరింత సరళతరం చేస్తూ, కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా రూపొందించిన 'తెలంగాణ వస్తు, సేవల పన్ను (సవరణ) బిల్లు-2026'ను ప్రభుత్వం సోమవారం శాసనసభలో ప్రవేశపెట్టింది. ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి తరపున పర్యాటక, సాంస్కృతిక, అబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ బిల్లును సభ ముందు ఉంచారు. గత ఏడాది నవంబరులో జారీ చేసిన ఆర్డినెన్స్ స్థానంలో ఈ నూతన బిల్లును తీసుకొచ్చినట్లు మంత్రి వివరించారు.జాతీయ విధానానికి అనుగుణంగా.. జీఎస్టీ కౌన్సిల్ 51 నుంచి 55వ సమావేశాల వరకు చేసిన సిఫార్సుల మేరకు దేశవ్యాప్తంగా ఒకే రకమైన పన్ను విధానం ఉండాలనే ఉద్దేశంతో ఈ సవరణలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం



ఇప్పటికే తన పరిధిలోని ఐజీఎస్టీ (IGST), సీజీఎస్టీ (CGST) చట్టాలను సవరించిందని, దానికి అనుగుణంగా రాష్ట్ర జీఎస్టీ చట్టంలో మార్పులు చేయడం తప్పనిసరి అయిందని పేర్కొన్నారు. 2025 సెప్టెంబరు నాటికే ఈ ప్రక్రియ పూర్తి కావాల్సి ఉన్నందున, అప్పట్లో అత్యవసరంగా ఆర్డినెన్స్ జారీ చేశామని, ఇప్పుడు దానికి సభ ఆమోదం కోరుతున్నామని చెప్పారు.

***బిల్లులోని కీలక మార్పులు ఇవే:***
సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తూ.. మానవ వినియోగం కోసం తయారు చేసే మద్యం (లిక్కర్)లో వాడే 'ఎక్స్‌ట్రా న్యూట్రల్ ఆల్కహాల్' (ENA)ను జీఎస్టీ పరిధి నుంచి మినహాయించారు. దీని కోసం సెక్షన్ 9ను సవరించారు.పన్ను ఎగవేత కేసుల విచారణలో మరింత పారదర్శకత కోసం సెక్షన్ 74ఏను చేర్చారు. దీనివల్ల సాధారణ తప్పులుగా నమోదైన కేసులను విచారణాధారంగా 'మోసం' (Fraud) కిందకు, అలాగే మోసం కింద ఉన్న కేసులను సాధారణ తప్పుల కిందకు మార్చే వెసులుబాటు కలుగుతుంది.గతంలో ఉన్న 'ప్లాంట్ లేదా మెషినరీ' అనే పదాన్ని ఇకపై 'ప్లాంట్ మరియు మెషినరీ'గా మార్చారు. సఫారీ రిట్రీట్స్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు వల్ల తలెత్తిన సాంకేతిక ఇబ్బందులను తొలగించేందుకు ఈ మార్పు చేశారు.పాన్ మసాలా, పొగాకు ఉత్పత్తుల తయారీదారులు పన్ను ఎగవేతకు పాల్పడకుండా ప్రత్యేక రిజిస్ట్రేషన్, నిబంధనలను ప్రవేశపెట్టారు.ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ (ITC) పంపిణీలో స్పష్టతనిస్తూనే.. మున్సిపల్ ఫండ్, లోకల్ ఫండ్ వంటి నిర్వచనాలను సవరించారు. దీనివల్ల స్థానిక సంస్థలకు సంబంధించిన పన్ను వ్యవహారాల్లో గందరగోళం తొలగిపోనుంది.జీఎస్టీ అప్పిలేట్ ట్రిబ్యునళ్ల ఏర్పాటు, ఈ-కామర్స్ కార్యకలాపాలు, వోచర్ల పైన పన్ను విధింపు వంటి అంశాల్లోనూ ఈ బిల్లు ద్వారా స్పష్టత చేకూరనుందని మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు.

## కేరళతో పోటీ పడేలా తెలంగాణ పర్యాటకాన్ని తీర్చిదిద్దుతాం

**- రానున్న రోజుల్లో పర్యాటకంలో కొత్తపుంతలు**

**- శాసనసభలో మంత్రి జూపల్లి కృష్ణారావు**

**హైదరాబాద్ వెలుతురు జనవరి 05:**
పర్యాటకంలో కేరళ రాష్ట్రంతో పోటీ పడే విధంగా తెలంగాణ పర్యాటకాన్ని తీర్చిదిద్దుతున్నామని, రానున్న రోజుల్లో పర్యాటకం కొత్త పుంతలు తొక్కనుందని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శాసన సభలో ప్రశ్నోత్తరాల సమయంలో జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మికాంత రావు అడిగిన ప్రశ్నకు మంత్రి జూపల్లి సమాధానం ఇచ్చారు. అదే విధంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు భూపతిరెడ్డి, పాయల శంకర్, మీర్ జుల్ఫికర్ అలీ అడిగిన అనుబంధ ప్రశ్నలకు మంత్రి బదులిచ్చారు. భారతదేశంతో పాటు తెలంగాణ రాష్ట్రం అనుకున్న రీతిలో పర్యాటకం అభివృద్ధి చెందలేకపోయిందని, రాష్ట్రంలో గతంలో పర్యాటక విధానం అంటూ లేకపోడవంతో ఈ రంగం తీవ్ర నిర్లక్ష్యానికి గురైందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు నూతన పర్యాటక విధానాన్ని 2025-2030 తీసుకువచ్చామని వెల్లడించారు. పర్యాటక రంగాన్ని పీపీపీ మోడల్ లో అభివృద్ధి చేసేందుకు దేశ, విదేశీ పెట్టుబడిదారులను ఆకర్శించేందుకు రాయితీలు ఇస్తున్నట్లు ప్రకటించారు. ఇదంలు భాగంగానే టూరిజం కానక్లేవ్, గ్లోబల్ సమ్మిట్ లో పెట్టుబడులు పెట్టేందుకు ఇన్వెస్టర్లు ముందుకు వచ్చారని, అనూహ్య స్పందన వచ్చిందని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రాన్ని పర్యాటక కేంద్రంగా మార్చడం ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో ఆ రంగం వాటాను పెంచడం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పెంపొందించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం నిబద్ధతో పని చేస్తుందని స్పష్టం చేశారు. కామారెడ్డి జిల్లాలోని నిజాం సాగర్ వాటర్ స్పోర్ట్స్, బోటింగ్ సదుపాయం కోసం ఏర్పాట్లు చేస్తున్నాం. కౌలస్ కోట, నాగన్నమెట్ల బావి అభివద్ధికి చర్యలు తీసుకుంటున్నాం. బాసర జ్ఞాన సరస్వతీ దేవాలయం, డిచ్ పల్లి ఖిల్లా రామాలయం అభివృద్ధికి పర్యాటక పరంగా ఉన్న అవకాశాలకు అనుగుణంగా ప్రతిపాదనలు రూపొందించి అమలు చేస్తాం. శ్రీరాంసాగర్ బ్యాక్ వాటర్ ఏరియా టూరిజం స్పాట్ గా తీర్చిదిద్దడంతో పాటు ఎస్సారెస్పీ రిజర్వాయర్ లో బోటింగ్ సదుపాయం, హరిత హోటల్ పునరుద్ధరణ, ఇతర సౌకర్యాలు కల్పించేందుకు ప్రయత్నిస్తున్నామని వివరించారు. ఆదిలాబాద్ జిల్లాలోని జైనథ్ మండల కేంద్రంలోని దేశంలోనే అతి ప్రాచీన ఆలయాల్లో ఒకటైన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి ఉన్న అవకాశాలను పరిశీలిస్తామని చెప్పారు. వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి గుడి చెరువు అభివృద్ధి, బోటింగ్ సదుపాయం, రోప్ వే ఏర్పాటు గురించి అధ్యాయనం చేసి సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామని చెప్పారు. సిరిసిల్లలో హరిత హోటల్ పెండింగ్ పనుల పూర్తికి చర్యలు తీసుకుంటామని అన్నారు. హైదరాబాద్ నగరంలోని చార్మినార్, చౌమహల్లా ప్యాలెస్ వంటి చారిత్రక, వారసత్వ ప్రదేశాలకు దేశ. విదేశీ పర్యాటకులను ఆకర్శించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, ప్రపంచ సుందరీ పోటీల సందర్భంగా సుందరీమణులను ఆయా పర్యాటక ప్రాంతాలను సందర్శించేలా చేసి మన చారిత్రక, వారసత్వ సంపదను ప్రపంచానికి ఘనంగా చాటి చెప్పామని అన్నారు.

## కవిత వ్యాఖ్యల ఆధారంగా చర్యలు తీసుకోవాలి

**- రేవంత్ రెడ్డికి బిజెపి అధ్యక్షుడి సూచన**

**- పార్టీ పెట్టాలనుకోవడం ఆమె వ్యక్తిగతం అని వ్యాఖ్య**


**హైదరాబాద్,జనవరి5 వెలుతురు:**
తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పార్టీ స్థాపించే అంశం ఆమె వ్యక్తిగతమని టీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లో బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు మాట్లాడుతూ.. రాజకీయ పార్టీ పెట్టే స్వేచ్ఛ అందరికీ ఉంటుందని పేర్కొన్నారు. బీఆర్ఎస్, హరీష్‌రావు, కేటీఆర్‌పై కవిత ఆరోపణల ఆధారంగా ఎందుకు చర్యలు తీసుకోవట్లేదంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఆయన సూటిగా



ప్రశ్నించారు. అందుకు సంబంధించిన ఆధారాలు ఇవ్వడానికి కవిత సిద్ధంగా ఉన్నా.. చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా లేదన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య అంతర్గత ఒప్పందం కుదిరిందని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్‌ను కాపాడుతోంది.. సీఎం రేవంత్‌రెడ్డేనని బీజేపీ చీఫ్ రాంచందర్ రావు ఆరోపించారు. బీఆర్ఎస్, బీజేపీలు రెండు ఒక్కటే అనడం ఎమ్మెల్సీ కవిత అవగాహనా లోపమని తెలిపారు. సోమవారం నాడు శాసన మండలికి కల్వకుంట్ల కవిత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు. మండలిలో తనది ఇదే చివరి ప్రసంగమని కన్నీరు పెట్టుకున్నారు. ఒక వ్యక్తిగా బయటకు వెళ్తున్నానని.. బలమైన శక్తిగా తాను మళ్లీ చట్ట సభల్లోకి వస్తానంటూ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. తన రాజకీయ భవిష్యత్‌తోపాటు తాను ఎదుర్కొన్న పరిస్థితులు, బీఆర్ఎస్ పార్టీపై కవిత హాట్ కామెంట్స్ చేశారు. తన రాజీనామాను ఆమోదించాలంటూ మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి ఈ సందర్భంగా కవిత విజ్ఞప్తి చేశారు.

# సంపాదకీయం.. సవాళ్లతో ఎంతకాలమిా మోసాలు !

ప్రభుత్వాలు నడపడమంటే సవాళ్లు విసురుకోవడంలా ఉంది. కృష్ణా,గోదావరి జలాలపై తెలంగాణలో రాజకీయం తారాస్థాయికి చేరింది. అసెంబ్లీలో ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తే..దానిని బహిష్కరించి, అసెంబ్లీకి రాకుండాపోయిన బిఆర్ఎస్ ఆదివారం ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఎవరి కోసం అన్నది చెప్పాలి. అసెంబ్లీలో చర్చించాల్సిన విషయంపై పార్టీ ఆఫీసులో కూర్చుని కాకమ్మ కబుర్లు చెప్పడం ఎవరిని మోసం చేయడానికి అన్నదే ప్రశ్న. అదే విషయం అసెంబ్లీలో ఎందుకు చెప్పలేక పోయారు. గత పదేళ్లలో చేసిన దుర్మార్గాలను కప్పిపుచ్చి, తెలంగాణ ప్రజలక చేసిన ద్రోహాన్ని మరచి పోయి, తెలంగాణను దోచుకుని అప్పులకుప్ప చేసిన బిఆర్ఎస్ ముందు..పదేళ్ల పాపాలపై చర్చించాలి. ప్రజలకు సమాధానం చెప్పాలి. తప్పులు చేయడం, అప్పులు చేయడం సవాళ్లు విసురుకోవడం అన్నది పరిపాటిగా మారింది. ఇది కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ వ్యవహారం కాదు. ఇది తెలంగాణ ప్రజల వ్యవహారం. ఇరు పార్టీలు సవాళ్లతో సాగడం వల్ల నష్టపోయేది ప్రజలు తప్ప వీరు కాదని గుర్తించాలి. ఉచిత పథకాలు, సంక్షేమం పేరుతో ఖజానాను లూటీ చేయడంలో ఇద్దరూ పోటీ పడ్డారు. అప్పుడు బిఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ పోటీ పడుతూనే ఉంది. రాష్ట్రంలో కనీసం కొత్తగా రోడ్లు లేకున్నా దెబ్బతిన్న రోడ్డు వేయకుండా చోద్యం చూస్తున్నారు. కాళేశ్వరం, దరణి, ఫోన్ ట్యాపింట్ కేసుల్లో రెండేళ్లు గడిచినా గుండుసూది మొనంత కూడా ముందుకు సాగడం లేదు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఆర్థిక పరిస్థితిపై అవగాహన లేకుండా హామీలు ఇచ్చి, ఇప్పుడు ఆ హామీలను



అమలు చేయలేక దిక్కులు చూస్తోంది. దీంతో ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వంపై విరుచుకుపడుతున్నారు. అయితే, ఈ విషయంలో ఆ పార్టీని తప్పు పట్టాల్సింది కూడా లేదు. నాడు కేసీఆర్ అయినా, నేడు రేవంత్ రెడ్డి అయినా తమ సొంత ఆస్తులు అమ్మి పథకాలను అమలు చేయడం లేదు. అందుకే హామీలపైనా సవాళ్లు విసురుతున్నారు.ఈ ఇరువురు కూడా అప్పులు చేసి పథకాలను అమలు చేస్తున్న తీరు దారుణం కాక మరోటికాదు. జీతాలకు కూడా సక్రమంగా లేని దుస్థితికి తెలంగాణను తీసుకుని వచ్చారు.. అందుకే ప్రజలు కూడా గత కొన్నేళ్లుగా అమలవుతున్న పథకాలను తమ హక్కుగా భావిస్తున్నారు. ఉచిత పథకాలకు ప్రజలు బానిసలు కావడంతో వీరి ఆటలు సాగుతున్నాయి. అధికారం నిలబెట్టుకోవడమే లక్ష్యంగా సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారు.ఎన్నికల రేసులో వెనుకబడి పోకూడదని రాజకీయ పార్టీలు పథకాల ప్రకటనలో పోటీ పడుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో ఇది చూడవచ్చు. అప్పుల కారణంగా అవసరమైన మౌలిక వసతులు ఏమాత్రం మెరుగుపడ్డం లేదు. రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉంది. తెలంగాణకు అయినా, ఆంధ్రప్రదేశ్‌కు అయినా ఇంతకన్నా తలవంపు మరోటి ఉండదు. ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణాలకు నిధులు ఉండవు. సంక్షేమ వసతి గృహాల మెస్ బిల్లులు కూడా సకాలంలో చెల్లించరు. దీంతో ఆహార నాణ్యత లోపిస్తోంది. ప్రభుత్వ ఆస్పత్రులలో సిబ్బంది కొరత ఉండనే ఉంది. అత్యవసరమైన మందులు ఉండవు. ఇలా చెప్పుకొంటూ పోతే లెక్కలేదు. ఇవన్నీ ఇప్పుడు అధికారం కోల్పోయిన బిఆర్ఎస్, వైకాపాలకు విమర్శల అస్త్రాలకుగా మారాయి. తాము అధికారంలో ఉన్నప్పుడు ఈ రంగాలను ఉద్ధరించినట్లు మాట్లాడుతున్నారు. ప్రభుత్వం ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు కూడా పేరుకుపోతున్నాయి. పదవీ విరమణ సందర్భంగా ఉద్యోగులకు చెల్లించాల్సిన మొత్తాలను చెల్లించలేక పదవీ విరమణ వయసు పెంచుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఇవే పరిస్థితులు దాపురించాయి. సూపర్ సిక్స్ అమలు చేయడం లేదని కూటమిపై మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఒత్తిడి తెస్తున్నారు. నిన్నటిదాకా జగన్‌రెడ్డి అప్పులు చేయడం, తాకట్టు పెట్టడం చేశారు. ఇప్పుడు చంద్రబాబు అదే పని చేస్తారు. అంతిమంగా మునిగిపోయేది రాష్ట్రమే. చంద్రబాబు కంపెనీలుగానీ, జగన్‌రెడ్డి కంపెనీలుగానీ ఆ నష్టాలను భరించవు. ఈ ఇద్దరు తమ వ్యాపారాల నుంచి ప్రజలకు పంచరు. రెండు రాష్ట్రాల్లోనూ ప్రభుత్వాలు చెల్లించాల్సిన బకాయిలు లక్షల కోట్లకు చేరాయి. చిన్నా చితకా పనులు చేసిన వారు సకాలంలో బిల్లులు పొందలేక నలిగిపోతున్నారు. ఇప్పుడు బిల్లులు చెల్లించడానికి కూడా కమిషన్లు తీసుకోవడం ప్రారంభించారన్న విమర్శలు వస్తున్నాయి. ఒకరిద్దరు మంత్రులు అదేపనిగా వసూళ్ల దందాకు తెరలేపారని కేంద్రమంత్రి బండి సంజయ్ ఇటీవల ఆరోపించారు. వారిపై నిఘా పెట్టామన్నారు. సంక్షేమం పేరిట పంపకాలకు పాల్పడుతూ మరో వైపు అవినీతికి గేట్లు ఎత్తుతున్నారు. ఈ అవినీతి సొమ్ములో కొంత మొత్తాన్ని ఎన్నికల సమయంలో ప్రజలకు పంచుతున్నారు. రైతులకు ఉచిత విద్యుత్, ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లింపులు, ఆరోగ్యశ్రీ వంటి పథకాలు అమలు చేసినా ఫలితం దక్కడం లేదు. అన్ని సంక్షేమ పథకాలు అమలు చేసినా, బటన్లు నొక్కినా 2024 ఎన్నికల్లో జగన్‌రెడ్డికి 11 సీట్లు మాత్రమే వచ్చాయి. తెలంగాణలో కేసీఆర్‌ను గానీ, ఆంధ్రప్రదేశ్‌లో జగన్‌రెడ్డిని గానీ సంక్షేమ పథకాలు కాపాడలేదు. ఈ వాస్తవాన్ని విస్మరించిన ఆంధ్రప్రదేశ్ ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2024లో 'సూపర్ సిక్స్' పేరిట సరికొత్త హామీలు ఇచ్చారు. వృద్ధాప్య పెన్షన్ల మొత్తాన్ని ఏకంగా నాలుగు వేలకు పెంచారు. వాటిని పంచడానికి హెలికాప్టర్లు వేసుకుని ఊరేగుతున్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెడుతున్నారని కాంగ్రెస్ పార్టీ ఆరోపించగా, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేస్తోందని బీఆర్ఎస్ విమర్శిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో కూడా నాడు జగన్మోహన్ రెడ్డి పది లక్షల కోట్లు అప్పులు చేశారని తెలుగుదేశం పార్టీ విమర్శించగా, ఇప్పుడు కూటమి ప్రభుత్వం చేస్తున్న అప్పులు చూసి జగన్ అండ్ కో గుండెలు బాదుకుంటున్నారు. ప్రభుత్వాలకు ఆదాయం ఇబ్బడి ముబ్బడిగా పెరిగి నిధులు మూలుగుతుంటే ప్రజలకు పంచి పెట్టడంలో తప్పు లేదు. కానీ అప్పులు చేసి పథకాలు అమలు చేయడం, చేయని వాటిపై సవాళ్లు విసరడం మామూలయ్యింది. సవాళ్ల ప్రజలను మభ్య పెట్టలేరు. ప్రజలు చైతన్యం అయితే తప్ప ఈ దుర్మార్గాల నుంచి బయటపడలేము.

## చెప్పినట్లు చేయకపోతే మదురోకు పట్టిన గతే పడుతుంది

**- వెనిజువెలా తాత్కాలిక అధ్యక్షురాలుకు ట్రంప్ హెచ్చరికలు**



**వాషింగ్టన్,జనవరి5( వెలుతురు):**
వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గట్టి హెచ్చరికలు చేశారు. అగ్రరాజ్యం మాట వినకుంటే ఆమె భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని వార్నింగ్ ఇచ్చారు. ఓ మీడియా పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. నికోలస్ మదురోను అమెరికా నిర్బంధించడంతో ఉపాధ్యక్షురాలిగా ఉన్న డెల్సీ రోడ్రిగ్జ్ తాత్కాలిక అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఆమె నియామకంపై ట్రంప్ స్పందిస్తూ.. వెనెజువెలాలో ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు అమెరికా చేయాలనుకుంటున్న పనులను చేసేందుకు డెల్సీ సుముఖంగా ఉందన్నారు. అయితే, తాత్కాలిక అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆమె అమెరికా చర్యలను విమర్శించారు. మదురోను నిర్బంధించడం సరికాదని, ఆయనను వెంటనే వదిలేయాలని డిమాండ్ చేశారు.డెల్సీ స్పందనపై ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'దీన్ని మేం సహించబోం. ఆమె సరైన నిర్ణయాలు తీసుకోకపోతే మదురో కంటే ఘోరమైన గతి పడుతుంది. వెనెజువెలాపై మా నియంత్రణకు ఆమె అంగీకరించాల్సిందే. అప్పుడే ఆ దేశాన్ని మేం పునర్ నిర్మించగలం. మేం కోరుకున్నది ఆమె చేస్తే.. వెనెజువెలాలో మా బలగాలను మోహరించబోం అని ట్రంప్ హెచ్చరించారు. మరోవైపు వెనెజువెలాతో కలిసి పని చేసేందుకు అమెరికా ప్రభుత్వానికి డెల్సీ ఆహ్వానం పంపించారు. 'శాంతిస్థాపనకు మేం కట్టుబడి ఉన్నాం. వెలుపలి నుంచి ఎలాంటి ముప్పు లేకుండా అంతర్జాతీయ సహకారంతో గౌరవప్రదంగా జీవించాలని మా దేశం కోరుకుంటోంది. ప్రతి దేశంలో శాంతియుత పరిస్థితులు ఉన్నప్పుడే ప్రపంచశాంతి నెలకొంటుందని మేం విశ్వసిస్తున్నాం. అమెరికాతో పాటు అన్ని దేశాలతో మర్యాదపూర్వక, సమతుల్య సంబంధాలు నెలకొల్పడానికి మేం ప్రాధాన్యమిస్తాం. మా దేశ పురోగతి కోసం మాతో కలిసి పని చేసేందుకు అమెరికాను ఆహ్వానిస్తున్నాం' అని ఆమె తన సోషల్ మీడియాలో సుదీర్ఘ పోస్ట్ చేశారు.

## మళ్లీ పెరిగిన బంగారం ధరలు

**- వెండి కిలో మరో ఆరువేలు పెరుగుదల**

**హైదరాబాద్, జనవరి5( వెలుతురు):**
గత నాలుగు, ఐదు రోజులుగా కాస్త స్థిరంగా కొనసాగుతున్న బంగారం, వెండి ధరలు సోమవారం మళ్లీ దూకుడు పెంచాయి. ఒక్కసారిగా భారీ పెరుగుదల నమోదు చేశాయి. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడంతో బంగారం, వెండికి డిమాండ్ కొనసాగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి క్షీణిస్తుండడం కూడా బంగారం, వెండి ధరల పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం పదకొండు గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1, 37, 400కి చేరింది. నిన్నటితో పోల్చుకుంటే 1,580 రూపాయలు పెరిగింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1, 25, 950కి చేరింది. నిన్నటితో పోల్చుకుంటే రూ. 1,450 పెరిగింది. ఇక, దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి రేటు రూ. 1, 37, 550కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ. 1, 26, 100కి చేరుకుంది. మరోవైపు వెండి కూడా జోరు చూపిస్తోంది. గతం రోజుతో పోల్చుకుంటే కిలోకు ఏకంగా రూ.6 వేలు పెరిగింది. హైదరాబాద్‌లో ప్రస్తుతం కిలో వెండి ధర రూ. 2.65 లక్షలకు చేరుకుంది. దేశ రాజధాని ఢిల్లీలో కిలో వెండి ధర రూ. 2.47 లక్షలకు చేరింది. బంగారం, వెండిలో లాభాల స్వీకరణ జరిగి ధరలు తగ్గొచ్చు అనే అంచనాలు వినిపించిన నేపథ్యంలో ఇలా పెరగడం చాలా మంది నిపుణులకు షాకిస్తోంది.

## మరోమారు భారత్‌పై ట్రంప్ అక్కసు

### మరిన్ని టారిఫ్‌లు విధిస్తానంటూ హెచ్చరికలు

**వాషింగ్టన్, జనవరి5( వెలుతురు):**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి భారత్‌ను టార్గెట్ చేశారు. రష్యాతో భారత్ స్నేహంగా ఉండటాన్ని.. మరీ ముఖ్యంగా చమురు దిగుమతి చేసుకోవటాన్ని ట్రంప్ జీర్ణించుకోలేకపోతున్నారు. ఎలాగైనా రష్యా నుంచి భారత్‌ను దూరం చేయాలని భావిస్తున్నారు. అధిక సుంకాలు విధిస్తామంటూ బెదిరింపులకు దిగుతున్నారు. ఇప్పటికే భారత్‌నుంచి అమెరికాకు దిగుమతి అవుతున్న చాలా వస్తువులపై 50 శాతం టారిఫ్‌లు విధించారు. భారత వ్యాపారాన్ని దెబ్బ తీసేలా దారుణంగా వ్యవహరిస్తున్నారు. మరోసారి భారత్, రష్యా వాణిజ్య ఒప్పందాలపై ఆయన ఫైర్ అయ్యారు. మేరకు వైట్ హౌస్.. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు సంబంధించిన ఆడియోను సోమవారం మీడియాకు విడుదల చేసింది. ఆ ఆడియోలో ఏముందంటే..' అమెరికాతో భారత్ వాణిజ్య లావాదేవీలు కొనసాగిస్తోంది. భారత్ వాణిజ్య లావాదేవీలపై త్వరలో సుంకాలు పెంచుతా. భారత్ నన్ను సంతోషపెట్టాలని కోరుకుంటోంది. ప్రధాని మోదీ చాలా మంచి వ్యక్తి. నేను సంతోషంగా లేనని ప్రధాని మోదీకి తెలుసు. నన్ను సంతోషపెట్టడం భారత్‌కు చాలా ముఖ్యం' అని చెప్పుకొచ్చారు. కాగా, గతంలో భారత్‌పై అమెరికా 50 శాతం టారిఫ్‌లు విధించింది. ఇందులో 25 శాతం టారిఫ్‌లు కేవలం రష్యాతో ఆయిల్ దిగుమతి చేసుకుంటున్న కారణంగా విధించింది. డొనాల్డ్ ట్రంప్ చెబుతున్న దాని ప్రకారం అమెరికా అత్యధిక టారిఫ్‌లు వేసిన దేశాల్లో భారత్ ముందు వరుసలో ఉంది. రెండు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతింటున్న నేపథ్యంలో బైలెటరల్ ట్రేడ్ అగ్రిమెంట్స్ (బీటీఏ) చేసుకోవాలని ఇండియా చూస్తోంది. అతి త్వరలో



ఇందుకు సంబంధించిన అప్‌డేట్ వచ్చే అవకాశం ఉంది. భారత్‌పై మరిన్ని టారిఫ్‌లు విధించనున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. రష్యా నుండి భారత్ చమురు కొనుగోళ్లు కొనసాగిస్తుండటంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. భారత్‌పై టారిఫ్‌లను మరింత పెంచనున్నట్లు తెలిపారు. ఎ÷-లోరిడా నుండి వాషింగ్టన్ డిసికి వెళ్లే మార్గంలో ఎయిర్‌ఫోర్స్ వన్ విమానంలో ఆదివారం మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. 'ప్రధాని మోడీ మంచి వ్యక్తి. నేను సంతోషంగా లేనని ఆయనకు తెలుసు. నన్ను సంతోషపెట్టడం ముఖ్యం. రష్యాతో వ్యాపారం కొనసాగిస్తే.. మేము మరిన్ని టారిఫ్‌లను విధిస్తాం' అని పేర్కొన్నారు. ట్రంప్ భారత్‌పై విధించిన టారిఫ్‌ల కారణంగానే భారత్ ఇప్పుడు రష్యన్ చమురు కొనుగోళ్లను గణనీయంగా తగ్గించిందని అమెరికా సెనెటర్ లిండ్సే గ్రాహం పేర్కొన్నారు. ఎయిర్‌ఫోర్స్ వన్‌లో ట్రంప్‌తో పాటు లిండ్సే గ్రాహం కూడా ఉన్నారు. రష్యన్ చమురు కొనుగోలు చేసే దేశాల దిగుమతులపై 500శాతం టారిఫ్‌లు విధించే టారిఫ్ బిల్లు గురించి గ్రాహం వెల్లడించారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించాలంటే, రష్యా భాగస్వామ్యులపై ఒత్తిడి తీసుకురావాలని గ్రాహం పేర్కొన్నారు. ఆంక్షలు రష్యాను తీవ్రంగా దెబ్బతీస్తాయని అన్నారు. రష్యా చమురును కొనుగోలు చేసినందుకే భారత్‌పై అమెరికా 25శాతం సుంకం విధించిందని అన్నారు.

## బంగ్లా ఘటనలతో క్రికెట్‌కు ముడిపెట్టవద్దు

**- అలా అయినే హసీనాను వెనక్కి పంపండి**

**- ఎంఐఎం అధినేత ఓవైసీ డిమాండ్**


**హైదరాబాద్, జనవరి5( వెలుతురు):**
బంగ్లాదేశ్‌లో హిందువులపై మారణకాండలు జరుగుతున్న నేపథ్యంలో బీసీసీఐ ఓ కీలక నిర్ణయం తీసుకుంది. కోల్‌కతా నైట్ రైడర్స్ టీమ్ నుంచి ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను రిలీవ్ చేయాలని దాని సహ యజమాని బాలీవుడ్ స్టార్ షారుఖ్ ఖాన్‌కు ఆదేశాలు జారీ చేసింది. బీసీసీఐ తీసుకున్న ఈ నిర్ణయాన్ని కొంతమంది రాజకీయ నాయకులు తప్పుబడుతున్నారు. కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ రాజకీయాలను, క్రీడలను కలపొద్దని హితవు పలికారు. ఇప్పుడు ఎమ్ఐఎమ్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీ.. రెహ్మాన్‌కు మద్దతుగా నిలిచారు. అసదుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ.. 'పహల్గామ్ దాడి తర్వాత మనం పాకిస్థాన్‌తో ఏషియా కప్ క్రికెట్ ఆడాము. మీరు బంగ్లాదేశ్ పేసర్‌ను వెనక్కు పంపించేశారు. ఓ బంగ్లాదేశీ మహిళ ఇండియాలో నివసిస్తోంది. ఆమెను కూడా వెనక్కు పంపండి. ఎందుకు ఆమెను ఇండియాలోనే నిలిపి వేశారు? బంగ్లాదేశ్‌లో స్థిరత్వం ఇండియాకు ముఖ్యం. చైనా, పాకిస్థాన్ బంగ్లాదేశ్‌లో యాక్టీవ్‌గా ఉన్నాయి. మనం దాని గురించి కూడా బాగా ఆలోచించాలి' అని అన్నారు. కాగా, బంగ్లాదేశ్‌లో 2024 జులై, ఆగస్టు నెలల్లో జరిగిన మారణహోమానికి కారణం అప్పటి ప్రధాని షేక్ హసీనానేనంటూ ఆమెను ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రిబ్యునల్-1 దోషిగా తేల్చింది. హసీనాకు మరణ శిక్ష విధించింది. హసీనాకు మరణ శిక్ష వేయడాన్ని ఆమె కుటుంబసభ్యులు తీవ్రంగా తప్పుబట్టారు. రాజకీయ కుట్రలో భాగంగానే ఇంతకు తెగించారని మండిపడ్డారు. తన తల్లి ఇండియాలో క్షేమంగా ఉంటుందని ఆమె కుమారుడు సజీబ్ వాజెద్ జోయ్ స్పష్టం చేశాడు.

## అమెరికా దాడితో 40మంది పౌరుల మృతి

**- విద్యుత్ వ్యవస్థ దెబ్బతినడంతో పలుచోట్ల అంధకారం**

**- వెనెజువెలా అధికార వర్గాలు వెల్లడి**

**వాషింగ్టన్, జనవరి5( వెలుతురు):**
వెనెజువెలాపై అమెరికా సైన్యం చేసిన దాడిలో కనీసం 40 మంది ప్రాణాలు కోల్పోయినట్లుగా వెనెజువెలాకు చెందిన ఓ సీనియర్ అధికారి వెల్లడించారు. మృతుల్లో సైనికులతో పాటు సాధారణ పౌరులు కూడా ఉన్నారని చెప్పారు. వెనెజువెలాపై భారీ దాడి అనంతరం అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన సతీమణి సిలియా ఫ్లోరెస్‌ను అదుపులోకి తీసుకున్నట్లుగా పేర్కొన్నారు. కాగా, వెనెజువెలాపై చేసిన దాడిలో తమవైపు ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. కేవలం కొద్దిమంది మాత్రమే గాయపడ్డారని తెలిపారు. ఇది అత్యంత సంక్లిష్టమైన ఆపరేషన్ అని పేర్కొన్నారు. మనవైపు ప్రాణనష్టం లేకుండా ఇంత పెద్ద ఆపరేషన్ పూర్తి కావడం ఆశ్చర్యకరమని వ్యాఖ్యానించారు. ఈ దాడిలో అనేక విమానాలు, హెలికాప్టర్లు, ఫైటర్ జెట్లు పాల్గొన్నాయని వెల్లడించారు. సాధారణంగా చొరబడలేని ప్రాంతాల్లోకి ప్రవేశించి, ఈ క్లిష్టమైన ఆపరేషన్ నిర్వహించామని చెప్పారు. వెనెజువెలా ప్రజలకు స్వేచ్ఛ కల్పించడమే అమెరికా లక్ష్యమని ట్రంప్ స్పష్టం చేశారు.వెనెజువెలా దేశంపై దాడి చేసి అధ్యక్షుడు నికొలస్ మదురో, అతని భార్య సిలియా ఎ÷-లోరస్‌ను అగ్రరాజ్యం అమెరికా బందీగా పట్టుకుని న్యూయార్క్ నగరానికి తీసుకుపోయిన క్రమంలో ఆ దేశ రాజధాని కారకాస్, పొరుగున ఉన్న నగరాల్లో తీవ్ర భయం, ఆందోళన పరిస్థితులు నెలకొన్నాయి. ఆహారం కోసం పెద్దయెత్తున



ప్రజలు బారులు తీరారు. పలు చోట్ల అంధకారం అలముకుంది. ప్రజా రవాణా వ్యవస్థ స్తంభించింది. ఏ క్షణంలో ఏం జరుగుతుందో అన్న భయంతో చాలామంది ఇండ్లకే పరిమితమై పోయారు. చాలా సూపర్‌మార్కెట్లు మూతపడ్డాయి. తెరిచి ఉంచిన చిన్నచిన్న దుకాణాల వద్ద 500-600 మంది బారులు తీరారు. ముఖ్యంగా ముందు జాగ్రత్తగా బ్రెడ్ దుకాణాల వద్ద జనం పెద్దయెత్తున చేరుకున్నారు. అలాగే మందుల షాపుల వద్ద కూడా ప్రజలు ఎక్కువగా కన్పించారు. ఔషధాలతో పాటు అక్కడ అమ్మే కేన్డ్ ఫుడ్‌ను వారు కొనుగోలు చేయడం కన్పించింది. ప్రజలు తమ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల చార్జింగ్ కోసం ఎగబడ్డారు. కాగా, అక్కడ స్వల్ప సంఖ్యలో ఉన్న భారతీయ కమ్యూనిటీ కోసం భారత ఎంబసీ ఒక వాట్సాప్ గ్రూప్‌ను సృష్టించింది. దాని ద్వారా భారతీయులకు ఎప్పటికప్పుడు సూచనలు, ఆదేశాలు అందజేస్తున్నది. మెరికా దాడుల్లో పవర్ గ్రిడ్స్ దెబ్బ తినడంతో పలు ప్రాంతాల్లో విద్యుత్తు లేక అంధకారం అలముకుంది. కమ్యూనికేషన్ వ్యవస్థకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అమెరికా దళాలు కారకాస్ ఎయిర్‌పోర్టుపై కూడా దాడి చేయడంతో రాజధాని నుంచి 100 కి.మీ వరకు ఎలాంటి వైమానిక ప్రయాణ సౌకర్యం లేకుండా పోయిందని భారత సంతతికి చెందిన సునీల్ మల్హోత్రా అనే స్థానికుడు తెలిపారు. ప్రజలు ఆహారం కోసం అల్లాడుతున్నారని, షాపుల వద్ద పెద్దపెద్ద క్యూలు ఏర్పడ్డాయని, పౌరుల్లో భయం, అనిశ్చితి, ఆందోళన నెలకొందని చెప్పారు. ఫ్యూర్టే ట్యూయనా వద్ద అధిక నష్టం వాటిల్లిందన్నారు.కాగా, విద్యుత్తు స్తంభాల నుంచి అక్రమంగా వైర్లను లాగి కొందరు ఫోన్లకు చార్జింగ్ చేసే వ్యాపారం ప్రారంభించారు. ప్రస్తుత పరిస్థితులపై స్థానిక సంస్థలు కానీ, ప్రభుత్వం కానీ ప్రజలకు ఎలాంటి ప్రకటనలు, సూచనలు చేయలేదు. అధికారులు కూడా పూర్తి అనిశ్చితి పరిస్థితుల్లో ఉన్నారు. అయితే అక్కడక్కడ పోలీసులు పరిస్థితులను నియంత్రించడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో పౌరులు బయటకు రావడానికే భయపడుతున్నారని మల్హోత్రా తెలిపారు.

## విద్యా సంవత్సరం పూర్తి కాక ముందే మొత్తం ఫీజులు కట్టాలని వేధిస్తున్న కార్పొరేట్ జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

**- ఇంటర్మీడియట్ బోర్డ్ కార్యదర్శి కృష్ణ ఆదిత్య ని కలిసి విజ్ఞప్తి చేసిన బీసీ నేత లింగం గౌడ్**



**హైదరాబాద్ వెలుతురు జనవరి 05:** కార్పొరేట్ జూనియర్ కళాశాలలు ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తూ విద్యార్థులను వారి యొక్క తల్లిదండ్రులను మానసికంగా వేధింపులకు గురి చేస్తున్నాయని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజూల లింగం గౌడ్ అన్నారు.విద్యా సంవత్సరం పూర్తి కాకముందే 80 శాతం ఫీజులు కట్టిన పూర్తి ఫీజులు కట్టాలని విద్యార్థులను ఒత్తిడికి గురి చేస్తూ రికార్డ్స్ ఇవ్వకుండా మానసికంగా వేధిస్తున్నయని ఇలా వేధింపులకు గురి చేస్తున్న కార్పొరేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ నాంపల్లి లోని బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ కార్యాలయంలో ఇంటర్మీడియట్ బోర్డ్ కార్యదర్శి కృష్ణ ఆదిత్య గారిని కలిసి విజ్ఞప్తి చేసినట్లు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ తెలిపారు.రాష్ట్రంలో విద్యా శాఖ మంత్రి లేకపోవడం వల్ల కార్పొరేట్ కళాశాలల యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తునాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఫీజులు మొత్తం ఒకే సారి కట్టాలని ఒత్తిడి చేసే కళాశాలలపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి కృష్ణా ఆదిత్య గారు సానుకూలంగా స్పందించినట్లు లింగం గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం ఓయూ ఇన్చార్జి గోదా రవీందర్ ఉన్నారు.

## ఘనంగా ప్రారంభమైన 30 వ డివిజన్ యూత్ క్రికెట్ పోటీలు.



**కరీంనగర్ వెలుతురు జనవరి 05:**
కీ.శే. కొమ్ముల ప్రేమ్ సాగర్ జ్ఞాపకార్థం , యువజన నేత కల్లేపల్లి బాలరాజ్ ఆధ్వర్యంలో కరీంనగర్ 30 వ డివిజన్ యూత్ క్రికెట్ పోటీలు సోమవారం రోజున అంబేద్కర్ స్టేడియంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా బాల్ రాజ్ మాట్లాడుతూ 30 డివిజన్ యువకులు క్రీడల్లో రాణించడానికి, డివిజన్లోని యువత ప్రతిభను చాటి చెప్పడానికి క్రికెట్ పోటీలను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఎలాంటి రిజిస్ట్రేషన్ ఫీజు లేకుండా ఇట్టి పోటీలను నిర్వహించడం జరుగుతుందని, పోటీల్లో గెలుపొందిన జట్లకు విన్నర్ కు బహుమతిగా రూ.50 వేలు, రన్నర్ కు 25 వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు.ు

## ఎలక్ట్రిసిటీ క్యాలెండర్ ఆవిష్కరించిన అర్ కృష్ణయ్య




**బషీర్ బాగ్ వెలుతురు 5 జనవరి :**
స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్ళు గడుస్తున్నా కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ లేకపోవడం బాధాకరమని బిజెపి ఎంపీ ఆర్ కృష్ణయ్య అన్నారు. బిసి ప్రత్యేక మంత్రిత్వశాఖ కోసం కేంద్ర బిజెపి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తానన్నారు. హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్ కృష్ణయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.విద్యుత్ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణమే భర్తీ చేయాలన్నారు. నూతన పెన్షన్ స్కీమ్ కారణంగా ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారని.వారికి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. ఎమ్మెల్యే , ఎంపీలకు పెన్షన్ ఇస్తున్నారని కానీ తమ జీవితం మొత్తం ఉద్యోగం చేసి , రిటైర్మెంట్ అయ్యాక ఉద్యోగులకు భరోసా లేకుండా పోయిందన్నారు. ప్రభుత్వం పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 9న వరంగల్ లో విద్యుత్ బిసి ఉద్యోగుల 20వ రాష్ట్ర మహాసభలకు మంత్రి కొండా సురేఖ పాల్గొననున్నట్లు ఉద్యోగులు తెలిపారు.



సైబరాబాద్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన డా. ఎం. రమేష్ ఐపీఎస్ ని సోమవారం రోజున మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేసిన భీమా లక్ష్మణ్ ముదిరాజ్
హైదరాబాద్ వెలుతురు జనవరి 05:

## కూలీలను ఉపాధికి దూరం చేస్తున్న కొత్త పథకం

**- తెలంగాణ బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్**



**హైదరాబాద్ వెలుతురు జనవరి 5:**
పేదలకు ఉపాధి కల్పిస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని, క్రమక్రమంగా నిర్వీర్యం చేసి చివరకు రద్దు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు ప్రారంభించిందని, బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. సోమవారం నాడు మీడియాకు ఒక ప్రకటన విడుదల చేస్తూ అందులో భాగంగా మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి వికసిత్ భారత్ జీరామ్ జీ గా పేరు పెట్టిందని దీనికి సంబంధించిన బిల్లు 16 డిసెంబర్ పార్లమెంటులో ప్రవేశపెట్టి ఎటువంటి చర్చ లేకుండానే నిరసనల మధ్య 18 డిసెంబర్ బిల్లును కేంద్ర ప్రభుత్వం చట్టంగా ఆమోదింప చేసిందని ఈ బిల్లులో పంచాయతీల ద్వారా పనులు అమలు కావలసి ఉండగా, కేంద్ర ప్రభుత్వం 125 రోజులకు పెంపు చేసి వ్యవసాయ సీజన్లో కూలీల కొరత లేకుండా ఉపాధి పనులను 60 రోజుల వరకు తాత్కాలికంగా నిలిపివేసి వికసిత భారత్ లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్ర జిల్లా బ్లాకుల స్థాయిలో పనులు ప్రణాళికలు వారానికి ఒకసారి కూలీ చెల్లింపు ఏబీసీలుగా గ్రామ పంచాయతీలో విభజన కేంద్రం నిర్ధారించిన పారామీటర్స్ ఆధారంగా రాష్ట్రాల వారీగా ఉపాధి పనుల కేటాయింపు కేటాయింపులకు ఆదరంగా నిధులు ఖర్చు చేస్తే దాన్ని రాష్ట్రాలే భరించడం ఉపాధి పనిలో కేంద్రం 60 శాతం రాష్ట్రం 40% నిధుల కేటాయింపు ఈ బిల్లులో ప్రధాన అంశాలుగా ఉన్నాయని గ్రామీణ ప్రాంత పేద ప్రజలు పట్టణాలకు వలస బాట పట్టడం ప్రభుత్వం యెడల గ్రామీణ పేదల్లో వ్యతిరేకత వ్యక్తం కావడం దృష్టిలో పెట్టుకొని ఈ వ్యతిరేతను చల్లార్చేందుకు యూపీఏ ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పథకం తేవడం జరిగిందని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో నికరమైన ఆదాయ కల్పన వనరుల ఉత్పాదకత అభివృద్ధి లక్ష్యాలుగా 2005లో అప్పటి యూపీఏ ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పథకం లక్ష్యంగా ప్రకటించింది అని 2009లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంగా యూపీఏ ప్రభుత్వం పథకం పేరు మార్చిందని ఈ పనుల క్రింద జాబ్ కార్డు పొందిన ప్రతి కుటుంబానికి వంద రోజులు పని కల్పిస్తామని చెప్పిందని 2024 నాటికి దేశంలో జాబు కార్డులు పొందిన కుటుంబాలు తొమ్మిది కోట్ల రెండు లక్షలు గా ఉన్నాయని ఉపాధి పథకం ప్రారంభమైన దగ్గర నుండి ఇప్పటివరకు కుటుంబాలకు వంద రోజులు పని కల్పించడంలో పాలక ప్రభుత్వాలన్నీ విఫలం అయ్యాయని నూతి శ్రీకాంత్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు.

**- ఉపాధి పొందడం ప్రజల హక్కు**

మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం లక్ష్యం అనుగుణంగా పనిచేయకపోయినా అవకతవకలు అవినీతితో నిండి ఉన్న గ్రామీణ ఆదివాసి ప్రజలకు ఈ పథకం కొంత మేరకు ఉపశమనంగా ఉంటుందని దీన్ని కూడా వారికి లేకుండా చేసేందుకే కేంద్ర నాయకత్వంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం తెచ్చిన కొత్త గ్రామీణ ఉపాధి చట్టం ఉపాధి పొందడం ప్రజల హక్కు అది బిక్ష కాదు నూతి శ్రీకాంత్ గౌడ్ అన్నారు.

**- ఆర్థిక వ్యవస్థ స్థిరీకరణ**

కోవిడ్ లాంటి విపత్కర పరిస్థితిలోనూ గ్రామీణ రైతులకు, పని చేసే వారికి బువ్వ పెట్టింది ఉపాధి పథకం అని భారత ఆర్థిక వ్యవస్థ స్థిరీకరణకు ఉపాధి హామీనే ఒక ముఖ్యమైన మూల స్థంభగా నిలిచిందని అయితే ఇప్పుడు తెచ్చిన చట్టం రాష్ట్రాలపై కొంత భారం మోపుతుందని వాటిని తెలంగాణ లాంటి రాష్ట్రాలు ఎలా ఎదుర్కోవాలి అంటే, తెలంగాణ లాంటి రాష్ట్రాలు ముందు ఒక సలహా సంఘాన్ని ఏర్పాటు చేసుకోవాలని అంత మాత్రమే కాదు గ్రామాలలో ఎక్కువ కమ్యూనిటీ మొక్కల పెంపకం చేపట్టాలని దీనివల్ల ఎక్కువ మంది ఒకే దగ్గర పని చేయడానికి వీలు అవుతుందని ఆ కమ్యూనిటీ స్థలాలలో పండ్లు తోటల పెంపకం కూరగాయల పెంపకం చేపట్టాలని చిన్న గ్రామ పంచాయతీలకు ఆర్థిక దన్నుగా అది ఉపయోగపడుతుందని ముఖ్యంగా నీటి కుంటల నిర్మాణం చేసి చేపల పెంపకం చేపట్టాలని నూతి శ్రీకాంత్ గౌడ్ సూచించారు.

## తెలంగాణ ప్రభుత్వం వైశ్యులకు ప్రాధాన్యం ఇవ్వాలి

**- ఏపీ మంత్రి టీజీ భరత్**




**హైదరాబాద్ వెలుతురు జనవరి 05:**
తెలంగాణ ప్రభుత్వం ఆర్యవైశ్యులకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ కోరారు. రాష్ట్రం లోని ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులందరూ ఆ మేరకు ప్రభుత్వానికి విన్నవించాలని సూచించారు. సోమవారం హైదరాబాద్ లక్డికాపూల్ వాసవి సేవా కేంద్రంలో జరిగిన ఃవైశ్య కిరణంః పత్రిక రజతోత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. వైశ్యకరణం క్యాలెండర్ ను, జాతి ఆణిముత్యాలు - వైశ్య వైభవం పేరుతో వెలువరించిన ప్రత్యేక సంచికను ఆయన ఆవిష్కరించారు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖని కేంద్రంగా వెలువడుతున్న ఃవైశ్య కిరణంః పత్రిక రజతోత్సవం పూర్తి చేసుకోవడం హర్షణీయమన్నారు పత్రిక ఎడిటర్, వ్యవస్థాపకుడు బల్లు చంద్ర ప్రకాష్ గుప్తాను ఆయన అభినందించారు. ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం వైశ్యులకు సముచిత ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. తనకు అత్యంత ముఖ్యమైన పరిశ్రమల శాఖను కేటాయించిందని తెలిపారు. వైశ్యుల పుణ్యక్షత్రం పెనుగొండను వాసవి పెనుగొండగా ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. వైశ్యులలో ఐకమత్యం పెరగాల్సిన అవసరం ఉందని సూచించారు.అబశ్రీశ్రీ వైశ్యుల పేర్ల చివరలో గుప్తా లేదా శెట్టి అని తప్పనిసరిగా పెట్టుకోవాలన్నారు. తద్వారా మన ఉనికిని, బలాన్ని చాటుకోవచ్చని అభిప్రాయపడ్డారు. వైశ్య కుల పెద్దలు అందరూ కలిసి చర్చించి ఈ విషయంలో ఒక నిర్ణయం తీసుకోవాలని సూచించారు. వాసవీ సేవా కేంద్రం ప్రతి నెలా పేదలకు ఇచ్చే పెన్షన్లను ఈ సందర్భంగా కొంతమందికి అందజేశారు. ఒక పత్రిక నడపడం అనేక వ్యయప్రయాసలతో కూడుకున్నదని రాష్ట్ర పోలీసు కార్పొరేషన్ పూర్వ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్త అన్నారు.అబశ్రీశ్రీ బల్లు చంద్ర ప్రకాష్ గుప్తా అన్ని అవాంతరాలను దాటి పాతికేళ్లుగా పత్రిక నడపడం అభినందనీయమని అన్నారు. వైశ్య పత్రికలు వాస్తవాలను రాయాలని, సంఘాలలోని అవినీతి అక్రమాలను వెలికి తీయాలని ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మనారాయణ సూచించారు.

**- లక్షమందితో సభ: ఉప్పల శ్రీనివాస్ గుప్త**

రాష్ట్రంలో ఆర్యవైశ్యుల బలాన్ని చాటేలా త్వరలో లక్ష మందితో భారీ బహిరంగ సభ నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నామని టిపిసిసి ప్రధాన కార్యదర్శి, ఐ వి ఎఫ్ సెంట్రల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త తెలిపారు. ఈ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానిస్తామని తెలిపారు. వైశ్యులు సంఘటితం కావలసిన తరుణం ఆసన్నమైందని ఆయన తెలిపారు. ఆర్యవైశ్యులు రాజకీయంగా బలపడటంపై దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త సూచించారు. ఆర్థిక బలం కన్నా రాజకీయ బలం ముఖ్యమని బీజేపీ నాయకుడు గందె సుధాకర్ అన్నారు. రాజకీయాల్లోకి వెళ్తామనే పిల్లలను, యువతను ప్రోత్సహించాలని తల్లిదండ్రులకు ఆయన సూచించారు.ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా, ఐ వి ఎఫ్ అడ్వైజరీ బోర్డ్ ఛైర్మన్ గంజి రాజమౌళి గుప్త, ఆవోపా రాష్ట్ర అధ్యక్షుడు మలిపెద్ది శంకర్, వైశ్య వికాస వేదిక వ్యవస్థాపకుడు కాచం సత్యనారాయణ గుప్త తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు పాత్రికేయులను, వివిధ రంగాల ప్రముఖులను సన్మానించారు. ప్రముఖ కవి, రచయిత మాడిశెట్టి గోపాల్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

## బస్తీలోని ప్రజలకు అందరికీ, నాణ్యమైన ఉచిత సేవలు క్రమం తప్పకుండా అందించాలి

**హైదరాబాద్ జిల్లాలో బస్తీ దవాఖానాల సేవలపై డా.: వెంకటి జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి సమీక్ష**




**హైదరాబాద్ వెలుతురు జనవరి 05:**
హైదరాబాద్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా: వెంకటి హైదరాబాద్ బస్తీ దవాఖానాల్లో అమలవుతున్న జాతీయ, రాష్ట్ర ఆరోగ్య కార్యక్రమాల పురోగతిపై మెడికల్ ఆఫీసర్లు, స్టాఫ్ నర్సులతో కిమ్స్ హాస్పిటల్ , సికింద్రాబాద్ ఆడిటోరియంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ క్రమశిక్షణ, ప్రజలకు మెరుగైన వైద్య సేవల అందింపుపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. అన్ని బస్తీ దవాఖానాలు ప్రతిరోజూ ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు, ఆదివారాల్లో ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు తప్పనిసరిగా పనిచేయాలని ఆదేశించారు. పట్టణ పేదలు, బలహీన వర్గాలకు నిరంతర వైద్య సేవలు అందేలా చూడాలని సూచించారు.అసంక్రమిత వ్యాధుల (NCD) కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని డీఎంహెచ్ఓ గారు ఆదేశించారు. మధుమేహం, రక్తపోటు రోగులకు క్రమం తప్పకుండా స్క్రీనింగ్ నిర్వహించి, రక్తపోటు, రక్త చక్కెర స్థాయిలను నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. అర్హులైన రోగులకు ఉచితంగా మందులు అందించడంతో పాటు, రోగుల వివరాలను ప్రతిరోజూ NCD ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. అన్ని బస్తీ దవాఖానాల్లో రోజువారీ OPD సేవలను బలోపేతం చేయాలని, రక్త పరీక్షల వంటి అవసరమైన నిర్ధారణ సేవలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. అవసరమైన అన్ని మందులు నిరంతరంగా అందుబాటులో ఉంచాలని, మందుల లేమి కారణంగా రోగులను ఇతర ఆసుపత్రులకు రిఫర్ చేయరాదని స్పష్టం చేశారు.నిపుణుల వైద్య సేవలు త్వరితగతిన అందించేందుకు టెలిమెడిసిన్ సేవలను సమర్థవంతంగా వినియోగించాలని తెలిపారు. బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ (BMW) నిబంధనలను కఠినంగా అమలు చేయాలని సూచించారు.ఆరోగ్య మహిళ కార్యక్రమం అమలుపై కూడా సమీక్ష నిర్వహించారు. మహిళలకు స్క్రీనింగ్ సేవలను బలోపేతం చేసి, అవసరమైన వారిని ఉన్నత వైద్య సంస్థలకు సమయానికి రిఫర్ చేయాలని ఆదేశించారు. అన్ని కార్యక్రమాలకు సంబంధించిన రిజిస్టర్లు,



రికార్డులు ప్రతిరోజూ సక్రమంగా నిర్వహించాలని స్పష్టం చేశారు.వైద్య సేవల అందింపులో నిర్లక్ష్యం, సమయపాలన లోపం, రికార్డుల నిర్వహణలో వైఫల్యం ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎంహెచ్ఓ హెచ్చరించారు. బస్తీ దవాఖానాల ప్రధాన లక్ష్యం పట్టణ ప్రజలకు అందుబాటులో ఉండే, నాణ్యమైన, ఉచిత వైద్య సేవలు అందించడమేనని తెలిపారు.ఈ సమావేశంలో మెడికల్ ఆఫీసర్లు, స్టాఫ్ నర్సులు అంకితభావంతో, బాధ్యతతో, సమన్వయంతో పనిచేసి ప్రజారోగ్య కార్యక్రమాల లక్ష్యాలను సాధించాలని డీఎంహెచ్ఓ సూచించారు.ఇంకా ఈ కార్యక్రమంలో ఇంచార్జి అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్ జయశ్రీ, సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్స్,డా: శ్రీకళ ప్రోగ్రామ్ ఆఫీసర్ బస్తీ దవాఖానా, డా: ఆశ్రితా రెడ్డి, ప్రోగ్రామ్ ఆఫీసర్ అసంక్రమిత వ్యాధులు (చీజణ), జిల్లా మాస్ మీడియా అధికారి జక్కుల రాములు, బస్తీ దవఖాన వైద్యాధికారులు, సూపర్వైజర్ స్టాఫ్ పాల్గొన్నారు.

## డివిజన్లో ఓటర్ జాబితా మార్పు చేయాలని, తప్పులను సరిదిద్దాలి

**- జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్లకు బిజెపి నేతల ఫిర్యాదు...**



**కరీంనగర్ వెలుతురు జనవరి 05:**
కరీంనగర్ నగరపాలక సంస్థ 7, 36, 51, 64 డివిజన్ ల ఓటరు జాబితాలో అనేక తప్పిదాలు, పొరపాట్లు , అవకతవకలు జరిగాయని, తక్షణం ఓటర్ లిస్టు సవరణ చేయాలని ఆయా డివిజన్ల బిజెపి నేతలు , కాంటెస్టెడ్ కార్పొరేటర్లు తోట సాగర్, తోట అనిల్ , కొమ్మెర రవీందర్ రెడ్డి, బండారి ఆంజనేయులు, శాన గోండశ్రీనివాస్ ( వాసు) లు సోమవారం రోజున జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్లకు ఫిర్యాదు చేశారు. ఏడవ డివిజన్ హౌసింగ్ బోర్డు, సదాశివ పల్లి కలిపి గతంలో 5207 ఓట్లు ఉంటే తాజాగా ప్రకటించిన ముసాయిదాలో ఓటర్ల సంఖ్య 6846 కి చేరిందని , దాదాపు 1279 మంది ఓట్లు కరీంనగర్ పట్టణంలోని లోని వివిధ ప్రాంతాల నుండి నమోదు అయ్యాయని, డివిజన్ కు సంబంధంలేని పోలింగ్ బూతు కేంద్రాల నుండి ఆ ఓట్లు ఏడో డివిజన్లో నమోదు అయ్యాయని, అలాగే అనేక బోగస్ ఓట్లు కూడా డివిజన్లో నమోదు అయ్యాయని, తక్షణం ఈ విషయంపై చర్యలు తీసుకొని, ఓటర్ జాబితాను సవరించాలని కంటెస్టెడ్ కార్పొరేటర్ తోట సాగర్ సోమవారం రోజున జిల్లా కలెక్టర్కు ప్రజావాణిలో ఫిర్యాదు చేసి వినతిపత్రం సమర్పించారు. 36వ డివిజన్ ఓటర్ లిస్టులో అనేక అవకతవకలు జరిగాయని , దాదాపు లక్ష్మీ నగర్ కు చెందిన దాదాపు 200 ఓట్లు, గ్రామీణ ప్రాంతాల ఓట్లు 36వ డివిజన్లో నమోదు చేశారని, వెంటనే వాటిని తొలగించి ఓటరు జాబితాను సవరించాలని బిజెపి నేత తోట అనిల్ ఆధ్వర్యంలో కొంపల్లి సాగర్, తిరుమణి కరుణాకర్, చింతల ప్రభాకర్, కమటం చందు , రాధారపు శ్రీకాంత్, కొయ్యల కారి క్రాంతి, దర్శనాల కృష్ణ, పల్లెర్ల రనేష్ లు మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. 51 డివిజన్లో మాజీ కార్పొరేటర్ ఇంటి నంబరు 3-7-329, 322, 293 ల పై 42 అక్రమ ఓట్లు నమోదయాయని, అలాగే డివిజన్ మొత్తంగా 400 ఓట్లు నమోదు అయ్యాయని , వెంటనే ఆ ఓట్లను తొలగించడానికి చర్యలు తీసుకోవాలని బిజెపి నేతలు కొమ్మెర రవీందర్ రెడ్డి, బండారి ఆంజనేయులు మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు.64 వ డివిజన్ ఓటరు జాబితా సవరణ చేయాలని కార్పొరేటర్ శానగోండ శ్రీనివాస్ (వాసు) మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. గతంలో 60 వడివిజన్ నేడు 64వ డివిజన్ అయిందనీ ,అయితే ప్రస్తుత 64వ డివిజన్లో ఓటర్ జాబితాలో అనేక పొరపాట్లు , తప్పిదాలు జరిగాయని, 64 డివిజన్ ఓటర్ జాబితాను సవరించడానికి తగిన చర్యలు చేపట్టాలని వాసు అధికారులను కోరారు.

## అంగన్వాడీ కేంద్రంలో ఆరోగ్యలక్ష్మి కమిటీ సమావేశం



**జనగామ జిల్లాదేవరుప్పుల జనవరి 5(వెలుతురు):**
దేవరప్పుల మండలం సింగరాజు పల్లి గ్రామంలోని సోమవారం రోజున అంగన్వాడీ కేంద్రంలో ఆరోగ్య లక్ష్మి కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో నూతన సర్పంచి కొండ ఊర్మిల మల్లారెడ్డి గారిని మరియు గ్రామ వార్డు మెంబర్లను కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ మహిళలకు బాలింత లు చిన్నారులకు అందించాల్సిన పోషక ఆహారం ఆరోగ్య సేవలు ప్రభుత్వ పథకాల అమలు విధానం వంటి అంశాలపై అంగన్వాడి కార్యకర్తలు తమ బాధ్యతలను వివరించారు. అలాగే గ్రామంలో మహిళలు పిల్లలు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేయాలని, నూతన సర్పంచ్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యలక్ష్మి కమిటీ సభ్యులు అంగన్వాడి ఉపాధ్యాయులు, ఆయాలు, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు, హరిజన కాలనీ ప్రధానోపాధ్యాయులు, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఆశలు, అంగన్వాడీ కార్యకర్తలు, గర్భిణీలు బాలింతలు మరియు గ్రామ పెద్దలు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా పూలమాలతో సన్మానం



**గుండాల జనవరి 5 (వెలుతురు):**
యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో ఇటీవలే నూతనంగా ఎన్నుకోబడిన సుద్దాల గ్రామం ఉపసర్పంచి అయిన కాసం నగేష్ గుప్తాను ఆర్యవైశ్య సంఘం కమిటీ సభ్యులు వాసవి ఫంక్షన్ హాల్లో గుండాల మండలంలోని పూలమాల శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సామి శెట్టి శ్రీనివాస్, నరసయ్య సార్, వెంకన్న, కొత్త రమేష్, బజ్జూరి కిరణ్, కోటి, కాసం లక్ష్మీనారాయణ, కాసం సత్తయ్య, నాగ బండి సత్తయ్య, సంతోష్, సోమయ్య, రాములు, నాగరాజు,, సత్తయ్య, తదితర గుండాల మండల ఆర్యవైశ్య సోదరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్లకు అనుమతులివ్వొద్దని కలెక్టర్ కు వినతి



**దేవరుప్పుల జనవరి 5 (వెలుతురు) :**
జనగామ జిల్లా దేవరుప్పుల మండల కేంద్రంలో రెండు రోజుల క్రితం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పేరిట దేవరుప్పుల గ్రామ వాగు నుండి ఇసుకను ఇతర మండలాలకు ట్రాక్టర్లలో ఇసుకను తరలిస్తున్న విషయాన్ని తెలుసుకొని ఇసుక ట్రాక్టర్ లను అడ్డుకొని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో బైఠాయించి దేవరుప్పుల గ్రామం నుండి ఇసుకను తరలించే టాక్టర్లకు పర్మిషన్ లు ఇవ్వొద్దని ధర్నా నిర్వహించిన దేవరుప్పుల గ్రామ సర్పంచ్ పెద్ది కృష్ణ మూర్తి గౌడ్,వార్డు సభ్యులు,అతని వర్గీయులు,రైతులు.అందులో భాగంగానే ఈ రోజు దేవరుప్పుల గ్రామ పెద్ది కృష్ణమూర్తి గౌడ్,అతని వర్గీయులు,వార్డు సభ్యులు,రైతులు కలెక్టర్ కార్యాలయానికి వెళ్ళి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషను కలిసి దేవరుప్పుల గ్రామ వాగు నుండి ఇతర మండలాలకు ఇసుకను తరలిసున్న ఇసుక ట్రాక్టర్ లకు అనుమతులు ఇవ్వొద్దని వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవరుప్పుల వార్డు సభ్యులు చిలుకూరి నర్సయ్య,తోటకూరి రమేష్,గోడిశాల శ్రీను,పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ యూత్ ఉపాధ్యక్షుడు ఉప్పుల ప్రకాష్,పెద్ది వర్గం నాయకులు,రైతులు పాల్గొన్నారు.

## భరత్ భూషణ్ అగర్వాల్ ఫౌండేషన్ వితరణ




**వెలుతురు చౌటుప్పల్ (దండు మల్కాపురం) జనవరి 05:**
చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం లోని జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు భరతు భూషణ్ అగర్వాల్ ఫౌండేషన్ సౌజన్యంతో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పి. రమేష్ పెన్నులు, బిస్కెట్లు సోమవారం పంపిణీ చేశారు. విద్యావేత్తలు శుభకరరావు, ఆనందం విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస, కెరియర్ పాఠాలు బోధించారు. ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ తనూజ, మంజుల, పూలమ్మ, యాస్మిన్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్లంకిలో లైబ్రరీని సందర్శించిన పోచంపల్లి లీడేల్ స్కూల్ విద్యార్థులు



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 05:**
మండలంలోని వెల్లంకి గ్రామంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత ఆచార్య కూరెళ్ల విఠలాచార్య ఏర్పాటు చేసిన లైబ్రరీని యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లికి చెందిన లీడేల్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు సోమవారం సందర్శించారు. వెల్లంకి గ్రామానికి చెందిన కర్నాటి ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ కర్నాటి శ్రవణ్ కుమార్ విఠలాచార్యను శాలువాతో సన్మానించి గ్రంథాలయం కోసం పుస్తకాలను, వెంకటేశ్వర స్వామి ప్రతిమను బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగ విఠలాచార్య మాట్లాడుతూ గ్రంథాలయాలు,విద్యాలయాలు విజ్ఞాన భాండాగారాలని పుస్తకాలు ఉన్నచోట న దేవతలు ఉంటారని, నా వద్ద విద్యాభ్యాసం చేసిన పలువురు అన్ని రంగాలలో అగ్రశ్రేణిలో రాణిస్తున్నారని అందులో తమ గ్రామానికి చెందిన శ్రవణ్ కుమార్ భావి భారత పౌరులను తీర్చిదిద్దేందుకు పోచంపల్లిలో లీడేల్ ఇంటర్నేషనల్ స్కూల్ ను ప్రారంభించడం అభినందనీయమని, ఇలాంటి మరెన్నో స్కూలు ఏర్పాటు చేసి తమ గ్రామానికి రాష్ట్రానికి దేశానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కర్నాటి ఎడ్యుకేషన్ సొసైటీ ఉపాధ్యక్షులు కర్నాటి మహదేవ్, కర్నాటి నరసింహ,గంజి భాస్కర్, లైబ్రేరియన్ తాటిపాముల స్వామి, వనం శిరీష, స్కూలు ప్రిన్సిపాల్ కాశీనాథ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరుద్యోగిని నేను నిరుద్యోగిని..!

పట్టాలు పొందిన నిరుద్యోగిని.. అక్షరమై
ఆరిపోతున్న ప్రకాశిత జ్యోతిని..!

ఒక్కన్నే కొడుకునని అమ్మ నాయినలు నన్ను
గావురంగ సాదిరి.

కాయకష్టం చేసికడుపు మాడుసుకొని పైస పైసా
కూడేసి

పెద్ద పెద్ద సదువులు సదివించిరి..!

పండుగ పబ్బాలకు ఖరీదైన బట్టలు కొనిపెట్టిరి.

పై సదువుల కోసం పస్తులుండి నన్ను పట్నం
పంపించిరి..!

ఉద్యోగం కోసం ఉన్నదంతా అమ్మి పెట్టిరి.

ఎన్నో డిగ్రీలు, పిజీలు సాధించిన.. ఉద్యోగం
సాధించలేని నిరుద్యోగిని..

అమ్మ కళ్ళల్లో ఆనందం చూడలేని అశ్రుధారని ..!

నాయిన గుండె లోతుల్లో ఉన్న బారాన్ని పోగొట్టలేని
దౌర్భాగ్యున్ని..!

మూడు పదులు దాటి నాలుగైదు పట్టాలు పొందిన
ఉద్యోగం లేని నిరుద్యోగిని.!

బ్రతుకంతా లైబ్రరీలు కోచింగ్ సెంటర్లు ఆన్లైన్ క్లాస్
ల చుట్టే చెప్పులరిగేలా తిరిగితిని..!

నోటిఫికేషన్ లు కోర్టు లకే పరిమితమాయే..!

వయోసడలింపులకు, సైతం అర్హత లేకపాయే..!

ఉద్యోగం రాక ఊరికి మొకం సూపలేక..

నిర్లిప్తత చెందితిని.. నిస్సహాయున్నిఅయితిని..

పక్కింటి పొరుగింటి సూటిపోటి మాటలకు
కృషించిపోతిని..!

ఉద్యోగాలు ఇస్తారన్న ఆ నాయకులేరి.

ఆ ఓట్ల నాడు.. మాట్లాడిన మాటలేవి.

శూన్య హస్తలకు, శుష్క ప్రియాలకే పొంగిపోతిని..

ఊతమవుదామనుకున్నా నా..వృద్ధ తల్లిదండ్రులకు
నిలువెత్తు భారమైతిని.

బ్రతికే చిమ్మ చీకటాయే..

జీవితమే నిరర్ధకమాయే..

ఉరితాడే ఊపిరిపోయే శాశ్వత ఉద్యోగమాయే..!

కష్టపడి పట్టాలు సంపాదించుకుంది

అల్మరాలకే అర్పితమాయే..!

దండం బెడుతున్న పాలకులారా..

నిరుద్యోగుల.. ఉసురుకు మీరు కారణమవుతారా..!

నిరుద్యోగుల బతుకుల్లో వెలుగులు నింపలేరా..!



రచయిత : వెంకట్ .గనగాని
7702709027

## కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని కాపాడిన ఏకైక నాయకుడు చలమల్ల కృష్ణారెడ్డి

- కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు సురిగి నరసింహ గౌడ్
- గ్రామ గ్రామాన జెండా ఎగువేసింది చలమల్లనే
- పార్టీ ఆదేశానుసారం ప్రకారమే చేరికలు
- క్షేత్ర స్థాయిలో గడప గడప తిరిగిన వ్యక్తి కృష్ణారెడ్డి

**మునుగోడు వెలుతురు జనవరి 05:**
కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని కాపాడిన ఏకైక నాయకుడు చలమల్ల కృష్ణారెడ్డి అని కాంగ్రెస్ పార్టీ మునుగోడు మాజీ మండల అధ్యక్షుడు సురిగి నరసింహ గౌడ్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోనీ ఓ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2022లో జరిగిన ఉప ఎన్నికల సమయంలో రాష్ట్రంలో, ముఖ్యంగా మునుగోడులో కాంగ్రెస్ పార్టీ పని అయిపోయిందనీ, పార్టీ లేదన్న భావన కలిగే పరిస్థితులు ఏర్పడటంతో మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని కాపాడిన వ్యక్తి చలమల్ల కృష్ణారెడ్డి అని అన్నారు. సంక్షోభ సమయంలో కాంగ్రెస్ పార్టీ జెండాను గ్రామ గ్రామాన జెండాలు ఎగురవేసి పార్టీ, దిమ్మలని కట్టించారన్నారు. నిస్వార్థంగా పార్టీ కోసం నిలబడిన నాయకుడు చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు. క్షేత్ర స్థాయిలో గడప గడపకు తీరుగుతు కష్ట సమయంలో ప్రతి ఒక్క కార్యకర్త అధైర్యపడకుండా అండగా నిలబడినారని తెలిపారు. అలాంటి నికార్సైన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ప్రతి కార్యకర్తకు తెలుసు



అన్నారు. కష్టపడి పనిచేసినా 2024 ఎన్నికల్లో పార్టీ టికెట్ దక్కకపోవడంతో కొంత అసంతృప్తితో ఆయన ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు బీజేపీ నుంచి బరిలోకి దిగారన్నారు. ఎన్నికల సమయంలో పార్టీలు మారడం సహజం అన్నారు.ఎన్నికల అనంతరం ఆ పార్టీకి రాజీనామా చేసి, తిరిగి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ దీప్దాస్ మున్షీ సమక్షంలో గాంధీభవన్‌లో తిరిగి తన సొంత పార్టీ అయిన కాంగ్రెస్‌లో చేరారు అని అందరికి తెలుసు విషయమే అన్నారు.అలాంటి నాయకుడిని కాంగ్రెస్ పార్టీ కాదు అని అనడం అవివేకం అని వల్ల విజ్ఞతే వదిలివేస్తుమన్నారు.మునుగోడు నియోజకవర్గంలో గత ఏడాదిన్నర కాలంగా పార్టీ అభివృద్ధి కోసం, పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు.అలాంటి నాయకుడిని కాంగ్రెస్ పార్టీ కాదని చెప్పే నైతిక హక్కు ఎవరికీ లేదనీ మండి పడ్డారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్క నాయకుడు గమనించాలన్నారు. కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ, రాష్ట్రస్థాయి జిల్లాస్థాయి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న చలమల్ల కృష్ణారెడ్డిని ఇకపై కాంగ్రెస్ పార్టీ కాదని ఎవ్వరూ మాట్లాడే అర్హత ఎవరికి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పుడు ఆయనపై విమర్శలు చేస్తున్న నాయకుడే ఒకప్పుడు చలమల్ల కృష్ణారెడ్డి వెంట ఉండి, ఆ తర్వాత స్వార్థ ప్రయోజనాల కోసం పూటకో మాట మాట్లాడతుండటటం విడ్డూరంగా ఉందన్నారు.ఒక్కప్పుడు ఆయన చొరవతోనే ప్రజా ప్రతినిధి అయ్యారని గుర్తు పెట్టుకోవాలని హితవు పలికారు.ఎప్పుడూ ఒకే విధమైన స్థిరమైన వైఖరితో మాట్లాడితేనే ప్రజల్లో దీర్ఘకాలం నాయకుడిగా నిలబడగలరన్నారు. ఇప్పటికైనా నలుగురికి సహాయ సహకారాలు అందిస్తూ, పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తున్న చలమల్ల కృష్ణారెడ్డి గారిపై అసత్య ప్రచారాన్ని మానుకోవాలనీ లేని పక్షంలో తీవ్ర పరిమాణాలు ఉంటాయని హెచ్చరించారు. ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలని కోరారు. పార్టీ కోసం అందరం మునుగోడు నియోజకవర్గంలో కలిపోవాలని సూచించారు.ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అయితగోని సైదులు, సురిగి రమేష్ గౌడ్,అన్నం శ్రీశైలం, పాలుట్ల కుమార్,ఈరటి చెన్నయ్య యాదవ్, మునుకుంట్ల శ్రీను గౌడ్, మునుకుంట్ల బలరాం గౌడ్, మునుకుంట్ల నరసింహ గౌడ్, మును కుంట్ల కుమార్ గౌడ్, బోయపల్లి శీను, వేముల నరసింహ గౌడ్,సురిగి లింగయ్య గౌడ్, ఎంజాల మధు, చేపూరి కిరణ్,నూతనకంటి లింగస్వామీ తదితరులు పాల్గొన్నారు.

## కక్కిరేణి గ్రామపంచాయతీ రంగమ్మగూడెంలో రేషన్ షాప్ ప్రారంభం

### ఎన్నికలలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న కక్కిరేణి సర్పంచ్

**రామన్నపేట వెలుతురు జనవరి 05:**
యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం కక్కిరేణి గ్రామపంచాయతీ రంగమ్మగూడెంలో రేషన్ షాపు ప్రారంభించిన సర్పంచ్ చిల్లా మధురవేణి సురేష్ మొదటి సారిగా తమ గ్రామంలోని రేషన్ షాప్ ద్వారా రేషన్ పొందిన పలువురు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. గత ఎంతో కాలంగా తమ గ్రామంలో రేషన్ షాప్ తెరవాలని ప్రజలు విన్నవించిన ప్రయోజనం లేకుండా పోయింది.సర్పంచ్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు నూతనంగా ఎన్నికైన సర్పంచ్ చిల్ల మధురవేణి సురేష్ రంగమ్మ



గూడెం10వ వార్డు సభ్యుడు వంగాల అవినాష్ ,పిట్ట రామ్ రెడ్డి కృషితో రేషన్ షాప్ ప్రారంభించడం జరిగింది. గ్రామ ప్రజలు మరో గ్రామానికి వెళ్లే అవసరం లేకుండా



స్వగ్రామంలోనే రేషన్ తీసుకునే అవకాశం ఏర్పడింది అని రంగమ్మ గూడెం ప్రజలు కక్కిరేణి సర్పంచ్ గారికి వార్డ్ మెంబర్ అవినాష్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కక్కిరేణి వార్డు సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## బుర్హాన్ ఉల్లా షా (RA) సులేమాన్ షా ఉర్స్ (RA) ఉత్సవాలు

- సందల్, ఖవ్వాలి కార్యక్రమాలతో ఉర్స్ ఉత్సవాల సందడి...
- ఉర్స్ ఉత్సవాల్లో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, దూర ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు...

**జహీరాబాద్ వెలుతురు జనవరి 05:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ పరిధిలోని తకియ ఆవరణలో ఉన్న దర్గా హజరత్ సయ్యద్ బుర్హాన్ ఉల్లా షా ఖాద్రీ ఉల్ చిష్టి (RA) మరియు హజ్రత్ పాపల్లా సయ్యద్ సులేమాన్ షా ఖాద్రి ఉల్ చిష్టి (RA) వారి ఉర్స్ ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ ఉర్స్ ఉత్సవాలను దర్గా సజ్జాదనషీన్ సయ్యద్ షా జమీరుద్దీన్ ఖాద్రి ఆధ్వర్యంలో సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఉర్స్ ఉత్సవాల్లో భాగంగా ముందుగా దర్గా వద్ద సందల్ సమర్పణ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించగా, ఖవ్వాలుల ఆధ్యాత్మిక గానాలతో తకియ ఆవరణ మొత్తం మార్మోగింది. అనంతరం నిర్వహించిన ఖవ్వాలి కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. సాయంత్రం జరిగిన ఖవ్వాలి కార్యక్రమంలో ఖవ్వాలులు అల్లాహ్ మహిమను, సూఫీ సంతుల సందేశాలను గాన రూపంలో వినిపించారు. ఈ ఉత్సవాలకు జహీరాబాద్‌తో పాటు పరిసర గ్రామాలు, పట్టణాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. భక్తులు దర్గా దర్శించుకుని ప్రత్యేక దువాలు చేసి, శాంతి, సౌభ్రాతృత్వం, సమృద్ధి కోసం ప్రార్థించారు. ఉర్స్ సందర్భంగా దర్గా ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా దర్గా సజ్జాదనషీన్ సయ్యద్ షా జమీరుద్దీన్ ఖాద్రి మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ఉర్స్



ఉత్సవాలను ఘనంగా నిర్వహించామని తెలిపారు. దేశంలో నెలకొన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, శాంతియుతంగా జీవించాలని దర్గా వద్ద ప్రార్థించినట్లు తెలిపారు. భక్తుల సహకారంతో ఉత్సవాలు విజయవంతంగా జరిగాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ ముంతాజ్ షా, సయ్యద్ సదాక్ అలీ షా, సయ్యద్ ఫర్దీన్ షా, మాజీ కౌన్సిలర్ జాంగిర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు హజ్రత్ మొహమ్మద్ నిజాముద్దీన్ ఖలీఫా (జహీరాబాద్), హజ్రత్ మహమ్మద్ అస్లం షా ఖాద్రి చిష్టి ఖలందరి (హైదరాబాద్), మొహమ్మద్ అల్లావుద్దీన్ (నవనిర్మాణ ప్రజా సమితి అధ్యక్షుడు), మొహమ్మద్ రబ్బానీ ఖాన్, సయ్యద్ షరీఫ్, సయ్యద్ ముసైబ్, మహమ్మద్ జాహూర్ షా, సయ్యద్ షా ఫహద్, సయ్యద్ ఫారిస్ షా, జ్యోతి పండాల్ (టీఆర్పి పార్టీ సీనియర్ నాయకురాలు), సింగర్ సంధ్య (జహీరాబాద్)తో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, అతిథులు, భక్తులు పాల్గొన్నారు.

## నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ వద్ద సులభ్ కాంప్లెక్స్

**హైదరాబాద్,జనవరి5( వెలుతురు) :**
హైదరాబాదు నాంపల్లి ఎగ్జిబిషన్ మెహబూబియా గేట్ వద్ద ఉద్యాన సంచాలకులు శ్రీమతి. షేక్ యాస్మిన్ భాష, డీలక్స్ సులబ్ కాంప్లెక్స్ ని ప్రారంభించారు. దీనిని సిఎస్ఆర్ పథకం ద్వారా 36 లక్షల నిధులతో ఆరేసి ఫౌండేషన్ లిమిటెడ్, హర్యానా మరియు ఉద్యానవన శాఖ వారు నిర్మించడం జరిగింది. దీనిని పురుషులు, మహిళలు మరియు వికలాంగులందరూ కూడా వినియోగించు కొని, పరిసరాల పరిశు భ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ శ్రీమతి ఐ. రామలక్ష్మి గారు, జాయింట్ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ శ్రీమతి సంగీత లక్ష్మి గారు, అదే విధంగా డిప్యూటీ డైరెక్టర్ శ్రీమతి హేమలత గారు మరియు తదితరులు పాల్గొన్నారు.



## ఫతే నగర్‌లో ఉచిత కంటి పరీక్ష శిబిరం..

**- నేత్ర సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించిన డా. సత్యం శ్రీరంగం...**




**కూకట్ పల్లి జనవరి 5 వెలుతురు:**
ఫతే నగర్ డివిజన్ పరిధిలోని గణేశ్ ఆలయం సమీపంలో బాబాజీ నేత్రాలయ హాస్పిటల్ సౌజన్యంతో కాంగ్రెస్ యువ నాయకులు కుక్కల వినయ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం హాజరయ్యారు. ఈ సందర్భంగా డా. సత్యం శ్రీరంగం స్వయంగా కంటి పరీక్ష చేయించుకొని, శిబిరానికి వచ్చిన లబ్ధిదారులకు ఉచితంగా అద్దాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, "ఈ అందమైన ప్రపంచాన్ని ఆస్వాదించాలంటే కళ్లను కాపాడుకోవడం అత్యంత అవసరం. మనిషికి ఉన్న అవయవాల్లో అత్యంత సున్నితమైనవి, ప్రధానమైనవి నేత్రాలే. వాటి పట్ల నిర్లక్ష్యం వహిస్తే జీవితం చీకటిమయమవుతుంది" అని అన్నారు.ప్రస్తుతం చిన్నారులకు తల్లిదండ్రులు సెల్‌ఫోన్లు చూపిస్తూ భోజనం చేయించడం వల్ల కళ్లలోని రెటీనా దెబ్బతినే ప్రమాదం ఉందని హెచ్చరించారు. చిన్న వయసులోనే అధికంగా సెల్‌ఫోన్లు, వీడియో గేమ్స్ వాడటం వల్ల దృష్టిలోపం వంటి సమస్యలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. కాబట్టి పిల్లల ఆరోగ్యంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రోటోకాల్ కార్యదర్శి సూరజ్ తివారి, డివిజన్ అధ్యక్షులు కుక్కల రమేష్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజు ముదిరాజ్, గంధం రాజు, వరహాల స్వామి, హమీద్, రమాదేవి, గుండా జ్యోతి, దినేష్ కొప్పిశెట్టి, నరేష్ ముదిరాజ్, శేఖర్ గజానంద్, మహేష్ ముదిరాజ్, అరుణ్ గౌడ్, అరుణ్ పిళ్లై, నవీద్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్ రహిత ఎల్లమ్మబండగా తీర్చిదిద్దుతాం

**- బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్**




**కూకట్ పల్లి జనవరి 5 వెలుతురు :**
యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడడమే లక్ష్యంగా ఎల్లమ్మబండను డ్రగ్ రహిత ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు శాయశక్తులా కృషి చేస్తామని బీజేపీ యువమోర్చా (బీజేవైఎం) రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ స్పష్టం చేశారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండలో మేరా యువభారత్ సభ్యుల ఆధ్వర్యంలో, కుమార్ యాదవ్ నేతృత్వంలో మత్తు పదార్థాలపై అవగాహన కల్పించేందుకు యువ చైతన్య యాత్రను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట సబ్ ఇన్‌స్పెక్టర్ అప్పారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ, గంజాయి వంటి మత్తు పదార్థాల కారణంగా యువత జీవితాలు నిర్వీర్యమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. యువత భవిష్యత్తును కాపాడాల్సిన బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. యువత సేవా మార్గాన్ని ఎంచుకొని సమాజ సేవలో ముందుండేలా ప్రోత్సహిస్తే, చెడు అలవాట్ల నుంచి మంచి మార్గంలోకి మళ్లించవచ్చని ఆయన అన్నారు. కార్యక్రమంలో నాయకులు రవీందర్ రావు, నర్సింగ్ యాదవ్, దుర్గ ప్రసాద్, జిల్లా గణేష్, కృష్ణం రాజు, స్రవంతి, సయ్యద్, మహేష్ తదితరులు పాల్గొని యువతకు అవగాహన కల్పించారు. అలాగే రెహమాన్, యూత్ సభ్యులు రామకృష్ణ, సందీప్, సాయి కృష్ణ రెడ్డి, అశోక్, బాలు యాదవ్, నాగరాజు, రవి, సురేష్, చాంద్ పాషా, భరత్, శ్యాంసన్, సాయి తదితరులతో పాటు పెద్ద ఎత్తున యువత, మహిళలు, కాలనీ వాసులు ఈ యాత్రలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మాధవ సేవా సమితి ఆధ్వర్యంలో 164 మంది పిల్లలకు స్వర్ణామృత ప్రాసన చుక్కల మందు




**కరీంనగర్ వెలుతురు జనవరి 05:**
మాధవ సేవా సమితి కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం రోజునమాధవ నిలయం లోస్వర్ణామృత ప్రాసన చుక్కల మందు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో 164 మంది పిల్లలు స్వర్ణామృతప్రాసన చుక్కల మందును ఉపయోగించుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రాంత కార్యావాహ ఆదరనీయ కాచం రమేష్ , మాధవ సేవా సమితి అధ్యక్షులు సీఏ నిరంజనా చారి., మానవీయ జిల్లా సహా సంఘ చాలక ఎలగందుల సత్యనారాయణ , విభాగ్ సహ కార్యవాహ మురళి జీ , సమితి కార్యదర్శి కామరపు ప్రసాద్ పాల్గొన్నారు.



## రిటైర్డ్ ఉపాధ్యాయుల, ఉద్యోగుల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం!

**- పెన్షనర్లకు ఇవ్వాల్సిన బకాయిలు వెంటనే విడుదల చేయాలి!!**

**హైదరాబాద్ వెలుతురు జనవరి 05:**
2024 సంవత్సరం నుండి ఉద్యోగవిరమణ



**ఇంజమూరి రఘునందన్**
**టిటిఎఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు**

పొందిన ఉపాధ్యాయుల, ఉద్యోగుల పెన్షనరీ ప్రయోజనాల విడుదల కోసం రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ మరియు పెన్షన్ బకాయిల సాధన సమితి ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన సందర్భంలో



అసెంబ్లీ వద్ద అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించడం జరిగింది.



బేగంపేట పోలీస్ స్టేషన్లో... బక్క జడ్సన్ తో పాటు అరెస్టు అయిన పెన్షనర్లు







ఉపాధ్యాయులను, ఉద్యోగులను వాళ్ళ ఇంటివద్దనే ముందస్తు అరెస్టులు చేయడం, ఏదోవిధంగా బయలుదేరిన వారిని ఎక్కడికక్కడ సోమవారం రోజున అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లలో నిర్బంధించడం జరిగింది. పెద్దమొత్తంలో వందలాది మంది పెన్షనర్లు అసెంబ్లీ వరకు చేరుకుని తమ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా



అసెంబ్లీ వద్ద అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించడం జరిగింది.



అసెంబ్లీ వద్ద అరెస్టు చేసి బేగంపేట, గాంధీ నగర్, చిక్కడపల్లి మొదలగు పోలీస్ స్టేషన్లకు తరలించిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాము. మొత్తం మీద అసెంబ్లీ ముట్టడి విజయవంతం అయింది. పెండింగులో ఉన్న ఆర్థిక బిల్లులను విడుదల చేయకుండా ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటాలకు పిలుపునిచ్చిన ఉద్యోగులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని టిటిఎఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు ఇంజమూరి రఘునందన్ ఒక ప్రకటనలో ఖండించారు. వారిని వెంటనే పోలీస్ స్టేషన్ ల నుండి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం పెండింగులో ఉన్న బకాయిల బిల్లులను, ఉద్యోగులు పెన్షనర్లకు బకాయి పడిన 6 డీఏలను వెంటనే విడుదల చేయాలని వారు కోరారు.

## ఖైరతాబాద్ డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ ను కలిసిన కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్..

**- డివిజన్ లోని సమస్యలను పరిష్కరించాలని వినతి..**

**హైదరాబాద్ వెలుతురు జనవరి 05:**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిమాయత్ నగర్ డివిజన్ సర్కిల్ (16) తో పాటు మొత్తం 300 డివిజన్లుగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిని విస్తరించిన నేపథ్యంలో హిమాయత్ నగర్ డివిజన్ సికింద్రాబాద్ సర్కిల్ నుంచి ఖైరతాబాద్ జోన్ కి మారిన సందర్భంగా ఖైరతాబాద్ జోన్ లో ఉన్న డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ ని కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి, పలు సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా హిమాయత్ నగర్ డివిజన్ ఖైరతాబాద్ లో కలిసినప్పటి నుంచి పనులన్నీ ఆగిపోయి ఉండడం వల్ల ఇబ్బందిగా ఉందని ,ఏఈలు డీఈలు రిలీవై వెళ్లిపోయినందున , వర్కులు ఆగిపోయన్నారు. సెంటర్ స్కూల్ ఏరియాలో ఇటీవల కాలంలో శాసనసభ్యులు దానం నాగేందర్ వచ్చి ఇనాగ్రేషన్ చేసిన వర్కులు కూడా అన్ని ఆగిపోయి ఉన్నాయని, వాటన్నిటిని కూడా మొదలు




పెట్టాలంటే అసిస్టెంట్ ఇంజనీర్, సంబంధిత అధికారులు డివిజన్లో ఒకసారి పర్యవేక్షించాల్సిన అవసరం ఉందన్నారు. తక్షణం ఆగిపోయిన వర్కులన్నిటిని కూడా మొదలుపెట్టడానికి చర్యలు తీసుకోవాలన్నారు. హిమాయత్ నగర్ డివిజన్లోని స్ట్రీట్ నెంబర్ 8 లో సెంట్ ఆంథోనీస్ స్కూల్ , హార్వర్డ్ పబ్లి పబ్లిక్ స్కూల్స్ ఉన్నాయని, ముఖ్యంగా హిమాయత్ నగర్ ఎడ్యుకేషనల్ హబ్గాని స్ట్రీట్ నెంబర్ 8, 9 ని కలుస్తూ ఉన్న రోడ్డు ఏదైతే ఉందో చాలా స్వీట్స్ ఇవన్నీ అశోక్ నగర్ సైడ్ వెళ్లడానికి గాని వై జంక్షన్ వెళ్లడానికి గాని ఉన్న ముఖ్యమైన రోడ్డు కావడం కావడం వలన ప్రజలు చాలా ఇబ్బంది ఎదుర్కొంటున్నారన్నారు. సాధ్యమైనంత తొందరగా ఈ రోడ్లన్నీ పని పూర్తి చేయాల్సిందిగా కొత్త డిప్యూటీ కమిషనర్ ని కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ కోరారు. ఈ విషయాలపై కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ ఈ వర్క్ అన్నిటిని కూడా డి దృష్టికి తీసుకువెళ్లి వాటిని త్వరగా గతిన పూర్తి చేయాల్సిందిగా ఆదేశాలు ఇచ్చారని కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ తెలిపారు. నగరం విస్తరణలో భాగంగా హిమాయత్ నగర్ జోన్ ఖైరతాబాద్ లో కలవడం వల్ల ఏర్పడ్డ ఇబ్బంది వల్ల ప్రజలకు ఏర్పడిన ఈ అసౌకర్యాన్ని సాధ్యమైనంత తొందరగా తీర్చాలని కోరుతూ ప్రజలను కూడా అనుకోకుండా ఏర్పడిన నగర విస్తరణ వల్ల ఏర్పడిన ఈ ఇబ్బందిని అర్థం చేసుకోవాల్సిందిగా కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ లీడర్స్ మన్సూర్ బిన్, సోహెల్ జాబిరి, మహేష్ కుమార్, అక్షత్ జస్వాల్, జే ఆర్ సందీప్, కే శేఖర్, జగదీష్, గడ్డం రాజు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం అత్యవసరం

**- జిల్లా కలెక్టర్ మను చౌదరి**

**- జన విజ్ఞాన వేదిక సైన్స్ క్యాలెండర్ ఆవిష్కరణ**

**మేడ్చల్, జనవరి 5 వెలుతురు:**
విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, తర్కబద్ధమైన ఆలోచనా విధానం పెంపొందించాల్సిన అవసరం ఎంతో ఉందని మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. శాస్త్రీయ దృక్పథం లేని సమాజం ముందుకు సాగదని స్పష్టం చేశారు.మేడ్చల్ కలెక్టరేట్‌లో సోమవారం జిల్లా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రూపొందించిన సైన్స్ క్యాలెండర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంధ విశ్వాసాలు, మూఢనమ్మకాలను తొలగించాలంటే విజ్ఞానంపై అవగాహన పెరగాల్సిందేనన్నారు. విజ్ఞానం పుస్తకాలకే పరిమితం కాకుండా ప్రజల రోజువారీ జీవితంలో భాగం కావాలని సూచించారు.ముఖ్యంగా విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వం,



తర్కబద్ధమైన ఆలోచన అలవడితేనే సమాజంలో సానుకూల మార్పు సాధ్యమవుతుందని పేర్కొన్నారు. సైన్స్ క్యాలెండర్‌లోని అంశాలు చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరికీ విజ్ఞాన సందేశం అందించేలా ఉన్నాయని తెలిపారు.ఇలాంటి కార్యక్రమాలు సమాజాన్ని చైతన్యవంతం చేస్తాయని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. ప్రజల్లో శాస్త్రీయ చైతన్యం కోసం జన విజ్ఞాన వేదిక చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని ప్రశంసించారు.ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ ప్రజల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అంధ విశ్వాసాలు, మూఢనమ్మకాలపై పోరాటానికి విజ్ఞానమే ఆయుధమని పేర్కొన్నారు. సైన్స్ క్యాలెండర్‌ను కేవలం తేదీల కోసం కాకుండా ప్రతి రోజు ఒక విజ్ఞాన ఆలోచన, ఒక తర్కబద్ధమైన సందేశం ప్రజలకు చేరాలనే ఉద్దేశంతో రూపొందించామని వివరించారు.పిల్లలు ప్రశ్నించాలి, ఆలోచించాలి. ప్రశ్నించని సమాజం అభివృద్ధి చెందదని తెలిపారు. అందుకే విద్యార్థులు, యువతను కేంద్రంగా చేసుకుని కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక చెకుముకి ఎడిటర్ ఆనంద్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. శ్రీనివాస్, మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తోట శ్రీనివాస్, ఎస్.కె. బురాన్, సీనియర్ నాయకులు మల్లయ్య చారి, శంకర్, సి.హెచ్. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్మెంట్ అయినా ఎక్సైజ్ శాఖ హెడ్ కానిస్టేబుల్ మెగావత్ బిక్కునాయక్ ను సన్మానించిన పటేల్ చెరువు తండాగ్రామ సర్పంచ్ మెగావత్ రాజ్యలక్ష్మి లక్ష్మణ్ నాయక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు

**ఇబ్రహీంపట్నం వెలుతురు జనవరి 5:**
ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ లోనిఎన్ ఆర్ ఫంక్షన్ హాలో జరిగిన మంచాల మండలం పటేల్ చెరువుతండకు చెందిన ఎక్సైజ్ శాఖ హెడ్ కానిస్టేబుల్ మెగావత్ బిక్కునాయక్ రిటైర్మెంట్ సన్మాన కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా మెగావత్ బిక్కునాయక్ ను పటేల్ చెరువుతండా సర్పంచ్ మెగావత్ రాజ్యలక్ష్మిలక్ష్మణ్ నాయక్ పటేల్ చెరువుతండా ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పటేల్ చెరువుతండా ప్రజలు పెద్ద ఎత్తున సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు రిటైర్మెంట్ సన్మాన కార్యక్రమానికి విచ్చేసిన పటేల్ చెరువు తండా ప్రజలకు ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులకు బిక్కునాయక్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు



## మంచాలలో మెడ్ ప్లస్ మెడికల్ స్టోర్ ప్రారంభోత్సవం

### ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంచాల గ్రామపంచాయతీ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు




**మంచాల వెలుతురు జనవరి 5:**
మంచాల మండలం మంచాల గ్రామంలో మెడ్ ప్లస్ మెడికల్ స్టోర్ ప్రారంభోత్సవం ఈ సందర్భంగా మెడ్ ప్లస్ మెడికల్ స్టోర్ యజమాని మాట్లాడుతూ అన్ని రకాల మెడి సిన్స్ పై డిస్కౌంట్ ఉంటుంది అన్నారు అన్ని రకాల మెడిసిన్స్ మా మెడి కల్ స్టోర్లో లభిస్తాయి అన్నారు మెడ్ ప్లస్ మెడికల్ స్టోర్ ప్రారంభోత్సవంలోపాల్గొన్న గ్రామపంచాయతీ వార్డు సభ్యులు గ్యార జంగయ్య మల్గా శ్రీశైలం పుడుతల సాలయ్య ఎరుకొండ మహేష్ అశ్వాల మాధవి బాలరాజు గ్రామ పెద్దలు గ్యార జగన్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు

## తిరుమల తిరుపతి దేవస్థానంలో వెంకటేశ్వరస్వామి దర్శనం చేసుకున్న మంచాల కాంగ్రెస్ నాయకులు

**- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మంత్రి కావాలని తిరుపతి దేవస్థానంలో పూజలు చేసిన మంచాల మండలం ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు ఎడ్మ నరేందర్ రెడ్డి**



**మంచాల వెలుతురు జనవరి 5:**
మంచాల మండలం మంచాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీనాయకులు మంచాల మండలం ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు ఎడ్మ నరేందర్ రెడ్డి తో కలిసి తిరుమల తిరుపతి దేవస్థానంలో వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు అనంతరం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మంత్రి కావాలని ప్రత్యేక పూజలు చేసి వెంకటేశ్వర స్వామిని మొక్కుకున్నారు ఈ సందర్భంగా ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు ఎడ్మ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ మల్ రెడ్డి రంగారెడ్డి తెలంగాణ రా ష్ట్ర మంత్రి అయితే ఇబ్రహీంపట్నంని యోజకవర్గం పూర్తి స్థాయిలో అభి వృ ద్ధి చేయడమే కాకుండా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మంచి కంపెనీలు ఏర్పాటు చేయించి నిరుద్యోగ యువత కు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాడుఅనిఅన్నారు ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఇప్పటికే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి ఎమ్మెల్యేగా మంచి పేరు పొందుతున్న ఒక డైనమిక్ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి వెంటనే కాంగ్రెస్ పార్టీ అధి ష్టానం స్పందించి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ప్రజలకు చేస్తున్న సేవను గుర్తించి మంత్రి పదవి ఇవ్వాలని అధిష్టానాన్ని కోరుతున్నామన్నారు కార్యక్రమంలో మంచాల కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు రావుల శ్రీనివాస్ మంచాల గ్రామ సర్పంచ్ మానస వినయ్ ఉపసర్పంచ్ పందుల లింగంగౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నారెడ్డి హరి కిషన్ రెడ్డి పాల్గొన్నారు.

## ఆరుట్ల గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన గ్రామ సర్పంచ్ మానిపాటి శోభా కుమార్, ఉప సర్పంచ్ నూకం రాజు ముదిరాజ్

**- ఎస్సీ సబ్ ప్లాన్ కింద మంజూరైన 15 లక్షల నిధులతో ఎస్సీ వాడలో సీసీ రోడ్డు ప్రారంభోత్సవం**

**- ఆరుట్ల గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తాను గ్రామ సర్పంచ్ మానిపాటి శోభ కుమార్**



**మంచాల వెలుతురు జనవరి 05:**
మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన గ్రామ సర్పంచ్ మానిపాటి శోభా కుమార్ ఉప సర్పంచ్ నూకం రాజు ముదిరాజ్ ఇబ్రహీంపట్నం ఎ మ్మెల్యేమల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో ఎస్సీ సబ్ ప్లాన్ కింద మం జూరైన 15 లక్షల నిధులతో ఎస్సీ వాడలో సీసీ రోడ్డు ప్రారంభోత్సవం చేసిన ఆరుట్ల గ్రామ సర్పంచ్ మాని పాట్టి శోభ కుమార్ ఉప సర్పంచ్ నూకం రాజు ముదిరాజ్ వార్డు స సభ్యులు సందర్భంగా గ్రామ సర్పంచ్ మాని పాటి శోభ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి సమస్య ఉన్న ఎక్కడ అభివృద్ధి పనులు అవ సరం ఉన్న అధికారుల దృష్టికి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తాను అని అన్నారు ఈ కార్యక్రమంలో మంచాల వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డిమంచాల పంచాయతీరాజ్ శాఖ ఏఈ మల్లారెడ్డి గ్రామపంచాయతీ కార్యదర్శి చిలుకల వెంకటేష్ మాజీ ఎంపీటీసీ చీరాలరమేష్ మాజీ సహకార బ్యాంక్ చైర్మన్ మొద్దు సికిందర్ రెడ్డి.మాజీ సర్పంచ్ అనంగాల్లయాదయ్య మాజీ ఉపసర్పంచ్ పాండాల జంగయ్యగౌడ్ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖఅధ్యక్షుడు రావులభాష ఇందిర మ్మ కమిటీసభ్యులు కంబాలపల్లి బుగ్గరాములు చెరుకు నరసింహగౌడ్ మారబౌరమ్మ లక్ష్మణ్.బుట్టి కృష్ణ ముదిరాజ్ కోరే బాబు గ్రామపంచాయతీ వార్డు సభ్యులు పంది శేఖర్ కొండిగారి శ్రావణ్ అనంగల్ల జగన్నాథం మంకు మమత వినోద్ మంద మాధవి మోహన్ రెడ్డి పున్నం రాము మాదుగుల బాలమని కృష్ణగౌడ్ మొగ్రి పద్మ ఐలయ్య మహమ్మద్ ఇమ్రాన్ లాలగారి మన్నెమ్మ సాతిరి సత్యం గ్రామపెద్దలు వివిధ పార్టీలనాయకులు తదితరులు పాల్గొన్నారు

## కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన వారికే టికెట్ కేటాయించాలి



**రంగారెడ్డి జిల్లా వెలుతురు జనవరి 05:**
రాజేంద్రనగర్ వెలుతురు రాజేంద్రనగర్ శేర్లింగంపల్లి మహేశ్వరం ఎల్బీనగర్ నియోజకవర్గాలను హైదరాబాద్ జిల్లాలో కలపవద్దని రంగారెడ్డి జిల్లాలో ఉండే విధంగా చూడాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండకల ప్రభాకర్ రెడ్డి విలేకరుల సమావేశంలో తెలిపారు ఈ సందర్భంగా కొండకర్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో రంగారెడ్డి జిల్లాకు ప్రత్యేక స్థానం ఉండేదని వెంటనే రంగారెడ్డి జిల్లాకు డిసిసి అధ్యక్ష పదవిని ప్రకటించాలని శాశ్వతంగా జిల్లా మంత్రిని నియమించాలని కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ వెంట ఉన్న నాయకులకే టికెట్లు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానంను కోరారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 18 గంటలు పని చేస్తానురు అని రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ పథకాలను ప్రజలకు అందే విధంగా చూడాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముఖ్యమంత్రిని విమర్శిస్తే ఉర్కనేది లేదని అన్నారు ఈ ఈ సమావేశం లో మహమ్మద్ ఖలేదు ఏం భాస్కర్ గౌడ్ నయముద్దీన్ తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ ఎన్నికల్లో జహీరాబాద్‌లో బీజేపీ విజయం ఖాయం

**- మున్సిపాలిటీలో అధికార లక్ష్యంగా బీజేపీ కార్యాచరణ...**

**- ఎమ్మెల్సీ అంజి రెడ్డి నేతృత్వంలో జహీరాబాద్‌లో కీలక సమావేశం..**

**జహీరాబాద్ వెలుతురు జనవరి 05 :**



కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు, అభివృద్ధిలో విఫలమైన పాలనను ప్రజల ముందుకు తీసుకెళ్లి, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో జహీరాబాద్ మున్సిపాలిటీలో బీజేపీ అధికారాన్ని సాధించడమే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జహీరాబాద్ పట్టణంలోని స్వస్తిక్ హోటల్‌లో భారీ స్థాయిలో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ అంజి రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పాలన అబద్ధాలపై ఆధారపడి ఉందని, ప్రజలకు కావాల్సింది మాటలు కాదు నిజమైన అభివృద్ధి పాలన అని స్పష్టం చేశారు. ప్రజలకు మోసపూరిత హామీలు కాదు, పారదర్శక పాలన కావాలి. జహీరాబాద్ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం. ఇక్కడ బీజేపీ విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరని ధీమా వ్యక్తం చేశారు. జిల్లా అధ్యక్షులు గోదావరి అంజి రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పాలనలో మున్సిపాలిటీలో మౌలిక వసతులు పూర్తిగా నిర్లక్ష్యం చెంది, ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పారిశు ధ్య సమస్యలు పేరుకుపోయాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో గొల్ల భాస్కర్, నౌబడ జగన్నాథ్, శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షులు రమేష్ రెడ్డి బసంతాపూర్, పూల సంతోష్ తదితర నాయకులు మాట్లాడుతూ, ప్రతి వార్డులో బీజేపీ బలమైన అభ్యర్థులను బరిలోకి దింపి, కార్యకర్తల సమిష్టి శక్తితో ప్రజల ఆశీర్వాదాలు పొంది ఘన విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ కార్యకర్తలు ఇంటింటి ప్రచారం ద్వారా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించి, అభివృద్ధి ఎజెండాతో ప్రజల మద్దతు సంపాదించాల్సిన అవసరం ఉందని సమావేశంలో నిర్ణయించారు. జహీరాబాద్‌లో మార్పు తప్పనిసరి అని, ఆ మార్పుకు బీజేపీనే ప్రత్యామ్నాయమని సమావేశం స్పష్టం చేసింది.

## కొత్త సర్పంచ్‌లతో నేడు కెటిఆర్ ఆత్మీయ సమ్మేళనం

**- దమ్ముంటే జడ్పీ ఎన్నికలు పెట్టాలని దయాకర్రావు డిమాండ్**

**జనగామ,జనవరి5( వెలుతురు):**
దమ్ముంటే జిల్లా పరిషత్ ఎన్నికలు పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సవాలు విసిరారు. అప్పుడే కేసీఆర్ పాలన బాగుందో, రేవంత్ పాలన బాగుందో తేలిపోతుందని స్పష్టం చేశారు. జనగామలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో పెంబర్తి నుంచి జనగామ చౌరస్తా మీదుగా సూర్యాపేట రోడ్డులోని భ్రమరాంబ కన్వెన్షన్ వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తారు. అనంతరం కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లతో కేటీఆర్ ఆత్మీయ సమావేశం కానున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఏర్పాట్లను సోమవారం నాడు ఎర్రబెల్లి దయాకర్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో 50 శాతానికిపైగా సర్పంచ్‌లను గెలుచుకున్నామని గుర్తుచేశారు. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీల డైవర్షన్ కోసమే కేసీఆర్, హరీశ్‌రావుపై విమర్శలు చేస్తున్నారని ఎర్రబెల్లి దయాకర్‌రావు మండిపడ్డారు.

## కన్నతండ్రిని కన్నీరు పెట్టిస్తున్న కవిత

**- కవితను ఎవరో వెనక నుంచి నడిపిస్తున్నారు**

**- ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత ఘాటు విమర్శలు**



**హైదరాబాద్,జనవరి5( వెలుతురు):**
బీఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్సీ కవిత వ్యవహారం ఇప్పుడు తీవ్ర రాజకీయ దుమారం రేపుతోంది. కవిత ఇటీవల చేసిన వ్యాఖ్యలపై ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత ఘాటుగా స్పందించారు. కవిత మాటలు బీఆర్ఎస్ పార్టీకి పెను ఇబ్బందిగా మారాయని, ఆమె ఎవరో వెనుక ఉండి ఆడిస్తుంటే కీలుబొమ్మగా మారి ఇలా మాట్లాడుతున్నారని ఆరోపించారు. ముఖ్యంగా కేసీఆర్ ని కంటతడి పెట్టిస్తూ, ఆయనను మానసిక క్షోభకు గురి చేస్తున్న వైనాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని సునీత స్పష్టం చేశారు. పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు ఎమ్మెల్యేలందరూ అసెంబ్లీని బహిష్కరిస్తే, కవిత మాత్రం భిన్నంగా వ్యవహరించడం వెనుక ఉన్న మతలబు ఏమిటని ఆమె నిలదీశారు. కవిత తన ఎమ్మెల్సీ పదవికి చేసిన రాజీనామా కేవలం ఒక నాటకమని, ఆమె మనస్ఫూర్తిగా ఆ పని చేయలేదని సునీత ఎద్దేవా చేశారు. ఒకవేళ నిజంగానే పదవి అవసరం లేదనుకుంటే కౌన్సిల్ సమావేశాలకు ఎందుకు హాజరయ్యారని ప్రశ్నించారు. అసలు పార్టీలో స్వేచ్ఛ లేకపోతే కవిత ఇన్ని పదవులు ఎలా పొందగలిగారని, ఓడిపోయి నప్పటికీ కేసీఆర్ ఆమెకు ఎమ్మెల్సీగా గౌరవప్రదమైన అవకాశం కల్పించిన విషయాన్ని మర్చిపోకూడదని హితవు పలికారు. పార్టీలో కవితకు ఉన్నంత చనువు మరెవరికీ లేదని, అలాంటిది ఇప్పుడు పార్టీని డ్యామేజ్ చేసేలా మాట్లాడటం కూర్చున్న కొమ్మను నరుక్కున్న చందంగా ఉందని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర సమితిని బీఆర్ఎస్ పార్టీగా మార్చడం ఇష్టం లేదంటున్న కవిత, మరి తన సొంత సంస్థ అయిన తెలంగాణ జాగృతిని 'భారత జాగృతి'గా ఎలా మార్చారని సునీత నిలదీశారు. ఇది ఆమె ద్వంద్వ వైఖరికి నిదర్శనమని, కంకణం కట్టుకుని మరీ బీఆర్ఎస్ పార్టీని ఆగం చేయాలని కవిత చూస్తున్నారని ఆరోపించారు. లిక్కర్ కేసులో కవిత ఇరుక్కున్నప్పుడు హరీష్ రావు , కేటీఆర్ వారానికి నాలుగు సార్లు ఢిల్లీకి తిరిగి ఆమె కోసం ఎంతో శ్రమించారని, కానీ ఇప్పుడు ఆమె మాత్రం పార్టీకి వెన్నుపోటు పొడిచేలా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలకు కనీస సమయం ఇవ్వని ప్రభుత్వం, కవితకు మాత్రం అంత సమయం ఎలా కేటాయించిందో చూస్తుంటే ఆమెను ఎవరు నడిపిస్తున్నారో స్పష్టంగా అర్థమవుతోందని, ఇకపై ఆమె ఆటలు సాగవని గొంగిడి సునీత హెచ్చరించారు.

# మహిళా సాధికారితకు పెద్దపీట

- మహిళల ఆర్థిక స్వావలంబన కోసం కృషి
- ఉచిత బస్సుతో మహిళలకు దక్కిన భరోసా
- ప్రతి మహిళను సభ్యురాలుగా చేర్చాలన్నదే లక్ష్యం
- ఇందిరమ్మ క్యాంటీన్ల కోసం వడ్డీలేని రుణాలు
- అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో సీతక్క సమాధానం



**హైదరాబాద్,జనవరి5 వెలుతురు:**
మహిళా సాధికారతకు సంక్షేమానికి తమ ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించామని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబన కోసం కృషి చేస్తున్నామన్నారు. మహిళా సాధికారత, సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మహిళల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ కీలక నిర్ణయాలు తీసుకుంటున్నామని తెలిపారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు నాలుగవ రోజు ప్రారంభమయ్యాయి. సభ మొదలైన వెంటనే స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రశ్నోత్తరాలను చేపట్టారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటుపై సభ్యులు ప్రశ్న లేవనెత్తగా.. మంత్రి సీతక్క సమాధానం ఇచ్చారు. ప్రతి మహిళ ఎస్‌జీహెచ్ సభ్యురాలుగా ఉండాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని వెల్లడించారు. 15 సంవత్సరాలు దాటిన బాలికల నుంచి పండు ముదుసలి వరకు మహిళా సంఘం సభ్యులుగా చేర్చుతున్నామని తెలిపారు. కిశోర బాలికలు, వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక మహిళా స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 250 ఇందిరమ్మ క్యాంటీన్లు ఏర్పాటు చేశామని తెలంగాణ మంత్రి సీతక్క తెలిపారు. క్యాంటీన్ల నిర్వహణ, పెట్టుబడి కోసం స్వయం సహాయక సంఘాల సభ్యులకు వడ్డీలేని రుణాలు ఇస్తున్నట్లు చెప్పారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు 10 రోజులపాటు హైదరాబాద్‌లో శిక్షణ ఇచ్చామన్నారు. పట్టణ ప్రాంతాల్లో 130 క్యాంటీన్లు చేసినట్లు వివరించారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయాలనేది సీఎం రేవంత్‌రెడ్డి సంకల్పమని చెప్పారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అమలు చేశామని మంత్రి సీతక్క గుర్తు చేశారు. ఇది మహిళలకు భద్రతతో పాటు ఆర్థికంగా ఉపశమనాన్ని కలిగించే కీలక నిర్ణయమని పేర్కొన్నారు. మహిళల రోజువారీ జీవనాన్ని సులభతరం చేయడమే లక్ష్యంగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని మంత్రి సీతక్క చెప్పారు. మహిళలు స్వయం ఉపాధి సాధించేందుకు అవసరమైన అవకాశాలు, వనరులు కల్పిస్తూ వారి ఆర్థిక బలాన్ని పెంచడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని వివరించారు. 15 సంవత్సరాలు దాటిన బాలికల నుంచి వృద్ధ మహిళల వరకు అందరినీ మహిళా సంఘాల్లో సభ్యులుగా చేర్చుతున్నామని తెలిపారు. ఈ విధంగా మహిళలందరినీ ఒక వ్యవస్థలోకి తీసుకువచ్చి అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యమన్నారు. అదేవిధంగా కిశోర బాలికలు, వృద్ధులు, దివ్యాంగ మహిళల కోసం ప్రత్యేక మహిళా స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. వీరి అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించి.. వారికి ఆర్థిక, సామాజిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. అయితే సోమవారం కూడా బీఆర్ఎస్ సభకు దూరంగా ఉండాలని నిర్ణయించింది. శాసనసభ, శాసనమండలి సమావేశాలకు హాజరుకావొద్దని బీఆర్ఎస్ నిర్ణయం తీసుకుంది. సభలో ప్రతిపక్షానికి మాట్లాడే అవకాశం ఇవ్వటంలేదని.. అందుకు నిరసనగా బీఆర్ఎస్ అసెంబ్లీని బహిష్కరించిన విషయం తెలిసిందే.

## అమెరికాలో హైదరాబాద్ యువతి గోడిశాల నిఖిత హత్య కేసు

**- చెన్నైలో అర్జున్ శర్మను అరెస్ట్ చేసిన పోలీసులు**

**హైదరాబాద్,జనవరి5( వెలుతురు):**
అమెరికాలో హైదరాబాద్ యువతి గోడిశాల నిఖిత హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో అనుమానితుడిగా ఉన్న ఆమె మాజీ బాయ్‌ఫ్రెండ్ అర్జున్ శర్మను ఇంటర్‌పోల్ పోలీసులు సోమవారం అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటికే అతడిపై అమెరికా పోలీసులు అరెస్టు వారెంట్ జారీ చేసిన సంగతి తెలిసిందే.ఈ క్రమంలో నిఘా అధికారుల నుంచి అందిన కచ్చితమైన సమాచారంతో ఇంటర్‌పోల్ పోలీసులు తమిళనాడులో అనుమానితుడిని అరెస్ట్ చేశారు. అతడిని అమెరికాకు అప్పగించేందుకు అధికారిక ప్రక్రియ ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది.

నిఖిత మృతి వార్త తెలియగానే ఆమె తండ్రి ఆనంద్ కన్నీరుమున్నీరయ్యారు. తన కుమార్తె మృతదేహాన్ని స్వదేశానికి తీసుకొచ్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సాయం చేయాలని అభ్యర్థించారు. ఇక, మీడియాలో వస్తున్నట్లుగా అనుమానితుడు అర్జున్ శర్మ.. తన కుమార్తె మాజీ బాయ్‌ఫ్రెండ్ కాదని తెలిపారు. అతడు చాలా మంది నుంచి అప్పులు తీసుకున్నట్లు చెప్పారు. 27 ఏళ్ల నిఖిత మేరీల్యాండ్‌లో అనుమానాస్పద రీతిలో మృతిచెందిన సంగతి తెలిసిందే.

డిసెంబరు 31 నుంచి కన్పించకుండా పోయిన ఆమె మృతదేహాన్ని జనవరి 3న అర్జున్ శర్మ అపార్ట్‌మెంట్‌లో గుర్తించారు. ఆమె శరీరంపై కత్తిపోట్లు ఉన్నట్లు అమెరికా పోలీసులు తెలిపారు. అర్జున్ శర్మనే ఆమెను హత్య చేసి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. అయితే, నిఖిత అదృశ్యంపై జనవరి 2న అర్జున్ స్వయంగా పోలీసులకు ఫిర్యాదు చేయడం గమనార్హం. అదే రోజున అతడు భారత్‌కు తిరిగి వచ్చినట్లు అమెరికా పోలీసులు గుర్తించారు. అతడిపై అరెస్ట్ వారెంట్ జారీ చేశారు. అర్జున్ శర్మ ఆచూకీ కోసం యూఎస్ ఫెడరల్ ఏజెన్సీలు భారత అధికారులతో సంప్రదింపులు జరిపాయి.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

**- ట్రినిటీ ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్ మీట్ లో ఎమ్మెల్యే సత్యనారాయణ రావు..**

**జయశంకర్ భూపాలపల్లి, జనవరి5( వెలుతురు):**
విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని.. చదువు మనకు జ్ఞానం ఇస్తే, క్రీడలు మనకు శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక సెయింట్ పీటర్స్ హైస్కూల్ ప్రాంగాణంలో జరిగిన ట్రినిటీ ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమంలో సోమవారం ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నేటి పోటీ ప్రపంచంలో కేవలం పుస్తక జ్ఞానం సరిపోదని, ఆరోగ్యకరమైన శరీరం,సానుకూల దృక్పథం ఉంటేనే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. క్రీడలు మనలో టీమ్ స్పిరిట్‌ను పెంచుతాయని,ఓటమిని ధైర్యంగా స్వీకరించే శక్తిని ఇస్తాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం విద్యతో పాటు క్రీడల అభివృద్ధికి అనేక చర్యలు చేపడుతోందన్నారు. పాఠశాలు, కళాశాలల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తూ, ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహిస్తోందని, ఇట్టి అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కూడా పిల్లలను అన్ని రంగాల్లో ప్రోత్సహించాన్నారు.చదువులో ప్రతిభ చూపడమే కాదు, క్రీడల్లోనూ ముందుండేలా మార్గనిర్దేశనం చేయాలన్నారు.విద్యతో విజ్ఞానం, క్రీడలతో శక్తి.. ఈ రెండింటిని సమన్వయం చేసుకుంటే మీరు జీవితంలో తప్పకుండా విజయవంతులు అవుతారన్నారు. భూపాలపల్లి జిల్లా నుంచే దేశానికి గర్వకారణమైన విద్యార్థులు, క్రీడాకారులు ఎదగాలని ఎమ్మెల్యే ఆకాక్షించారు.

# ఉపాధి కోర్సులపై అవగాహన సదస్సు

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి జనవరి5( వెలుతురు):**
జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు 100% జాబ్ గ్యారెంటీతో అందించే వివిధ ఉపాధి కోర్సుల గురించి ఈ నెల 7న సమీకృత జిల్లా కలెక్టరేట్లో అవగాహన సదస్సు నిర్వహించ నున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం తెలిపారు. నిరుద్యోగ యువతీ, యువకులకు ఉచితంగా నైపుణ్య శిక్షణతో పాటు 100% జాబ్ గ్యారంటీతో ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో జిల్లా యంత్రాంగం, ఎల్.ఎస్.సి, రెడింగటన్ ఆధ్వర్యంలో స్కిల్ ఇండియా సర్టిఫికేషన్ తో ఉపాధి కోర్సులు అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. 10వ తరగతి, ఇంటర్ పాసైన అభ్యర్థులకు రియల్ టైం ఫోర్క్ లిఫ్ట్ ఆపరేటర్ 38 రోజుల వ్యవధి గల కోర్సు, ఇంటర్ ఉత్తీర్ణతతో ఫోర్ వీలర్ డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న అభ్యర్థులకు 53 రోజుల విభక్తి గల సప్లై అసోసియేట్ కోర్సు ఉచితంగా అందించడం జరుగుతుందని, కోర్స్ తో పాటు ఉచిత భోజన వసతి సౌకర్యం, పరిశ్రమల పరిశీలన, స్కిల్ ఇండియా సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అభ్యర్థులు 19 నుంచి 28 ఏళ్ల వయసు గల నిరుద్యోగ యువతీ, యువకులు వార్షిక ఆదాయం మూడు లక్షల లోపు ఉన్న వారందరూ ఉచిత శిక్షణ కోర్సుకు హాజరు కావచ్చని, ఈ కోర్సుల పట్ల అవగాహన కార్యక్రమం ఈ నెల 7న సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహిస్తున్నామని, జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకు లు సద్వినియోగం చేసుకోవాల ని కలెక్టర్ పేర్కొన్నారు.

# నకిలీ ఓటర్లను తొలగించాలని కలెక్టర్‌ను కోరిన మాజీ ఎమ్మెల్యే గండ్ర..

**.జయశంకర్ భూపాలపల్లి జనవరి5( వెలుతురు):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని భూపాలపల్లి మున్సిపాలిటీలో ఇటీవల విడుదల చేసిన ఓటర్ లిస్ట్ జాబితాలో ఉన్న నకిలీ ఓటర్లను వెంటనే తొలగించాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి గ్రీవెన్స్ సెల్‌లో జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రజాస్వామ్య వ్యవస్థలో స్వచ్ఛమైన ఎన్నికలు జరగాలంటే ఓటర్ల జాబితా పారదర్శకంగా, తప్పులు లేకుండా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. నకిలీ ఓట్ల వల్ల ప్రజల నిజమైన హక్కులు దెబ్బతింటాయని, అందుకే సమగ్ర విచారణ చేసి అర్హతలేని ఓటర్లను తొలగించాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా అర్హులైన ఒక్క ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎన్నికల అధికారులు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

# గ్రేటర్ వైశ్య బిజినెస్ లీడర్స్ ఆదర్శవంతంగా నిలవాలి

**అల్వాల్: జనవరి5( వెలుతురు):**
గ్రేటర్ వైశ్య బిజినెస్ లీడర్స్ (జివిబిఎల్) ఆధ్వర్యంలో మంత్రా (మంత్ర) చాప్టర్ను ఆదివారం ఆల్వాల్ లో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జి వి బి ఎల్ వ్యవస్థాపకులు ఉ సీఈఓ రాజశేఖర్ మాంచి ము ఖ్య అతిథిగా హాజరయ్యారు. టైటన్ కౌన్సిల్ అధ్యక్షులు జిల్లా ప్రసాద్వాటు కౌన్సిల్ సభ్యులు రవి కొండూరి, తరుణ్ చింత, పెద్ది నవీన్ పాల్గొని ప్రసంగించారు. లాంచ్ అంబాసి డర్ లింగ కృష్ణ మూర్తి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మంత్రా చాప్టర్ చైర్మన్ శివ ప్రసాద్ ఇల్లెందుల మాట్లాడుతూ క్రమశిక్ష ణతో కూడిన వ్యాపార నెట్వర్కింగ్ ద్వారా సభ్యుల వ్యాపార వృద్ధే లక్ష్యమని తెలిపారు. ఇతర చాప్టర్ హెట్లు, సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు

# వెనెజువెలాపై అమెరికా బలప్రయోగం

**- తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన చైనా**

**బీజింగ్, జనవరి5( వెలుతురు):**



వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్యను అమెరికా నిర్బంధించడంపై చైనా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటి ఏకపక్ష వేధింపులు ఈ మధ్యకాలంలో ఎక్కువయ్యాయని అగ్రరాజ్యంపై మండిపడింది. ప్రపంచ పోలీస్ లేదా అంతర్జాతీయ న్యాయమూర్తిగా వ్యవహరించేందుకు ఏ దేశానికీ అధికారం లేదని పేర్కొంది. ప్రస్తుతం అంతర్జాతీయంగా పరిస్థితులు అస్థిరంగా ఉన్నాయి. వెనెజువెలా పరిణామాలపై అంతర్జాతీయ సమాజం దృష్టిసారించింది. బల ప్రయోగాన్ని చైనా ఎప్పుడూ వ్యతిరేకిస్తుంది. ఓ దేశం తమ ఇష్టాలను ఇంకో దేశంపై బలవంతంగా రుద్దకూడదు. ఏ దేశమైనా ప్రపంచ పోలీసు పాత్రను పోషించలేదు. అంతర్జాతీయ న్యాయమూర్తినంటూ తమను తాము సమర్థించుకోడం సరికాదు. అంతర్జాతీయ చట్టాలు దేశాల సార్వభౌమత్వాన్ని రక్షించాలి. అన్నిదేశాల సార్వభౌమత్వాన్ని గౌరవించినప్పుడే ప్రపంచ శాంతి సాధ్యమవుతుంది. అని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ వెల్లడించారు. గత రెండు దశాబ్దాలుగా వెనెజువెలాకు అతి పెద్ద చమురు కొనుగోలుదారుగా చైనా ఉంది.

# మన ముఖ్యమంత్రి వీధి రౌడీలా మాట్లాడుతున్నాడు..

**- ప్రతిపక్ష నాయకుడన్న, ప్రజలన్న అంతా అసహ్యం రేవంత్ రెడ్డికి ఎందుకో...?**
**- మెడికల్ అన్ఫిట్ ద్వారా 15000 మంది కుటుంబాల కు ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత కేసీఆర్ ది**
**- 16% లాభాల వాటాను 32% కార్మికులకు ఇచ్చినది కేసీఆర్...**
**- కేసీఆర్ ను ఒప్పించి భూపాలపల్లి సింగరేణి కార్మికుల కొరకు 1000 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను మంజూరు చేసినది నేను...**
**- సింగరేణి దేను పండుగ వాతావరణంలో నిర్వహించలేని నిస్సహాయ స్థితిలో సింగరేణి సంస్థ ఉంది.**
**- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి**




**జయశంకర్ భూపాలపల్లి జనవరి5( వెలుతురు):**
జయశంకర్ భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డు ఎండీ క్వార్టర్స్ నందు పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్ అధ్యక్షతన సోమవారం నిర్వహించిన బస్తీబాట కార్యక్రమంలో పాల్గొన్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి మరియు వరంగల్ జిల్లా జడ్పీ మాజీ ఛైర్పర్సన్ ఉ భూపాలపల్లి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి పాల్గొని మాట్లాడుతూ...సింగరేణి యాజమాన్యం ప్రస్తుతం అత్యంత దౌర్భాగ్యమైన పరిస్థితుల్లో సంస్థను నడుపుతోంది. ఇది నిజంగా ఆందోళన కలిగించే విషయం. మరింత బాధాకరమైన అంశం ఏమిటంటే, ఈ పరిస్థితులను ప్రశ్నించాల్సిన కార్మిక సంఘాలు కూడా పూర్తిగా వైఫల్యం చెందాయి.సింగరేణి అనేది తెలంగాణ ప్రజలకు గర్వకారణమైన సంస్థ. దసరా, రంజాన్ వంటి పండుగలను ప్రజలు ఆనందంగా ఏవిధంగా జరుపుకుంటారో, అదే విధంగా సింగరేణి కార్మికులు జరుపుకునే సింగరేణి డే ను ఈనాడు సంతోషకరమైన వాతావరణంలో జరుపుకోలేని



నిస్సహాయ స్థితిలో ఉంది. ఈ పరిస్థితికి పూర్తిగా యాజమాన్యం మరియు ప్రభుత్వ విధానాలే కారణం.సింగరేణికి నిధులు లేవని చెబుతున్న ప్రభుత్వం, అదే సమయంలో ఫుట్‌బాల్ వంటి క్రీడా కార్యక్రమాలకు సింగరేణి డబ్బులను ఖర్చు చేయడం ఎంతవరకు సమంజసం? సింగరేణి సొమ్ము వాడటం ఎందుకు...? ప్రభుత్వం దివాలా తీసిందా...?సింగరేణిపై నిజంగా ప్రేమ ఉంటే, ఇప్పటికే అనేక మంది పారిశ్రామికవేత్తలపై ఒత్తిడి తెచ్చి, భయపెట్టి, సుమారు 100 కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన పరిస్థితులు ఎందుకు వచ్చాయి అనే ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలి. కాబట్టి మిత్రులారా, సింగరేణి భవిష్యత్తు కోసం, కార్మికుల హక్కుల కోసం ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాల్సిన సమయం ఇది. ఇప్పటికైనా యాజమాన్యం, ప్రభుత్వం తమ వైఖరిని మార్చుకుని సింగరేణిని కాపాడాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ రాష్ట్రంలో రాజకీయ మార్పు ఎప్పుడూ సింగరేణి కార్మికుల నుంచే మొదలైంది. అదే విధంగా రాబోయే రోజుల్లో కూడా మార్పు ఇక్కడి నుంచే మొదలవాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే ప్రజాస్వామ్యంలో ఎన్నికలే ప్రభుత్వానికి బుద్ధి చెప్పే మార్గం. ఇప్పటికే మున్సిపల్ పాలకవర్గాల పదవీకాలం పూర్తై సంవత్సరం గడిచిపోయినా, ఎన్నికలు నిర్వహించకుండా ప్రభుత్వం జాప్యం చేస్తోంది. అవసరం వచ్చినప్పుడు మాత్రమే ఎన్నికలు పెట్టడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం.ఈ పరిస్థితుల్లో సింగరేణి కార్మిక సోదరులు అందరూ ఆలోచన చేయాల్సిన సమయం వచ్చింది.గతంలో ధర్నాలు,రాస్తారోకోలు చేసి నిరసన తెలిపే పరిస్థితులు ఉండేవి.కానీ నేటి పరిస్థితుల్లో ఆ మార్గాలు సరిపోవు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వానికి నిజమైన గుణపాఠం చెప్పాలంటే ఓటు ద్వారానే చెప్పాలి. వచ్చే ఎన్నికల్లో అధికార పక్షానికి చెంపపెట్టు లాంటి తీర్పు రావాల్సిన అవసరం ఉంది. అందుకు బలమైన ప్రతిపక్షంగా ఉన్న భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)కు అనుకూలంగా ప్రజలు తీర్పు ఇవ్వాల్సిన అవసరం ఉందని మేము స్పష్టంగా చెబుతున్నాం.గత పది సంవత్సరాల్లో భూపాలపల్లి పట్టణం ఏ విధంగా అభివృద్ధి చెందిందో ప్రజలందరూ చూశారు. గతంలో తాగునీటి కోసం ప్రజలు ఎంతగా ఇబ్బంది పడ్డారో మనకు గుర్తుంది.గతంలో సింగరేణి అండర్‌గ్రౌండ్ మైన్స్ నుంచి వచ్చే నీటిని కార్మికులకు మాత్రమే అందించే పరిస్థితి ఉండేది. కానీ మిగతా పట్టణ ప్రాంతాల్లో ప్రజలు నీటి కోసం తీవ్రంగా అల్లాడారు. అలాంటి పరిస్థితుల్లో కేసీఆర్ గారి నాయకత్వంలో స్వచ్ఛమైన గోదావరి జలాలను ప్రతి ఇంటికీ అందించి తాగునీటి సమస్యను పూర్తిగా పరిష్కరించిన గొప్ప మనసున్న నాయకుడు కేసీఆర్, ఆయన నాయకత్వాన్ని ప్రజలు ప్రత్యక్షంగా అనుభవించారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జిల్లాల పునర్వ్యవస్థీకరణ ద్వారా భూపాలపల్లి ఒక చిన్న గ్రామపంచాయతీ స్థాయి నుంచి జిల్లా కేంద్రంగా ఎదిగింది. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను ఇక్కడే ప్రజలకు అందుబాటులో ఉంచి ప్రజల అవసరాలను వెంటనే పరిష్కరించే పరిపాలన వ్యవస్థను తీసుకురావడం భారత రాష్ట్ర సమితి, కేసీఆర్ గారి నాయకత్వంలో తీసుకున్న గొప్ప నిర్ణయం.సమైక్య రాష్ట్రంలో హైదరాబాద్‌లో మాత్రమే ఉస్మానియా, గాంధీ వంటి ప్రభుత్వ మెడికల్ కాలేజీలే ఉండేవి. కానీ కేసీఆర్ గారి నాయకత్వం లో భూపాలపల్లి వంటి మారుమూల ప్రాంతంలో కూడా మెడికల్ కాలేజీ వచ్చింది. దీనివల్ల పేద, గ్రామీణ విద్యార్థులకు వైద్య విద్య అందుబాటులోకి రావడం ఒక చారిత్రాత్మక మార్పు.ఈ అభివృద్ధి అంతా ఎవరి పాలనలో జరిగిందో ప్రజలు గుర్తుంచుకోవాలి. రాబోయే ఎన్నికల్లో సరైన నిర్ణయం తీసుకుని, ప్రజల పక్షాన నిలిచే ప్రభుత్వాన్ని తీసుకురావాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మికులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కాపు నేతలకు గాలం

**కాకినాడ, జనవరి5( వెలుతురు):**
ఏపీలో రాజకీయాలు విచిత్రంగా మారుతున్నాయి. వచ్చే ఎన్నికల్లో గెలుపు కోసం ఇప్పటినుంచి పార్టీలు వ్యూహరచన చేస్తున్నాయి. ముఖ్యంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎలాగైనా గెలవాలని భావిస్తోంది. ప్రభుత్వంపై వ్యతిరేకత పెంచి క్యాష్ చేసుకోవాలని చూస్తోంది. సామాజిక వర్గాలను తెరపైకి తెచ్చి మరోసారి విజయం అందుకోవాలని భావిస్తోంది. కానీ అది అంత సులువుగా దక్కేలా లేదు. ఎందుకంటే 2014 నుంచి 2024 వరకు వైసిపి చేపట్టిన ఈ ఫార్ములా ఆ పార్టీకి వర్కౌట్ అయింది. కానీ ఇప్పుడు ఎంత మాత్రం అది సాధ్యమయ్యే అవకాశం లేదు. కుల సమీకరణల ద్వారా రాజకీయం చేస్తామంటే కుదిరే పని కూడా కాదు. ముఖ్యంగా పవన్ కళ్యాణ్ ను దృష్టిలో పెట్టుకొని కాపు సామాజిక వర్గంపై జగన్మోహన్ రెడ్డి ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. గతం మాదిరిగా ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ అనే నినాదం పక్కకు వెళ్లిపోయినట్లు సమాచారం.వాస్తవానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంప్రదాయ ఓటు బ్యాంక్ అనేది రెడ్డి సామాజిక వర్గంతో పాటు ఎస్సీ సామాజిక వర్గాలే ఉండేవి. 2014 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిలబడడానికి కారణం ఆ రెండు సామాజిక వర్గాలు మాత్రమే. రాయలసీమలో రెడ్డి సామాజిక వర్గ ప్రాబల్యం ఉన్న ప్రాంతం కావడంతో అక్కడ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిలబడగలిగింది. ఎస్సీలతో పాటు ఎస్టీ రిజర్వుడు నియోజకవర్గాల్లో



గెలవగలిగింది వైయస్సార్ కాంగ్రెస్. అయితే 2019 ఎన్నికల్లో ఆ రెండు సామాజిక వర్గాలు స్టాండ్ అయ్యాయి. ఆపై మిగతా సామాజిక వర్గాలు సహకరించాయి. దీంతో అంతులేని, అద్భుత విజయం సొంతం చేసుకుంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. కానీ 2024 ఎన్నికలు వచ్చేసరికి బీసీ నామస్మరణ చేశారు జగన్మోహన్ రెడ్డి. ఎలాగూ సంప్రదాయ ఓటు బ్యాంకు ఉంటుందని భావించి అలా చేశారు. కానీ రాజకీయంతో పాటు ఆర్థికంగా ఏమాత్రం సహకారం అందకపోవడంతో రెడ్డి సామాజిక వర్గం మౌనం దాల్చింది. ఎస్సీ సామాజిక వర్గ ఓట్లు చీలిపోయి దారుణ పరాజయం ఎదురైంది.ఇప్పుడు కూడా కుల సమీకరణల ద్వారా రాజకీయాలు చేయాలని చూస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. పవన్ కళ్యాణ్ వెంట కాపు సామాజిక వర్గం ఉందన్న ఆలోచనతో ముద్రగడ పద్మనాభం, చేగొండి హరి రామ జోగయ్య, వంగవీటి మోహన్ రంగా వంటి కుటుంబాలను ఆకర్షించాలని చూస్తున్నారు. ఇప్పటికే ముద్రగడ ఫ్యామిలీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉంది. చేగొండి హరి రామ జోగయ్య వైసీపీకి అనుకూలంగా పావులు కదుపుతున్నారు. వంగవీటి మోహన్ రంగా కుమార్తె ఆశ కిరణ్ ను వైసీపీలోకి రప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే పేరు మోసిన కుటుంబాలు వైసీపీలోకి వస్తే చాలదు. క్షేత్రస్థాయిలో కాపు సామాజిక వర్గంలో ఆశలు చిగురించే ప్రయత్నాలు జరగాలి. వారి సమస్యల పట్ల జగన్మోహన్ రెడ్డి స్పందించాలి. అంతేతప్ప ప్రముఖుల కుటుంబాలను కాపుల్లో చేర్చితే ఎంత మాత్రం వర్కౌట్ కాదు. 2014లో టిడిపి గెలిచిన తర్వాత ముద్రగడ పద్మనాభం కాపు రిజర్వేషన్ ఉద్యమం లేవనెత్తారు. ఆ సమయంలో కాపులు టిడిపి పట్ల ఆగ్రహంతో ఉండేవారు. అలా వారు వైసిపి వైపు వెళ్లారు. కానీ ఆ పోరాటం చేసిన ముద్రగడ పద్మనాభం 2024 ఎన్నికలకు ముందు వైసీపీలో చేరారు. కానీ ఆ పార్టీని నమ్మలేదు కాపులు. ఇప్పుడు కూడా కాపు ప్రముఖులను నమ్ముకుంటే కంటే.. కాపుల కోసం చేసే ప్రయత్నాలతో పాటు ప్రకటనలు, పోరాటాల వారికి ఆకట్టుకునేలా చేస్తాయి. ఇక తేల్చుకోవాల్సింది జగన్మోహన్ రెడ్డి మాత్రమే.

# మళ్లీ మొదటికొచ్చిన హైదరాబాద్ మెట్రో రైల్ టేకోవర్

**హైదరాబాద్ జనవరి5( వెలుతురు):**
రేవంత్ రెడ్డి ప్రభుత్వపు అలసత్వం అధికారుల నిర్లక్ష్యం ఎంత దారుణంగా ఉన్నాయో చెప్పేందుకు ఇదొక తాజా ఉదాహరణ. హైదరాబాద్ మెట్రో రైల్‌ను ఎల్ అండ్ టీ నుండి రూ 15,000 కోట్లకు కొనుగోలు చేస్తామని ఆర్భాటంగా ప్రకటించి నాలుగు నెలలు గడచినా, ఈ వ్యవహారం ఒక అడుగు ముందుకు, రెండు అడుగులు వెనక్కు అన్నచందంగా తయారైంది.తాజాగా ఈ టేకోవర్‌ను దగ్గరుండి జరపడానికి టెండర్ వేసి మరీ ఎంపిక చేసిన ట్రాన్సాక్షన్ అడ్వైజర్ ఐడీబీఐ క్యాపిటల్, సంస్థకు మెట్రో రైల్, లేదా మామూలు రైల్వే టెక్నాలజీని సాంకేతికంగా మదింపు చేసే అనుభవం కానీ సామర్థ్యం కానీ లేవని తెలిసింది. దీంతో తలపట్టుకున్న అధికారులు ఈ అంశాల్లో పూర్వ అనుభవం ఉన్న మరొక కన్సల్టెంట్ కోసం వెతుకులాట మొదలుపెట్టారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూడు నెలల్లో ఎల్‌డటీ టేకోవర్ చేస్తాం అని నాలుగు నెలల క్రితం బీరాలు పలికినా, నిజానికి ఇప్పుడు కొత్త ట్రాన్సాక్షన్ అడ్వైజర్‌ను



ఎన్నిక చేసే ప్రక్రియనే మరో ఆరునెలలు పట్టే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.ఎల్ ఉ టీ సంస్థ ఎన్నో ఒప్పందాలు కుదుర్చుకుందని, అవన్నీ సరిగ్గా అధ్యయనం చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం టేకోవర్ చేస్తే, ఆ తరువాత లీగల్ సమస్యలు తలెత్తే అవకాశం ఉందని మెట్రో ఉన్నతాధికారులు చెబుతున్నారు. మెట్రోను టెకోవర్ చేయడానికి రూ 15,000 కోట్ల డబ్బు కావాలని. అసలే ఆర్థిక పరిస్థితి సరిగ్గాలేని ఈ సమయంలో అంత డబ్బును సమకూర్చుకోవడం కూడా కష్టమేనని ఆర్థికశాఖ అధికారులు అంటున్నారు.ఎల్ ఉ టీ సంస్థకు లీజుకు ఇచ్చిన 200 ఎకరాల భూమి, షాపింగ్ మాల్స్ అన్నీ తెగనమ్మి మెట్రో రైల్‌ను కొందాం అనే ప్లాన్‌లో రేవంత్ ప్రభుత్వం ఉన్నట్టు తెలుస్తోంది. రెండేళ్లుగా రేవంత్ ప్రభుత్వ నిష్క్రియాపరత్వంతో నూతన మెట్రో రైల్ నిర్మాణ ప్రణాళికలు అన్నీ ఆగిపోవడంతో నగర ప్రజలు ట్రాఫిక్ జాంలతో నరకం చవి చూస్తున్నారు.

# తెలంగాణలో ప్రభుత్వ విద్యా వ్యవస్థ చిన్నాభిన్నం

- బీఆర్ఎస్ పాలనలో 6 వేల స్కూల్స్ మూసివేస్తే... కాంగ్రెస్ పాలనలో ఒక్క ఏడాదిలోనే 1500 స్కూల్స్ మూసివేశారు
- ప్రతి విద్యార్థికి 5 లక్షల భరోసా కార్డు ఇస్తామని గాలికొదిలేశారు
- ఫీజు రీయంబర్స్ మెంట్ రాక కాలేజీలు మూతపడుతున్నా స్పందన లేదు
- కాలేజీ యాజమాన్యాలు రాజీ పడుతున్నాయి
- ఫీజు రీయంబర్స్ మెంట్ సహా విద్యా రంగ సమస్యలపై ఉద్యమించండి
- విద్యార్థులను ఇబ్బంది పెడితే వాళ్ల పక్షాన ఉద్యమిస్తా
- దేశంలో నల్లజెండాలు ఎగరేసేది టెర్రరిస్టులు, నక్సలైట్లు మాత్రమే
- నల్లజెండాలను ఎదిరిస్తూ...జాతీయ జెండాకోసం త్యాగాలు చేసేది ఏబీవీపీ, బీజేపీ కార్యకర్తలే
- విద్యా సమస్యలతోపాటు 370 ఆర్టికల్ రద్దు, అయోధ్య రామ మందిరం నిర్మాణం కోసం పోరాడిన చరిత్ర ఏబీవీపీదే
- ఏబీవీపీ 44వ రాష్ట్ర మహాసభల్లో పాల్గొన్న కేంద్ర మంత్రి బండి సంజయ్
- నల్గొండ జిల్లాకు చెందిన భీమనపల్లి శ్రీకాంత్ కు జనమంచి గౌరీశంకర్ జీ యువ పురస్కార్ అందజేత
- ఏబీవీపీ ఐకాన్ జనమంచి గౌరీశంకర్ జీ
- విద్యా సమస్యలపై పోరాటాలు చేసి..ఎంతో మంది విద్యార్థి నాయకులను తయారు చేసిన నేత గౌరీజీ
- అమరుల త్యాగాల స్ఫూర్తితోనే మోదీ సర్కార్ 370 ఆర్టికల్ రద్దు, అయోధ్యలో రామ మందిర నిర్మించింది







హైదరాబాద్ వెలుతురు జనవరి 05:

బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో, కాంగ్రెస్ రెండేళ్ల పాలన ఫలితంగా తెలంగాణలో ప్రభుత్వ విద్యా వ్యవస్థ చిన్నాభిన్నమైందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలనలో 6 వేల స్కూల్స్ మూసివేస్తే... కాంగ్రెస్ పాలనలో వాటిని తెరవకపోగా ఒక్క ఏడాదిలోనే 1500 స్కూల్స్ మూసివేశారని చెప్పారు. ప్రతి విద్యార్థికి 5 లక్షల భరోసా కార్డు ఇస్తామని గాలికొదిలేశారని, ఫీజు రీయంబర్స్ మెంట్ రాక కాలేజీలు మూతపడుతున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజు రీయంబర్స్ మెంట్ కోసం తాము మద్దతిచ్చినా కొన్ని కాలేజీ యాజమాన్యాలు మాత్రం ప్రభుత్వానికి భయపడి రాజీ పడుతున్నాయన్నారు. ఫీజు రీయంబర్స్ మెంట్ విషయంలో విద్యార్థులను ఇబ్బంది పెడితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. రాష్ట్రంలో విద్యా సమస్యలపై ఏబీవీపీ చేస్తున్న ఉద్యమాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. సోమవారం రోజున హైదరాబాద్ శంషాబాద్ లోని ఎస్సాస్సార్ కన్వెన్షన్ లో ఏబీవీపీ 44వ రాష్ట్ర మహాసభలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ హాజరయ్యారు. ఈ సభలకు రాష్ట్ర విద్యార్థి పరిషత్ అధ్యక్షులు హెచ్ సీయూ ప్రొఫెసర్ రావుల క్రిష్ణ, కార్యదర్శి రాంబాబు, కర్నె రామచందర్, గీతాసింగ్, భీమనపల్లి శ్రీకాంత్ హాజరైన ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా పానగల్ కు చెందిన సామాజిక కార్యకర్త, హెచ్ఐవీ బాధితులకు, వారి పిల్లలకు అనేక రకాలుగా సేవలందిస్తున్న భీమనపల్లి శ్రీకాంత్ కు 'జనమంచి గౌరీశంకర్ జీ యువ పురస్కార్ ను' కేంద్ర మంత్రి అందజేశారు. అనంతరం మహాసభలను ఉద్దేశించి బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు...ఏబీవీపీ 44వ రాష్ట్ర మహాసభల సందర్భంగా 'జనమంచి గౌరీశంకర్ జీ' యువ పురస్కార్ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉంది. జనమంచి గౌరీశంకర్ జీ వ్యక్తి. విద్యార్థులకు ఐకాన్. ఇంటిపేరును సార్ధకం చేసుకున్న జనం మనిషి గౌరీజీ. ఏబీవీపీయే ఆయన జీవితం. బాల్యం నుండి చనిపోయేదాకా ఏబీవీపీకే సిద్దాంతాలకే అంకితమైన నాయకుడు. ఎమర్జెన్సీ టైంలో జైలుకు పోయిన గౌరీజీ ఉమ్మడి ఏపీలో విద్యార్థి పరిషత్ ను అంచెలంచెలుగా ఎదిగేలా చేసిన వ్యక్తి గౌరీజీ. విద్యార్థి నాయకులకు శిక్షణ కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చారు. క్యాపిటేషన్ ఫీజులకు వ్యతిరేకంగా, విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం అనేక రూపాల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించారు. 1983లో నక్సల్స్‌కు వ్యతిరేకంగా తొలి ఉద్యమం ప్రారంభించిన ఏబీవీపీ నాయకుడు గౌరీశంకర్ జీ. ఉగ్రవాదంపై కూడా విద్యార్థులను చైతన్యం చేశారు. ఆర్టికల్ 370 రద్దు, అయోధ్యలో రామ మందిర నిర్మాణం కోసం పోరాడారు. ఎంతో మంది విద్యార్థి నాయకులను నక్సల్స్ చంపినా.. వారి శవాలను తన భుజాలపై మోసిన గౌరీజీ... ఒక్కరు చనిపోతే.. వందల మంది ఏబీవీపీ నాయకులను తయారు చేసిన లీడర్ గౌరీజీ.పోస్టర్లు వేసి డేట్ వేసి ఫలానా టైంలో చంపుతామంటూ నక్సల్స్ హెచ్చరించినా సామా జగన్మోహన్ వంటి ఏబీవీపీ నాయకులెవరూ పారిపోలేదు. చంపడానికైనా, చావడానికైనా సిద్ధమని ఎదురొడ్డి నిలిచి ప్రాణత్యాగం చేసిన నాయకులు ఏబీవీపీలో ఉన్నారు. దేశాన్ని సరిహద్దులో జవాన్లు రక్షిస్తే... దేశంలో విద్యార్థి పరిషత్ నాయకులు దేశరక్షణ కోసం నిరంతరం పనిచేస్తున్నారు. నక్సలైట్లు నల్ల జెండా ఎగరేస్తే వారిని ఎదిరిస్తూ జాతీయ జెండా ఎగరేసిన నాయకుడు సామ జగన్మోహన్ రెడ్డి. నక్సలైట్లు బుల్లెట్ల వర్షం కురిపించినా భారతమాతాకీ జై అంటూ... చివరి శ్వాస వదిలిన నాయకుడు సామ జగన్మోహన్ రెడ్డి.ఒకనాడు గ్రామాల్లోకి, మారుమూల ప్రాంతాల్లోకి వెళ్లిన ఏబీవీపీ కార్యకర్త తిరిగి వస్తారో లేదో, నక్సల్స్ తూటాలకు బలైతారేమోనని క్షణక్షణం ఆందోళన పడ్డ క్షణాలు ఇప్పుడు లేవు. బూజుపట్టిన సిద్దాంతం పేరుతో పేదలను, గిరిజనులను, ఏబీవీపీ కార్యకర్తలను చంపుతున్న నక్సల్స్ ను ఏరివేస్తున్న మహానాయకుడు మోదీ. ఆయన నాయకత్వంలో అమిత్ షా ఆధ్వర్యంలో 2026 మార్చి నాటికి 'నక్సల్స్ ముక్త్ భారత్' తథ్యం. భయపడే పరిస్థితే లేదు. నక్సల్స్ కు వ్యతిరేకంగా విద్యార్థి పరిషత్ చేతులకు బుల్లెట్లు ఇచ్చి ఉంటే ఎప్పుడో వారిని అంతం చేసే వారు. కానీ గౌరీజీ ఏనాడూ



విద్యార్థులకు బుల్లెట్ పాఠాలు బోధించలేదు. బ్యాలెట్ ను నమ్మకుని పనిచేయాలని నిరంతరం నూరిపోశారు. అందుకే బ్యాలెట్ నమ్ముకున్నోడు ఉన్నతంగా ఎదిగారు. బుల్లెట్ ను నమ్ముకున్నోళ్లు అంతరించిపోయారు.కాశ్మీర్ లో ఆర్టికల్ 370 ను రద్దు చేయాలని కోరితే... తల్లిదండ్రుల ఎదుటే పిల్లలను కట్టేసి చంపేసిన ఉగ్రవాదుల దుర్మార్గాలను మర్చిపోలేం. దేశం కోసమే పనిచేస్తున్నామని చెప్పే కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు... ఎన్ఎస్ యూఐ, ఎస్ఎఫ్ఐ వంటి విద్యార్థి సంఘాలు ఎందుకు ఆర్టికల్ 370 రద్దు కోసం ఎందుకు పోరాటాలు చేయలేదు? దేశం కోసం ఎందుకు ఉద్యమించలేదో సమాధానం చెప్పాలి. ఏబీవీపీ కార్యకర్తలు, బీజేపీ నాయకులు, జనసంఘ్ నాయకులు మాత్రమే 370 ఆర్టికల్ కోసం పోరాడారు. శ్యామాప్రసాద్ ముఖర్జీ వంటి వారు బలిదానం చేశారు. వారి త్యాగాలు వృధా పోకూడదనే మోదీ ప్రభుత్వం 370 ఆర్టికల్ ను రద్దు చేశారు. పార్లమెంట్ లో ఆర్టికల్ 370 రద్దు సమయంలో తానూ ఉండటంతో తన జన్మ ధన్యమైంది. 370 ఆర్టికల్ రద్దు కోసం పోరాడిన సాధ్వీ ప్రజాసింగ్ ను అనేక చిత్రహింసలు పెట్టారు. ఆమె శరీరంలో పోలీసులు కొట్టని పార్ట్ లేదు. కరెంట్ షాక్ ఇవ్వని పార్ట్ లేదు. 80 శాతం హిందువులున్న భారత్ లో వాళ్లకు నిత్యం కొలిచే రాముడి మందిరాన్ని అయోధ్యలో నిర్మించలేకపోతున్నారని ప్రపంచమంతా హేళన చేశారు. అట్లాగే అయోధ్య రామమందిరంలో కరసేవకుల త్యాగాలు, బలిదానాలు వృధా కావొద్దని రామ మందిరాన్ని నిర్మించిన ఘనత మోదీ ప్రభుత్వానిదే.ఈ దేశంలో ఎలాంటి సమాజం నిర్మాణం కావాలో ఒక్కసారి ఆలోచించాలని కోరుతున్నా. ఒకనాడు ఏబీవీపీ కార్యకర్తలు గోడలపై వాల్ పోస్టర్ రాయాలంటే... కాల్చేసిన బీడీని ఇంకులో ముంచి, పాత బట్టతో జాజులో ముంచి రాసేవాళ్లం. మా అక్క పెళ్లి టైం



ఒకవైపు మాకు ఎగ్జామ్స్ ఇంకోవైపు... ఆ టైంలో కూడా కాలేజీ గోడలపై వాల్ రైటింగ్ రాసిన జాపకాలు గుర్తుకొస్తున్నాయి. ఇప్పుడు టెక్నాలజీ పెరిగింది. నక్సలైట్ల, టెర్రరిస్టుల సమస్య లేదు. కానీ తెలంగాణ రాష్ట్రం విద్యా రంగ సమస్యలతో అల్లాడుతోంది.పదేళ్ల బీఆర్ఎస్, రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో క్లాస్ రూముల్లో చీకటి రాజ్యమేలుతోంది. స్కూళ్లో టీచర్ లేడు. టాయిలెట్లు లేవు. బెంచ్ లు లేవు. అయినా ఈ ప్రభుత్వానికి సిగ్గు కూడా లేదు. ఒక ప్రభుత్వం విఫలమైతే ఒక ఎన్నిక పోతుంది. విద్య విఫలమైతే ఒక తరం పోతుంది! కాంగ్రెస్ రెండేళ్ల పాలనతో రెండు తరాలు నష్టపోయేంతగా విద్యా వ్యవస్థ ఛిన్నాభిన్నమైంది. కానీ దురదృష్టం ఏందంటే... కాంగ్రెస్ ను గెలిపించిన పాపానికి వేలాది టీచర్ పోస్టులు ఇంకా ఖాళీగా ఉన్నాయి. స్కావెంజర్స్ లేక ఊడ్చేవాడు లేక స్కూళ్లు అల్లాడుతున్నాయి. టీచర్లు, సౌకర్యాల్లేక పోవడంతో ఒక్క ఏడాదిలోనే (2024-25 విద్యా సంవత్సరంలో) రాష్ట్రంలో 2 వేల 81 ప్రభుత్వ పాఠశాలల్లో ఒక్క విద్యార్థి కూడా చేరలేదు. బీఆర్ఎస్ పాలనలో మూసివేసిన 6 వేల పాఠశాలలను తెరిపిస్తామని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ పార్టీ...అధికారంలోకి వచ్చాక ఆ పని చేయకపోగా.. దాదాపు 1500 స్కూల్స్ ను మూసివేశారు. ప్రతి విద్యార్థికి 5 లక్షల భరోసా కార్డు ఇస్తామన్నారు. పోస్ట్ కార్డు కూడా ఇయ్యలే. ప్రతి విద్యార్థికి ఇంటర్నెట్, వైఫై సౌకర్యం కల్పిస్తామన్నారు. కరెంట్, నీళ్లు, సరైన తిండికి దిక్కులేక హాస్టల్ విద్యార్థులు అల్లాడుతూ ఫుడ్ పాయిజన్ తో వందలాది మంది చనిపోతున్నా గాలికొదిలేసినోళ్లు ఇంటర్నెట్ సౌకర్యం కల్పిస్తామని చెప్పడం సిగ్గు చేటు.. 18 ఏళ్లు దాటిన యువతులకు స్కూటీ ఇస్తామన్నారు. ఊసే లేదు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు టెన్త్ పాసైతే రూ.15 వేలు, ఇంటర్ చేస్తే రూ.25 వేలు, డిగ్రీ చేస్తే రూ.50 వేలు, పీజీ చేస్తే రూ.లక్ష ఇస్తామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చి మోసం చేశారు.గత నాలుగేళ్లుగా ఫీజు రీయంబర్స్ మెంట్ నిధులు చెల్లించకపోవడంతో దాదాపు రూ.10 వేల కోట్ల బకాయిలు పేరుకుపోయాయి. ఫలితంగా గత మూడేళ్లలో వందలాది కాలేజీలు మూతపడ్డాయి. ప్రైవేట్ కాలేజీ యాజమాన్యాలు పలుమార్లు నావద్దకు వచ్చినా వారికి మద్దతుగా పోరాటం చేస్తానని చెప్పిన. ఫీజు రీయంబర్స్ మెంట్ కోసం మేం యుద్దం చేస్తుంటే.. కాలేజీ యాజమాన్యాలు వెనకడుగు వేసి రాజీపడి విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నాయి. ఏబీవీపీ మద్దతిస్తే రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయంబర్స్ మెంట్ పై దిగొస్తుందని కాలేజీ యాజమాన్యాలే చెబుతున్నాయంటే... ఏబీవీపీ అంటే ఏమిటో అర్థం చేసుకోవాలి. దురదృష్టవశాత్తు ఏబీవీపీ చేసే ఉద్యమాలను ప్రజల్లోకి వెళ్లడం లేదు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఏడాది వ్యవధిలో 2 లక్షల ఉద్యోగాలు భర్తీ భర్తీ చేస్తామని చేయలేదు. ప్రకటించిన జాబ్ క్యాలెండర్ అమలు చేయడం లేదు. నిరుద్యోగులకు నెలకు రూ.4 వేల చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామని ఇప్పటివరకు ఇవ్వలేదు. ప్రతి జిల్లాకు రెసిడెన్షియల్ స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి, సాంపుల్ ఇంప్లిమెంటేషన్‌కే పరిమితమయ్యింది. ప్రైవేటు సెక్టారులోని ఉద్యోగాల్లో తెలంగాణ యువతకు 75 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి మాట తప్పింది.విద్యా రంగంలో ఇన్ని సమస్యలున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా రంగాన్ని మొత్తం భ్రష్టు పట్టిస్తోంది. గౌరీ శంకర్ జీ స్ఫూర్తితో పెద్ద ఎత్తున పోరాటాలకు నడుం బిగించాల్సిందిగా ఈ రాష్ట్ర మహాసభల వేదికిగా ఏబీవీపీ నాయకులను కోరుతున్నా. ఏ ఆశయం కోసం ఎంతో మంది విద్యార్థి నాయకులు బలయ్యారో.. వాటిని కొనసాగించడం ద్వారా వాళ్లకు అందించే నిజమైన నివాళి అర్పించినట్లు.

## రూ. 200 కోట్లతో మేడారం ఆధునీకరణ

- 200 సంవత్సరాలు నిలిచేలా రాతి కట్టడాలు
- కుంభమేళాను తలపించేలా ఏర్పాట్లు
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్ వెలుతురు జనవరి 05:

గిరిజన, గిరిజనేతరుల ఆరాధ్యదైవాలైన సమ్మక్క సారలమ్మ జాతర నేపథ్యంలో సుమారు 200 కోట్ల రూపాయిలకు పైగా ఖర్చుతో ఆధునీకరణ పనులు చేపట్టామని, ఇప్పటికీ దాదాపు 95 శాతం పనులు పూర్తయ్యాయని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. సోమవారం శాసనమండలిలో ఈ మేరకు సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ .. కనీసం 200 సంవత్సరాలకు పైగా నిలిచేలా రాతి కట్టడాలతో ఆధునీకరణపనులు చేపట్టామని వివరించారు. ఈ మేడారం చుట్టుపక్కల సుమారు 10 కిలోమీటర్ల మేర నాలుగు లైన్ల రోడ్ల నిర్మాణం చేపట్టామని, ఇప్పటికే ఆధునీకరణ పనుల కోసం 29 ఎకరాల భూమిని అధికారికంగా సేకరించామని తెలిపారు. భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు మరో 63 ఎకరాల భూ సేకరణకు నిర్ణయించామని వెల్లడించారు. ఈనెల 29 నుంచి 31 వరకు జరిగే మేడారం జాతర కోసం కుంభమేళాను తలపించేలా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. గతంలో నిర్లక్ష్యానికి గురైన ఈ మేడారం జాతర, ఏర్పాట్లు, ఆధునీకరణ వంటి అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా తాను, ఈ ములుగు నియోజకవర్గ ప్రతినిధి, మంత్రి సీతక్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖలతో కలిసి పలు మార్లు పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు తగు సూచనలు ఇస్తున్నామని తెలిపారు. ఈనెల 18 వ తేదీన మేడారం ఆధునీకరణ పనులు ప్రారంభించేందుకు గాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో సహా శాసనసభ, శాసన మండలి సభ్యులను, మంత్రులు, స్పీకర్లను ఆహ్వానిస్తామని మంత్రి పొంగులేటి వెల్లడించారు.

## పోలవరం- నల్లమల్ల సాగర్ ప్రాజెక్టులను వ్యతిరేకిస్తున్నాం

- ఇంటర్ స్టేట్ రూల్స్‌కు వ్యతిరేకమని జీఆర్ఎంబీకి లేఖ రాశాం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్,జనవరి5 వెలుతురు:

పోలవరం- నల్లమల్ల సాగర్ ప్రాజెక్టులను తాము అన్ని ఫోరమ్‌లలో వ్యతిరేకిస్తున్నామని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావు చూపిస్తున్న లేఖ ఈ ప్రాజెక్టులకు సంబంధించినది కాదని క్లారిటీ ఇచ్చారు. పోలవరం- నల్లమల్ల ఇంటర్ స్టేట్ రూల్స్‌కు వ్యతిరేకమని జీఆర్ఎంబీకి తామే లేఖ రాశామని ప్రస్తావించారు. తమ అభిప్రాయాన్ని జీఆర్ఎంబీ కూడా సమర్థించిందని గుర్తుచేశారు. సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడారు. పోలవరం- నల్లమల్ల ప్రాజెక్టును మహారాష్ట్ర, కర్ణాటక కూడా వ్యతిరేకిస్తున్నాయని తెలిపారు. సుప్రీంకోర్టులో తెలంగాణ వాదనలను బలంగా వినిపించాలని న్యాయవాది అభిషేక్ సింఘ్వీకి సూచించామని పేర్కొన్నారు. ఈ కేసును వచ్చే సోమవారానికి సుప్రీంకోర్టు వాయిదా వేసిందని తెలిపారు. రిట్ పిటిషన్‌లో కాదని.. సూట్ పిటిషన్‌లో రావాలని తమకు సుప్రీంకోర్టు సూచించిందని అన్నారు. ఈ కేసులో స్టే ఇవ్వాలని సుప్రీంకోర్టును వచ్చే సోమవారం కోరుతామని తెలిపారు. వచ్చే విచారణకు తాను కూడా ప్రత్యక్షంగా హాజరవుతానని స్పష్టం చేశారు. ఒకటి, రెండు రోజుల్లో మరోసారి న్యాయవాదులతో సమావేశం అవుతామని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలిపివేశారని స్పష్టం చేశారు. గతంలో ఈ పథకం ఆగిపోయి ఉంటే బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు చెప్పలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. తమ ఒత్తిడి వల్లే ఏపీ ప్రభుత్వం రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు ఆపేసిందని తేల్చిచెప్పారు. బీఆర్ఎస్ హయాంలో కృష్ణ- గోదావరి జలాల్లో తెలివి ఎక్కువ.. పని తక్కువ అని చెప్పుకొచ్చారు. అతి తెలివితో బీఆర్ఎస్ తెలంగాణకు భారీ నష్టం చేసిందని ధ్వజమెత్తారు. కేసీఆర్ హయాంలో పాలమూరు - రంగారెడ్డిని జూరాల నుంచి శ్రీశైలానికి మార్చి, తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు కాళేశ్వరాన్ని మార్చి భారీ నష్టం చేశారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పరకామణిపై హైకోర్టుకు టిటిడి నివేదిక

- అన్నీ పరిశీలించాకే ఉత్తర్వులు ఇస్తామన్న కోర్టు

అమరావతి,జనవరి5( వెలుతురు):

తిరుమల శ్రీవారి పరకామణిలో వెంటనే చేపట్టనున్న సంస్కరణల నివేదికను పరిశీలించిన తరవాతనే ఉత్తర్వులు జారీ చేస్తామని ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది. పరకామణిలో వెంటనే చేపట్టాల్సిన సంస్కరణలపై ఏపీ హైకోర్టుకు టీటీడీ సోమవారం నివేదిక అందజేసింది. ఈ సందర్భంగా ఏపీ హైకోర్టు పై విధంగా స్పందించింది. ఇక ఈ పరకామణి వ్యవహారంలో కేసుల నమోదు విషయంలో సుప్రీంకోర్టు తీర్పులను పరిశీలించి రావాలని సీఐడీ, ఏసీబీ డీజీలను హైకోర్టు ఆదేశించింది. శ్రీవారి పరకామణిలో హుండీ సీలింగ్, రవాణా, లెక్కింపు విషయంలో తక్షణం చేపట్టనున్న సంస్కరణలపై హైకోర్టుకు టీటీడీ నివేదిక అందజేసింది. ఈ కేసు విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. ల్గ÷సీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల పరకామణిలో నగదు చోరీ వ్యవహారానికి సంబంధించిన వీడియోలు వైరల్ అయినాయి. ఈ వ్యవహారంపై కూటమి ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. అలాంటి వేళ.. ఈ కేసులో కీలకమైన టీటీడీ మాజీ ఎస్వీఓ అధికారి.. విచారణకు వస్తూ అనుమానాస్పద రీతిలో మరణించాడు. ఈ వ్యవహారంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇక పరకామణిలో సంస్కరణలు తీసుకు రావడం కోసం టీటీడీ పటిష్టమైన చర్యలు చేపట్టింది. అందుకు సంబంధించిన నివేదికను హైకోర్టుకు సమర్పించింది. దీనిపై హైకోర్టు పైవిధంగా స్పందించింది.

https://epaper.velthuru.com

వెలుతురు

cinema

# విదేశాల్లో ద రాజాసాబ్ మేనియా

## విడుదలకు ముందే భారీగా టిక్కెట్ల అమ్మకాలు

ప్రభాస్ హీరోగా,దర్శకుడు మారుతి దర్శకత్వంలో తెరకెక్కిన భారీ చిత్రం 'ది రాజాసాబ్' ఇప్పటికే బాక్సాఫీస్ వద్ద సంచలనాలకి సంబంధించిన సంకేతాలు ఇస్తోంది. సంక్రాంతి కానుకగా జనవరి 9న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతున్న ఈ మూవీకి విదేశీ మార్కెట్లలో అడ్వాన్స్ బుకింగ్‌లు బలంగా ప్రారంభమయ్యాయి. ప్రభాస్ క్రేజ్‌కు మరోసారి నిదర్శనంగా, ఉత్తర అమెరికాలో ఇప్పటివరకు 17,500కు పైగా టిక్కెట్లు అమ్ముడయ్యాయి. అలాగే యూకే మార్కెట్‌లో కూడా 17,500కు పైగా ప్రీ–సేల్స్ నమోదు కావడం విశేషం. 2026 జనవరి 8న ప్రారంభమయ్యే ప్రీమియర్ షోలకే ఇంత భారీ స్పందన రావడం, సినిమా ఓవర్సీస్‌లో బలమైన ఓపెనింగ్ రాబోతుందనే సంకేతాలను ఇస్తోంది. దర్శకుడు మారుతి ఈ సినిమాను దాదాపు మూడేళ్ల పాటు శ్రమించి తెరకెక్కించినట్టు సమాచారం. పూర్తి స్థాయి ఎంటర్‌టైన్‌మెంట్, కామెడీ, ఫ్యామిలీ ఎలిమెంట్స్‌తో పాటు ప్రభాస్‌ను సరికొత్తగా చూపించాలనే లక్ష్యంతో ఈ సినిమా రూపొందించబడింది. 'బాహుబలి', 'సలార్' లాంటి ఇంటెన్స్ పాత్రల తర్వాత ప్రభాస్‌ను లైట్ హార్టెడ్, ఫుల్ ఎంటర్‌టైనర్‌లో చూడాలన్న అభిమానుల ఆశలను 'ది రాజాసాబ్' తీర్చబోతుందనే అంచనాలు ఉన్నాయి.పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీ.జి. విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ కథానాయికలుగా నటిస్తుండగా, బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ కీలక పాత్రలో కనిపించనున్నారు. 'ది రాజాసాబ్' సినిమాను తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళం భాషల్లో ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు. పాన్ ఇండియా స్థాయిలో ప్రభాస్‌కు ఉన్న మార్కెట్‌ను పూర్తిగా వినియోగించుకునేలా మేకర్స్ రిలీజ్ ఎ÷–లాన్ చేస్తున్నారు. మొత్తానికి, అడ్వాన్స్ బుకింగ్‌లతోనే ఓవర్సీస్‌లో హీట్ పెంచుతున్న 'ది రాజాసాబ్'? సంక్రాంతి రేసులో పెద్ద బ్లాక్‌బస్టర్‌గా నిలుస్తుందా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది. ప్రభాస్ అభిమానులు మాత్రం ఈ సినిమాతో మరోసారి బాక్సాఫీస్ షేక్ అవుతుందని గట్టిగా నమ్ముతున్నారు.




# స్విమ్మింగ్ షూట్ కోసం నీళ్లలోనే ఉండిపోయా

## రాజాసాబ్ సినిమాపై మాళవికా మోహనన్

సినీ ప్రియులకు పెద్ద పండగ సంక్రాంతి ఈ యేడాది 'ది రాజాసాబ్'తో మొదలుకానుంది. మారుతి దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా తెరకెక్కిన ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 9న విడుదల కానుంది. ఇప్పటికే పాటలు, ప్రచార చిత్రాలు ఆసక్తిని రెట్టింపు చేయగా తాజాగా మాళవికా మోహనన్ కొన్ని విషయాలు పంచుకున్నారు. 'నటీనటుల మధ్య సన్నివేశాలు బాగా రావాలంటే కెమిస్ట్రీ ముఖ్యం. ఈ చిత్రంలో ప్రభాస్‌కు, నాకు మధ్య చాలా సన్నివేశాలు ఉన్నాయి. ఇందులో నాది నిడివి ఎక్కువ ఉన్న పాత్ర. నా సోలో సీన్ ఒకదాన్ని మూడు రోజులు పెద్ద స్విమ్మింగ్‌పూల్‌లో షూట్ చేశారు. ఆ మూడు రోజులు దాదాపు రోజుకు 10 గంటలు నీళ్లలోనే ఉండాల్సి వచ్చింది. నామీద మొసలి దాడి చేస్తున్నట్లు నటించాల్సిన సీన్. ఒకవైపు చలికి చర్మం మొత్తం మొద్దుబారిపోతున్న ఫీలింగ్ కలిగేది. అదే సమయంలో మొసలి దాడి చేస్తున్నట్లు ఎక్స్‌ప్రెషన్స్ పెట్టాలన్నారు. ఆ నీళ్లు కూడా దారుణంగా ఉన్నాయి. అందరూ అందులోకి దిగి షూట్ చేస్తున్నారు. పెయింట్, కెమికల్స్, వాడిపారేసిన వస్తువులు అన్నీ అందులో ఉన్నాయి. ఆ నీటిలోనే 3 రోజులు షూట్ చేశాం. అదొక వింత అనుభవం' అని మాళవికా మోహనన్ అన్నారు. ఇకపోతే హారర్ ఫాంటసీ కామెడీ చిత్రంగా 'రాజాసాబ్' రానుంది. ఇండియన్ స్క్రీన్‌పై ఇప్పటివరకూ ఇలాంటి కథ రాలేదని దర్శకుడు మారుతి తెలిపారు. 15 ఏళ్ల తర్వాత ఆడియన్స్ వింటేజ్ ప్రభాస్‌ను చూస్తారని చెప్పారు. ఇందులో ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ కనిపించనున్నారు. సంజయ్‌దత్, బొమన్ ఇరాని, జరీనా వహబ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు.



# మన శంకర వర ప్రసాద్ గారు ట్రైలర్ వచ్చేసింది


హైదరాబాద్ వెలుతురు బ్యూరో (ఉదయ్ కిరణ్) జనవరి 5 : ఆదివారం తిరుపతిలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ మూవీ ట్రైలర్‌ను ఘనంగా విడుదల చేశారు. తిరుపతి అంటే తనకు ప్రత్యేకమైన సెంటిమెంట్ ఉందని ఈ సందర్భంగా అనిల్ రావిపూడి తెలిపారు. ః ఏ సినిమా మొదలుపెట్టినా, రిలీజ్ అయినా ముందు తిరుపతికి రావడం నా అలవాటు. వెంకటేశ్వర స్వామి దయ వల్లే నా రీర్ ఇలా సాగుతోంది. అలాంటి పవిత్ర స్థలంలో చిరంజీవిగారి సినిమా ట్రైలర్ విడుదల చేయడం చాలా ఆనందంగా ఉందిఃఅని ఆయన భావోద్వేగంగా మాట్లాడారు.ట్రైలర్ గురించి మాట్లాడుతూ అనిల్ రావిపూడి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.ఃఇది కేవలం రెండున్నర నిమిషాల ట్రైలర్ మాత్రమే. కానీ థియేటర్‌లో రెండున్నర గంటల సినిమా ఉంటుంది. టైమ్ మెషీన్‌లోకి వెళ్లి వింటేజ్ చిరంజీవిని చూసి వచ్చిన ఫీల్ ప్రేక్షకులకు కలుగుతుంది. చిరంజీవిగారి ఎనర్జీ, టైమింగ్ ప్రేక్షకులకు ఎంతగా




నచ్చుతాయో మనందరికీ తెలుసు. ఆ దృష్టితోనే శంకర వరప్రసాద్ పాత్రను డిజైన్ చేశాను. నేను రాసిన దానికంటే చిరంజీవిగారు తన స్వాగ్‌తో వినోదాన్ని వంద రెట్లు పెంచారు. అందుకే ఆయన పేరుతోనే ఈ సినిమా చేశానుఃఅని తెలిపారు.

# జన నాయగన్...భగవంత్ కేసరికి కాపీయా?

విజయ్కథానాయకుడిగా హెచ్.వినోద్ దర్శకత్వంలో రానున్న చిత్రం 'జన నాయగన్' తెలుగులో జన నాయకుడు సంక్రాంతి కానుకగా జనవరి 9న తమిళ, తెలుగు, హిందీ భాషల్లో విడుదల కానుంది. ఇప్పుడు దీని విడుదలకు ముందు బాలకృష్ణ నటించిన 'భగవంత్ కేసరి' ఓటీటీలో ట్రెండింగ్‌లో టాప్ వన్‌లోకి వచ్చింది. 'జన నాయగన్' బాలకృష్ణ 'భగవంత్ కేసరి'కి రీమేక్ అంటూ ఎన్నో రోజులుగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. దీనిపై ఈ రెండు సినిమాల దర్శకులు స్పందించినప్పటికీ వీటికి చెక్ పడలేదు. మరికొన్ని రోజుల్లో ఈ సినిమా విడుదల కానున్న నేపథ్యంలో ఇప్పుడు అందరూ 'భగవంత్ కేసరి'ని చూసేస్తున్నారు. దీంతో అమెజాన్ ప్రైమ్‌లో ఉన్న ఆ చిత్రం రెండేళ్ల తర్వాత ఓటీటీలో ట్రెండింగ్‌లో టాప్1లోకి వచ్చేసింది. ఈ రీమేక్ వార్త ప్రచారం జరుగుతుండడంతో దర్శకుడు హెచ్.వినోద్ ఇటీవల స్పందించారు. 'నేను ఈ విషయాన్ని ధ్రువీకరించను. అలాగే కొట్టిపారేయను. ఇంతకుముందు కూడా మీకు ఈ విషయం చెప్పాను. ఇది దళపతి మూవీ. ఇది రీమేకా..? ఏదైనా చిత్రం నుంచి స్ఫూర్తిపొంది తీశారా? అన్న విషయంపై ప్రేక్షకులు ఆందోళనపడాల్సిన అవసరం లేదు' అని అన్నారు. అలాగే 'భగవంత్ కేసరి' తెరకెక్కించిన అనిల్ రావిపూడి కూడా ఈ ప్రచారంపై మాట్లాడారు. 'విజయ్‌ను నేను రెండు, మూడుసార్లు కలిశాను. మేము చాలా విషయాలు మాట్లాడుకున్నాం. 'జన నాయకుడు' కథ ఏంటనేది ఆ సినిమా విడుదలైన తర్వాతే మీకు అర్థమవుతుంది' అని చెప్పారు. ఇక విజయ్ చివరి సినిమా కావడంతో దీనిపై అందరిలో ఆసక్తి నెలకొంది. పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా సిద్ధమవుతోన్న ఈ మూవీలో విజయ్ సరసన పూజాహెగ్డే కథానాయికగా కనిపించనున్నారు.




# అట్లీతో ముగింపు దశలో అల్లు మూవీ

## లోకేశ్ కనగరాజ్‌తో మరో మూవీకి బన్నీ ప్లాన్

టాలీవుడ్ స్టార్ హీరో అల్లు అర్జున్ ప్రస్తుతం దర్శకుడు అట్లీతో చేస్తున్న భారీ సైన్స్ ఫిక్షన్ ప్రాజెక్ట్‌తో దేశవ్యాప్తంగా వార్తల్లో నిలుస్తున్నారు. భారీ బ్జడెట్, అంతర్జాతీయ స్థాయి విజువల్స్, హాలీవుడ్ టెక్నాలజీతో రూపొందుతున్న ఈ సినిమా ఇప్పటికే సగానికి పైగా షూటింగ్ పూర్తి చేసుకుంది. ఈ ఏడాది దసరా కానుకగా సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనే లక్ష్యంతో మేకర్స్ వేగంగా పనులు పూర్తి చేస్తున్నారు. బన్నీ మాస్ ఇమేజ్‌ను పూర్తిగా కొత్త కోణంలో చూపించబోతున్న ఈ కథ, అట్లీ మార్క్ ఎమోషన్‌తో పాటు గ్రాండ్ యాక్షన్‌ను కలబోస్తుందని టాక్ వినిపిస్తోంది. ఈ సినిమా పూర్తయ్యాక అల్లు అర్జున్ తదుపరి అడుగు ఏమిటన్నదే ఇప్పుడు ఇండస్ట్రీలో ప్రధాన చర్చగా మారింది. తాజా సమాచారం ప్రకారం, యూత్‌కి, మాస్‌కి కనెక్ట్ అయ్యే రియలిస్టిక్ గ్యాంగ్‌స్టర్ కథలతో గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు లోకేశ్ కనగరాజ్‌తో బన్నీ సినిమా దాదాపు ఫిక్స్ అయినట్లు తెలుస్తోంది. అట్లీ మూవీ షూటింగ్ ఆగస్టు నాటికి ముగిస్తే, ఆ వెంటనే లోకేశ్ ప్రాజెక్ట్‌పై బన్నీ ఫోకస్ పెడతారని ప్రచారం జరుగుతోంది. ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించే అవకాశాలున్నాయని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇదిలా ఉండగా, అట్లీ?అల్లు అర్జున్ సినిమా డిజిటల్ హక్కులపై కూడా భారీ చర్చ నడుస్తోంది. ఈ చిత్ర ఓటీటీ రైట్స్ కోసం ప్రముఖ డిజిటల్ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్ భారీ ఆఫర్ పెట్టినట్లు సమాచారం. ఈ డీల్ విలువ వందల కోట్లలో ఉండొచ్చన్న ప్రచారం ఇండస్ట్రీని ఆశ్చర్యానికి గురి చేస్తోంది.




రిలీజ్‌కు ముందే ఇలాంటి రేంజ్ బిజినెస్ జరగడం బన్నీ మార్కెట్ స్టామినాకు నిదర్శనంగా చెప్పుకుంటున్నారు.మరోవైపు, తన తాజా చిత్రం 'కూలీ'పై వచ్చిన విమర్శలపై దర్శకుడు లోకేశ్ కనగరాజ్ ఇటీవల స్పందించారు. ప్రేక్షకుల నుంచి వచ్చిన ఫీడ్‌బ్యాక్‌ను సీరియస్‌గా తీసుకున్నానని, ఎక్కడ తడబడ్డామో విశ్లేషించుకున్నానని తెలిపారు. తదుపరి సినిమాల్లో మరింత బలమైన కంటెంట్‌తో ముందుకు వస్తానని స్పష్టం చేశారు. దీంతో అల్లు అర్జున్‌తో ఆయన చేయబోయే సినిమా మరింత పవర్‌ఫుల్‌గా ఉండబోతోందన్న అంచనాలు మరింత పెరిగాయి. మొత్తానికి అట్లీతో ఒక గ్రాండ్ సైన్స్ ఫిక్షన్ విజన్, లోకేశ్ కనగరాజ్‌తో ఒక రఫ్ అండ్ రియల్ ప్రాజెక్ట్ ఈ రెండు కాంబినేషన్లతో అల్లు అర్జున్ పాన్ ఇండియా స్థాయిలో మరోసారి సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నారని సినీ వర్గాలు విశ్లేషిస్తున్నాయి

# ఎన్టీఆర్ లెవల్‌కు తగ్గట్లుగా ప్రశాంత్ నీల్ ప్లాన్



జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం కన్నడ స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో నటిస్తున్న విషయం తెలిసిందే. 'కేజీఎఫ్', 'సలార్' వంటి బ్లాక్‌బస్టర్ల తర్వాత ప్రశాంత్ నీల్.. ఎన్టీఆర్ హీరోగా సినిమా చేస్తున్నాడు అనగానే అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. అందుకే ఈ మూవీకి సంబంధించిన చిన్న అప్‌డేట్ బయటకు వచ్చినా క్షణాల్లోనే వైరల్ అవుతోంది. ఈ సినిమాను పూర్తిగా ఇంటర్నేషనల్ లెవల్లో తెరకెక్కించాలని ప్రశాంత్ నీల్ గట్టిగా నిర్ణయించుకున్నారట. తన అభిమాన నటుడు అయిన ఎన్టీఆర్‌కు కెరీర్‌లో మరిచిపోలేని బ్లాక్‌బస్టర్ ఇవ్వాలనే లక్ష్యంతో ఆయన ఎక్కడా క్వాలిటీ విషయంలో కాంప్రమైజ్ కావడం లేదని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. చిన్న చిన్న డిటైలింగ్ వరకు కూడా పర్ఫెక్షన్ కావాలనే ఆలోచనతో ప్రతి సీన్‌ను తెరకెక్కిస్తున్నారట. ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న మైత్రి మూవీ మేకర్స్ సంస్థ కూడా దీనిని అత్యంత ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌గా తీసుకుంది. ఇటీవల నిర్మాత రవి చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ కావడం కూడా ఈ సినిమాపై క్రేజ్ ఏ స్థాయిలో ఉందో చెప్పే ఉదాహరణగా మారింది. ఇటీవల హైదరాబాద్‌లో వేసిన భారీ సెట్‌లో ఈ సినిమా కొత్త షెడ్యూల్ మొదలైంది. ఈ షెడ్యూల్‌లో ప్రధాన పాత్రల మధ్య కీలకమైన సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారట. అంతేకాదు, ఎన్టీఆర్‌తో ఒక పవర్‌ఫుల్ యాక్షన్ సీక్వెన్స్‌ను కూడా ఈ షెడ్యూల్‌లోనే తెరకెక్కించనున్నట్లు సమాచారం. హైదరాబాద్ షెడ్యూల్ పూర్తయ్యాక ఎన్టీఆర్ మరోసారి విదేశాలకు వెళ్లనున్నారని తెలుస్తోంది. అక్కడ జరిగే షెడ్యూల్‌తో సినిమా టాకీ పార్ట్ దాదాపుగా పూర్తవుతుందని టాక్. గ్రాండ్ స్కేల్‌లో, భారీ యాక్షన్ ఎపిసోడ్‌లతో ఈ మూవీని ప్రేక్షకులకు ఓ విజువల్ ఫీస్ట్‌లా అందించేందుకు టీమ్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ సినిమాకు 'డ్రాగన్' అనే టైటిల్‌ను ఫిక్స్ చేయనున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ఇంటర్నేషనల్ లెవల్లో సెట్ అయ్యే కథకు ఈ టైటిల్ పర్ఫెక్ట్‌గా ఉంటుందని మేకర్స్ భావిస్తున్నారట. అధికారిక ప్రకటన మాత్రం ఇంకా రావాల్సి ఉంది. ప్రశాంత్ నీల్ గత సినిమాల్లో హీరో ఎలివేషన్స్, మాస్ యాక్షన్‌కు పెద్ద పీట వేసిన విషయం తెలిసిందే. అయితే ఈ సినిమాలో కేవలం హీరోయిజం మాత్రమే కాకుండా బలమైన ఎమోషన్స్‌కు కూడా సమాన ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలుస్తోంది. ఎన్టీఆర్ నటనలోని ఎమోషనల్ డెప్త్‌ను కొత్త కోణంలో చూపించాలనే ప్రయత్నంలో ప్రశాంత్ నీల్ ఉన్నారు.

# పెరూ షామన్ల జ్యోతిష్యం నిజమయ్యిందా

**- వెనెజువెలా దాడి గురించి ముందే చెప్పిన షామన్లు**

**- ఇప్పుడు సర్వత్రా ఇదే అంశంపై చర్చ**

**పెరూ, జనవరి5( వెలుతురు):**

వెనెజువెలాపై అమెరికా మెరుపు దాడులు, ఆ దేశ అధ్యక్షుడు నికోలస్ మదురోని అదుపులోకి తీసుకున్న అంశం ప్రపంచాన్ని షేక్ చేస్తోంది. రాత్రికి రాత్రే జరిగిన ఈ పరిణామంతో యావత్ ప్రపంచం షాక్ అయ్యింది. అయితే, ఈ ఆపరేషన్ గురించి ముందుగానే చెప్పారు పెరూలోని షామన్లు. అవును, ప్రపంచాన్ని షాక్‌కు గురి చేసిన ఈ అంశాన్ని ఘటనకు కొన్ని రోజుల ముందే చెప్పారు. కానీ, ప్రపంచమే పెద్దగా పట్టించుకోలేదు. ఇప్పుడు అది నిజమవడంతో షామన్ల ప్రిడిక్షన్‌పై పెద్ద చర్చ నడుస్తోంది.డిసెంబర్ 29వ తేదీన షామన్ల బృందం పెరూ రాజధాని లిమాలోని సముద్రం ఒడ్డున ఒక వార్షిక ధార్మిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు రాబోయే సంవత్సరానికి సంబంధించి జోష్యం(ప్రిడిక్షన్) చెబుతారు. సాంప్రదాయ ఆండియన్ పోంచోలు, శిరస్త్రాణాలు ధరించి.. అంతర్జాతీయ సంబంధాల గమనం, కొనసాగుతున్న సంఘర్షణలు, ప్రపంచ దేశాల నాయకుల విధిని అంచనా వేస్తుంటారు. ఈ క్రమంలోనే.. వెనెజువెలా నాయకుడు మదురో భవిష్యత్‌ను కూడా షామన్లు చెప్పారు. మదురోను పదవి నుంచి తొలగిస్తారని.. ఆయనను తొలగించడంలో ట్రంప్ కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. 'అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. మదురోను పదవి నుంచి తొలగిస్తాడని ముందే గ్రహించాము. ఆయనను వెళ్లిపోవాలని.. పదవీ విరమణ చేయాలని కోరాము. వచ్చే ఏడాది ఇది జరుగుతుందని ముందే ఊహించాము.' అని షామన్ అణా మారియా సిమియన్ తెలిపారు. అయితే, వారి అంచనా పాక్షికంగానే నిజమైంది. వాస్తవానికి వారు మదురో పతనాన్ని మాత్రమే ఊహించారట. ట్రంప్ ఆయన్ను పదవి నుంచి తొలగించినప్పటికీ.. మదురో వారికి చిక్కకుండా పారిపోతాడని భావించారట. కానీ, మదురోను యూఎస్ భద్రతా బలగాలు బందీగా తీసుకున్నాయి. 'నికోలస్ మదురో పతనాన్ని మేము చూస్తాము. వెనెజువెలా నుంచి ఆయన పారిపోతారు.




అమెరికాకు పట్టుబడరు.' అని షామన్ జువాన్ డి డియోస్ గార్సియా డిసెంబర్ 29న ప్రకటించారు. కానీ.. మదురోను, ఆయన భార్యను యూఎస్ భద్రతా బలగాలు అదుపులోకి తీసుకున్నాయి. శనివారం నాడు వెనెజువెలా రాజధాని కారకాస్‌లోని సైనిక స్థావరంపై దాడి చేసిన అమెరికన్ భద్రతా బలగాలు.. అక్కడ ఉన్న మదురో ఆయన భార్య సిలియా ఎ÷-లోర్స్‌ని అదుపులోకి తీసుకున్నారు. ఈ దంపతులిద్దరిపై నార్కో టెర్రరిజం కుట్రలో పాల్గొన్నారనే అభియోగాలు మోపింది ట్రంప్ ప్రభుత్వం. అయితే, యూఎస్ చర్య యావత్ ప్రపంచాన్ని దిగ్భ్రాం÷-రతికి గురి చేసింది. ఈ చర్యను పలు దేశాలు సమర్థిస్తుండగా.. మరికొన్ని దేశాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. సామ్రాజ్యవాద చర్యగా అభివర్ణిస్తున్నాయి. యూఎస్-వెనెజువెలా ఇష్యూనే కాదు.. ఉక్రెయిన్-రష్యా వార్ గురించి కూడా షామన్లు ప్రిడిక్షన్ చెప్పారు. ఉక్రెయిన్-రష్యా యుద్ధం కూడా ముగిసిపోతుందన్నారు. ఇరు దేశాలు శాంతి జెండాను ఎగురవేస్తాయని షామన్ గార్సియా చెప్పారు. షామన్లు ప్రిడిక్షన్ ప్రతి ఏటా డిసెంబర్ చివరిలో నిర్వహిస్తారు. షామన్లు చెప్పే వార్షిక ప్రిడిక్షన్స్‌లో కొన్ని నిజమవడం, మరికొన్ని కాకుండా ఉన్నాయి. వాస్తవానికి 2023లోనే ఉక్రెయిన్-రష్యా యుద్ధం ముగిసిపోతుందని షామన్లు అంచనా వేశారు. కానీ, అది జరగలేదు. మానహ హక్కుల ఉల్లంఘనకు జైలు శిక్షణ అనుభవించిన పెరివియన్ మాజీ అధ్యక్షుడు ఆల్బర్టో పుజిమోరి 12 నెలల్లోపు చనిపోతారని షామన్లు అంచనా వేశారు. వారి అంచనా నిజమైంది. పుజిమోరి సెప్టెంబర్ 2024లో 86 సంవత్సరాల వయసులో చనిపోయారు. ఇవేకాదు.. భూకంపాలు, వాతావరణ దృగ్విషయాలు వంటి ప్రకృతి వైపరిత్యాలను కూడా షామన్లు ఊహించి చెబుతుంటారు. మొత్తానికి వెనెజువెలా అధ్యక్షుడి విషయంలో వారు చెప్పింది నిజమవడంతో.. షామన్ల ప్రిడిక్షన్‌పై చర్చ మొదలైంది.

## రైలు ప్రమాదంలో వ్యక్తి మృతి

**ఏలూరు జనవరి5( వెలుతురు):**

రైలు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి సోమవారం ఉదయం మృతి చెందాడు. ఏలూరు సత్రంపాడు ఐటిఐ సమీపంలోని రైల్వే ట్రాక్ వద్ద ఈ ఘటన జరిగినట్లు రైల్వే పోలీసులు గుర్తించారు. మృతుడి వద్ద ఎటువంటి వివరాలు దొరకలేదు. మృతుడు ను 30 నుండి 35 సంవత్సరాల మధ్య వయసు కలిగి ఉంటాడని, బ్లాక్ ఫాంటు గళ్ళ షర్టు ధరించి ఉన్నాడని రైల్వే పోలీసులు తెలిపారు. రైల్వే హెచ్ సి పి శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏలూరు సర్వజన ఆసుపత్రికి తరలించారు

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**హైదరాబాద్ జనవరి5( వెలుతురు):**

మూసాపేట్ లో రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. మూసాపేట ఏషియన్ లక్ష్మీ కళా థియేటర్లో మేనేజర్గా పనిచేస్తున్న వెంకటస్వామి (53) మృతి చెందాడు. ఆదివారం అర్ధరాత్రి డ్యూటీ ముగించుకుని ఇంటికి వస్తుండగా ప్రమాదం జరిగింది. అకస్మాత్తుగా గేదెలు రోడ్డుపైకి రావడంతో ఢీకొన్నట్లు సమాచారం. తీవ్ర గాయాలతో సమీప ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కూకట్పల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. .

# విజయవాడలో ఐఏఎస్ అధికారి భార్య అనుమానాస్పద మృతి!

**విజయవాడ జనవరి5( వెలుతురు):**

ఐఏఎస్ అధికారి కిశోర్ కుమార్ భార్య సత్య దీపిక మృతిఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూత మొదట, అనుమానాలు లేవన్న కుటుంబ సభ్యులుసోదరి ఫిర్యాదుతో అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసిన పోలీసులుదర్యాప్తు ముమ్మరంఆంధ్రప్రదేశ్‌లో పనిచేస్తున్న ఐఏఎస్ అధికారి జి.కె.కిశోర్ కుమార్ భార్య సత్య దీపిక (42) విజయవాడలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. కిడ్నీ సమస్య, గొంతు ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్న ఆమె, ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ జనవరి 3న అర్ధరాత్రి దాటాక 1:20 గంటల సమయంలో ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై మృతురాలి సోదరి ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ప్రస్తుతం ఏపీ మిషన్ ఫర్ క్లీన్ కృష్ణా, గోదావరి కెనాల్ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న కిషోర్ కుమార్ కుటుంబం విజయవాడ మొగల్రాజపురంలో నివసిస్తోంది. సత్య దీపికకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆమె డిసెంబరు 24 నుంచి 27 వరకు కిడ్నీ సమస్యకు చికిత్స తీసుకుని డిశ్చార్జ్ అయ్యారు. మళ్లీ గొంతు ఇన్ఫెక్షన్ రావడంతో డిసెంబరు 31న తిరిగి అదే ఆసుపత్రిలో చేరారు. మృతి చెందడానికి కొన్ని గంటల ముందు ఆమె తన సోదరి సరితకు ఫోన్ చేసి, మాట్లాడలేకపోతున్నానని, డిశ్చార్జ్ అయ్యాక ఇంటికి వస్తానని చెప్పారు.అయితే, ఆమె అర్ధరాత్రి హఠాత్తుగా మృతి చెందడంతో ఆసుపత్రి యాజమాన్యం దీనిని మెడికో లీగల్ కేసుగా పటమట పోలీసులకు తెలియజేసింది. మొదట కుటుంబ సభ్యులు మృతిపై ఎటువంటి అనుమానాలు వ్యక్తం చేయలేదు. పోస్ట్‌మార్టం నిర్వహించిన అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. అయితే, మృతురాలి సోదరి సరిత ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసినట్లు పటమట సీఐ పవన్ కిశోర్ తెలిపారు.

# చెత్తకుప్ప లో పసికందు

**రాజేంద్రనగర్ జనవరి5( వెలుతురు):**

మానవ సంబంధాలు రోజురోజుకు మంట కలిసి పోతున్నాయి. మైలర్ దేవ్ పల్లీ డివిజన్ పరిధిలోనీ బాబుల్ రెడ్డి నగర్ లో అప్పుడే పుట్టిన నెలలు నిండని పసికందును రోడ్డు పక్కన చెత్తకుప్ప వద్ద పారవేశారు. దీంతో ఆ పాప మృతి చెందింది . ఈ విషయాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఎమ్మెల్సీ నవీన్ రావు ఇంటికి బీఆర్ఎస్ నేతలు



**హైదరాబాద్ జనవరి5( వెలుతురు):**


ఎమ్మెల్సీ నవీన్ రావు వెంట బి.ఆర్.ఎస్ పార్టీ ఎప్పుడు ఉంటుందని తెలంగాణ శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి వెల్లడించారు. ఆదివారం ఫోన్ టాపింగ్ కేసు విషయంలో ఎమ్మెల్సీ నవీన్ రావును మూడు గంటల పాటు అధికారులు విచారించిన నేపథ్యంలోసోమవారం ఆయనకి పార్టీ తరఫున సంఘీభావం తెలిపేందుకు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో కలిసి సంఘీభావాన్ని తెలిపారు సందర్భాన్ని బట్టి దీనికి ప్రతి చర్య ఉంటుందని మధుసూదనాచారి వెల్లడించారు.

# ఇందిర మహిళ శక్తి క్యాంటీన్ ప్రారంభించిన ఎమ్మెల్యే నవీన్ యాదవ్

**హైదరాబాద్ జనవరి5( వెలుతురు):**

హైదరాబాద్ మధురానగర్ లోని తెలంగాణ మహిళా సహకార సంస్థ ఆవరణంలో ఏర్పాటు చేసిన జై భవాని (ాఉఱఉ) ఇందిర మహిళా శక్తి క్యాంటీన్ ను జూబ్లీహిల్స్ శాసనసభ్యుడు నవీన్ యాదవ్, రాష్ట్ర మహిళా కార్పొరేషన్ ఛైర్ పర్సన్ బండ్రు శోభారాణి సెమవారం ప్రారంభించారు.

# అమెరికాలో రోడ్డు ప్రమాదం పాలకొల్లుకు చెందిన దంపతులు మృతి



**పాలకొల్లు జనవరి5( వెలుతురు):**

అమెరికాలోని వాషింగ్టన్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో పాలకొల్లుకు చెందిన దంపతులు కృష్ణకిశోర్, ఆశ మృతి చెందారు. కృష్ణ కిశోర్ కుమారుడు, కుమార్తె తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నిరు. మృతుడి కుటుంబం పది రోజుల క్రితమే పాలకొల్లుకి వెళ్లి వచ్చింది. మార్గమధ్యంలో దుబాయ్లో న్యూ ఇయర్ వేడుకలు జరుపుకుంది. ఇంతలోనే ప్రమాదం జరిగింది. కిశోర్ అమెరికాలో సాఫ్ట్ వేర్ ఇంజినీర్గా పనిచేస్తున్నారు.

# రైలు ఎక్కి యువకుడు హల్చల్..

**శ్రీకాకుళం జనవరి5( వెలుతురు):**

సోంపేట రైల్వే స్టేషన్లో, భువనేశ్వర్-తిరుపతి సూపర్ఫాస్ట్ ఎక్స్ప్రెస్ రైలు ఆగి ఉన్న సమయంలో ఓ యువకుడు రైలు ఎక్కి ప్రయాణికులను ఇబ్బంది పెట్టాడు. దిగమని కోరినా వినకుండా అతను ముప్పుతిప్పలు పెట్టడంతో, ఒక ప్రయాణికుడు పైకి ఎక్కి అతన్ని కిందకు తోసేశాడు. ప్రయాణికులు అతనికి బుద్ధి చెప్పి పోలీసులకు అప్పగించారు. రైల్వే సిబ్బంది విచారించగా, అతనికి మతిస్థిమితం లేదని గుర్తించారు.







Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com